
# చైతన్యరథం


సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

శుక్రవారం 19 డిసెంబర్ 2025 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## రాష్ట్రానికే గర్వకారణం

- ఏపీతో పాటు మా కుటుంబానికి ఎంతో ప్రతిష్టాత్మకం
- సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డుపై మంత్రి లోకేష్ హర్షం

2

## పాలనా సంస్కర్తకు ప్రతిష్టాత్మక అవార్డు




- 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్'.. సీబీఎన్
- టీమ్ వర్క్‌తోనే సాధ్యమైందన్న సీఎం చంద్రబాబు
- సంస్కరణల ధైర్యం చంద్రబాబుకే సాధ్యమన్న పయ్యావుల
- ఈ అవార్డు రాష్ట్రానికే గర్వకారణమన్న అచ్చెన్నాయుడు
- అభినందనలు తెలిపిన మంత్రులు, సెక్రటరీలు, కలెక్టర్లు

2



## ఏపీ బ్రాండ్.. పదిలం!

- విధ్వంస స్థితినుంచి వికాసానికి చేరుకున్నాం
- సాధించిన ప్రగతిని నిలబెట్టుకోవాలి..
- అందుకు కలెక్టర్లు చిత్తశుద్ధితో పనిచేయాలి
- రూ.21లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడం రికార్డు
- పీపీపీ విధానంలోనే మెడికల్ కాలేజీలు..
- దీనిపై రౌడీయిజం చేస్తామంటే కంట్రోల్ చేస్తాం
- పీపీఏ రద్దుతో విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారు
- అత్యుత్తమ పాలనా విధానాలే కూటమి లక్ష్యం
- కలెక్టర్ల సదస్సు ముగింపులో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- వివిధ అంశాలపై యంత్రాంగానికి దిశానిర్దేశం

3

*దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను 18 నెలల కాలవ్యవధిలో తిరిగి తేవడం ఒక ఎత్తయితే.. రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకోవడం రికార్డని సీఎం చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. సాధించిన ఏపీ బ్రాండ్‌ను పదిలపర్చుకునే విషయంలో జిల్లా కలెక్టర్లు చిత్తశుద్ధితో పనిచేసి సహకరించాలని చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు. రెండురోజుల పాటు సాగిన 5వ జిల్లా కలెక్టర్ల సదస్సు ముగింపులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ముగింపు ఉపన్యాసంలో పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు సహా వివిధ అంశాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి.. అత్యుత్తమ పాలనా విధానాలే కూటమి లక్ష్యంగా ప్రకటించారు.*

## అన్ని పాఠశాలల్లో 'ముస్తాబు'

- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు సూచన
- మన్యం జిల్లాలో అమలు తీరుపై కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ప్రెజెంటేషన్
- అభినందించిన ముఖ్యమంత్రి

7

### రాష్ట్రమంతటా 'ప్రాజెక్ట్ మార్పు'

- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఆదేశం
- ఏలూరు జిల్లాలో 'ప్రాజెక్టు మార్పు' అమలుపై కలెక్టర్ వెట్రిసెల్వి ప్రెజెంటేషన్
- వినూత్న ఆలోచనతో నాటుసారా తయారీదారుల్లో మార్పు తెచ్చారని ముఖ్యమంత్రి అభినందనలు

10

## దేశానికే మోడల్‌గా కడప స్మార్ట్ కిచెన్



- విద్యార్థులకు పౌష్టికాహారం తాజాగా, రుచిగా అందించటం అభినందనీయం
- అన్ని జిల్లాల కలెక్టర్లు సందర్శించాలి
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు సూచన
- ప్రాజెక్ట్ గురించి వివరించిన కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్
- రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్న మంత్రి లోకేష్

5

### మా ఫ్యామిలీతో పోటీ కంటే.. ఎన్నికలే తేలిక

- మంత్రి లోకేష్ చమత్కారం



అమరావతి (చైతన్యరథం): ఎన్నికల్లో ప్రత్యర్థులతో తలపడటం కన్నా తన కుటుంబంలో పోటీ పడటమే కష్టంగా అనిపిస్తోందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ చమత్కరించారు. తన కుటుంబ సభ్యులకు అవార్డులు రావటంపై ఎక్స్‌లో పెట్టిన పోస్ట్‌లో మంత్రి లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాన్న బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును గెలుచుకున్నారు. అమ్మ 'గోల్డెన్ పీకాక్' అవార్డును ఇంటికి తీసుకువచ్చారు. మరో పక్క భార్య బ్రాహ్మణి.. దేశంలోనే 'వ్యాపారంలో అత్యంత శక్తివంతమైన మహిళ' పురస్కారాన్ని గెలుచుకున్నారు. ఇలాంటి కుటుంబ సభ్యులతో పోటీ పడటం కన్నా ఎన్నికల్లో పోటీనే సులువుగా అనిపిస్తోందని మంత్రి లోకేష్ సరదా వ్యాఖ్యలు చేశారు.

### ఢిల్లీలో పీపీపీకి 'జై' కొట్టిన వైసీపీ ఎంపీ..
## గల్లీలో ఫేక్ సంతకాలతో జగన్నాటకం!

- 50 శాతం ప్రభుత్వ సీట్లు ప్రైవేటీకరించింది ఆయనే
- ఇప్పుడు ఫేక్ సంతకాలతో గవర్నర్ వద్దకు
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదికల్లో మీ బాగోతం
- నాడు పీపీపీకి అనుకూలంగా ఎంపీ గురుమూర్తి సంతకం చేయలేదా?
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

13

### మోసాలకు, తారుమారుకు వీలులేకుండా..
## క్లౌడ్‌లో భూ రికార్డులు


- క్షేత్రస్థాయి నుంచే వినూత్న ఆలోచనలు రావాలి
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు
- 'అనంత'లో ఏఐ వినియోగంతో రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ బాగుందని కితాబు
- జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రెజెంటేషన్‌కు ప్రశంసలు
- 22ఏ భూముల విషయంలో ఏలూరు, బాపట్ల జిల్లాల విధానం భేష్
- మిగతా ప్రాంతాల్లోనూ అమలు చేయాలి
- 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి అభినందనీయం

6




# పాలనా సంస్కర్తకు ప్రతిష్ఠాత్మక అవార్డు

- 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్'.. సీబీఎన్
- టీమ్ వర్క్‌తోనే సాధ్యమైందన్న సీఎం చంద్రబాబు
- సంస్కరణల ధైర్యం చంద్రబాబుకే సాధ్యమన్న పయ్యావుల
- ఈ అవార్డు రాష్ట్రానికే గర్వకారణమన్న అచ్చెన్నాయుడు
- అభినందనలు తెలిపిన మంత్రులు, సెక్రటరీలు, కలెక్టర్లు



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఎకనామిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ప్రకటించడంపట్ల పలువురు మంత్రులు, అధికారులు, జిల్లా కలెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎన్నో పాలనా సంస్కరణలు తెచ్చిన సీఎం చంద్రబాబు... నాల్గవసారి సీఎంగా బాధ్యతలు చేపట్టాక... రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తున్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేలా కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు.. గడచిన 18 నెలలకాలంలో వివిధ పాలనా సంస్కరణలు చేపట్టారు. రాష్టానికి పెట్టుబడులను ఆకర్షించేలా ఇప్పటికే 25 పాలసీలు తెచ్చారు. దీంతోపాటు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా పెట్టుబడిదారులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు ఎస్క్రో ఖాతా తెరవాలని నిర్ణయించారు. ఆధునిక పాలనా సంస్కరణల్లో భాగంగా సరికొత్త పాలసీలను రూపొందించిన సీఎం చంద్రబాబుకు గుర్తింపుగా ఎకనమిక్ టైమ్స్ అవార్డు ప్రకటించింది. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్'గా సీఎం చంద్రబాబును దేశంలోని వివిధ ప్రముఖలతో కూడిన జ్యూరీ ఎంపిక చేసింది. గురువారం సచివాలయంలో జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో అవార్డు వచ్చిన అంశాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. మంత్రులు, సీఎస్, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రిని అభినందించారు.

### ఈ క్రెడిట్.. సహచరులు, అధికారులదే: చంద్రబాబు

తనకు అవార్డు దక్కడం వెనుక అసలు క్రెడిట్.. మంత్రులు, అధికారులు, జిల్లా కలెక్టర్లదేనని సీఎం చంద్రబాబు సహృదయతను ప్రదర్శించారు. ఈ తరహా అవార్డులు తానెప్పుడూ స్వీకరించలేదని, విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించానని గుర్తు చేసుకున్నారు. 'ఈ అవార్డు రావటం వెనుక క్రెడిట్ అంతా నా సహచరులు, అధికారులు, జిల్లా కలెక్టర్లదే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటిస్థానంలో నిలిచింది. ఆ తర్వాత ప్రతీ ఏడాదీ ఏపీనే అగ్రస్థానంలో నిలిచింది. ఎన్నిసార్లు నిబంధనలు మార్చినా మనమే నెంబర్ వన్‌గా నిలిచాం. ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. 18 నెలల్లో 25 కొత్త పాలసీలతో పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకువస్తున్నాం. ప్రతీ నెలా ఎస్ఐపీసీ, ఎస్ఐపీబీల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలియచేస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తున్నారు. ఇక కేంద్ర సహకారాన్ని విస్మరించలేం. గత ప్రభుత్వంలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించగలరా? అని చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పాం... చేసి చూపిస్తున్నాం. ప్రజలు, పరిశ్రమలు ఏపీని విశ్వసిస్తున్నాయి. దేశంలోని ఏ రాష్ట్రం తీసుకురాని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను తీసుకువచ్చాం. దీనికి త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తాం. లేబర్ కోడ్ గైడ్ లైన్స్ విషయంలోనూ కేంద్రం ఏపీని సంప్రదించింది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సున్నితంగా వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్పందనతో కలెక్టర్ల కాన్ఫరెన్స్ చప్పట్లతో మార్మోగింది.


### ఏపీ అభివృద్ధి మంత్రం నాయుడుగిరి: మంత్రులు

అంతకుముందు.. సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్'.. అవార్డు రావడంపై కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ మాట్లాడారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... "ఎకనామిక్ టైమ్స్ సంస్థ సీఎం చంద్రబాబుకు ఈ అవార్డును ప్రకటించడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలందరి తరపున అభినందనలు తెలియజేస్తున్నా" అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల మాట్లాడుతూ..."సీఎం చంద్రబాబుకు ఎకనామిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ప్రకటించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఎకనామిక్ టైమ్స్ తమ పత్రికలో పేర్కొన్న హెడ్డింగ్ చదివితేనే గూస్‌బంప్స్ వస్తున్నాయి. ఒకప్పుడు ఈ రాష్ట్రం దాదాగిరిని చూసింది. అభివృద్ధికి దూరమైంది. ఇప్పుడు నాయుడుగిరిని చూస్తోంది. అభివృద్ధి వైపు వేగంగా పరుగులు తీస్తోంది. సంస్కరణలు చేపట్టాలంటే అసాధారణ ధైర్యం అవసరం. అలాంటి ధైర్యం టన్నులకొద్దీ సీఎం చంద్రబాబుకు ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు 25 కొత్త పాలసీలను ప్రవేశపెట్టింది. ప్రతి రోజూ కొత్తగా ఆలోచించాలని సీఎం ప్రేరణ ఇస్తుంటారు. ముఖ్యమంత్రి ఒక జనరేషన్ ముందే ఆలోచిస్తారు. దేశంలో ఆర్థిక సంస్కరణలను తొలిసారిగా స్వీకరించిన రాష్ట్రంగా అప్పట్లో ఏపీని నిలిపిన ఘనత చంద్రబాబుదే. పవర్ సెక్టార్ రిఫార్మ్స్‌కు శ్రీకారం చుట్టింది కూడా చంద్రబాబే. ముఖ్యమంత్రి ఎప్పుడూ గుర్తింపుకోసం కాకుండా... ప్రజల సంతృప్తి కోసమే పని చేస్తారు. దేశంలో అత్యంత ప్రముఖులతో కూడిన జ్యూరీ ఈ అవార్డును ప్రకటించింది. చంద్రబాబు నాయకత్వంతో కలిసి పని చేస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉంది" అని మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు.

## సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు

**ప్రకటించిన ఎకనమిక్ టైమ్స్ సంస్థ**

**చంద్రబాబును ఎంపిక చేసిన ప్రముఖులతో కూడిన జ్యూరీ**



అమరావతి (చైతన్య రథం): దేశంలో ప్రముఖ దినపత్రిక ది ఎకనామిక్ టైమ్స్ అందించే అవార్డు ఈసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వరించింది. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గాను.. 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇస్తున్నట్టు ఎకనామిక్ టైమ్స్ సంస్థ ప్రకటించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డును దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నతస్థాయి జ్యూరీ ఎంపిక చేసింది. ఈసారి జ్యూరీలో భర్తీ గ్రూప్ చైర్మన్ సునీల్ భారతి మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకులు ఉదయ్ కోటక్, నారాయణ హెల్త్ వ్యవస్థాపకులు డాక్టర్ దేవిశెట్టి, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయెల్ టాటావంటి ప్రముఖులు సభ్యులుగా ఉన్నారు. జ్యూరీకి డెలాయిట్ సంస్థ సలహాదారుగా వ్యవహరిస్తోంది. ఈ అవార్డును గతంలో కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్ (2024), ఎస్ జైశంకర్ (2023), నిర్మలా సీతారామన్ (2021), మహారాష్ట్ర మాజీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ (2019), కేంద్ర మాజీ మంత్రి అరుణ్ జైట్లీ (2017), పీయూష్ గోయల్ (2015) వంటి వారు అందుకున్నారు. ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకోవడంపై ప్రముఖులు, మంత్రివర్గ సహచరులు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రానికే గర్వకారణం

- ఏపీతో పాటు మా కుటుంబానికి ఎంతో ప్రతిష్ఠాత్మకం
- సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డుపై మంత్రి లోకేష్ హర్షం



అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబుకు ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు లభించటం పట్ల విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. సీఎం చంద్రబాబుకు ఈ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రంతో పాటు మా కుటుంబానికి ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకం. దేశంలో సంస్కరణల ప్రస్థానాన్ని స్పష్టత, ధైర్యం, స్థిరత్వంతో ముందుకు తీసుకెళ్లిన అరుదైన నాయకుల్లో చంద్రబాబు ఒకరని జ్యూరీ ప్రశంసించింది. పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసం అనే మూడు అంశాలపై ఆయన చూపిన నిబద్ధతకి ఈ అవార్డు నిదర్శనం. రాష్ట్రాభివృద్ధికి, పెట్టుబడుల ఆకర్షణకు, సంస్కరణాత్మక పాలనకు చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. సంస్కరణలే మార్గం – పాలనలో విశ్వాసమే మా లక్ష్యం అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

చైతన్యరథం



# ఏపీ బ్రాండ్.. పదిలం!

- విధ్వంస స్థితినుంచి వికాసానికి చేరుకున్నాం
- సాధించిన ప్రగతిని నిలబెట్టుకోవాలి..
- అందుకు కలెక్టర్లు చిత్తశుద్ధితో పనిచేయాలి
- రూ.21లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడం రికార్డు
- పీపీపీ విధానంలోనే మెడికల్ కాలేజీలు..
- దీనిపై రౌడీయిజం చేస్తామంటే కంట్రోల్ చేస్తాం
- పీపీపీ రద్దుతో విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారు
- అత్యుత్తమ పాలనా విధానాలే కూటమి లక్ష్యం
- కలెక్టర్ల సదస్సు ముగింపులో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- వివిధ అంశాలపై యంత్రాంగానికి దిశానిర్దేశం

అమరావతి (చైతన్య రథం): దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను 18 నెలల కాలవ్యవధిలో తిరిగి తేవడం ఒక ఎత్తయితే.. రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకోవడం రికార్డని సీఎం చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. సాధించిన ఏపీ బ్రాండ్‌ను పదిలపర్చుకునే విషయంలో జిల్లా కలెక్టర్లు చిత్తశుద్ధితో పనిచేసి సహకరించాలని చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు. రెండురోజుల పాటు సాగిన 5వ జిల్లా కలెక్టర్ల సదస్సు ముగింపులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ముగింపు ఉపన్యాసంలో పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు సహా వివిధ అంశాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి.. అత్యుత్తమ పాలనా విధానాలే కూటమి లక్ష్యంగా ప్రకటించారు. సదస్సు ముగింపు సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులకు రికార్డుస్థాయిలో ఒప్పందాలు కుదిరాయి. విద్యుత్ కొనుగోలులో యూనిట్‌కు రూ.1.20మేర తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పీపీపీ మెడికల్ కళాశాలలు నిర్మించేందుకు ముందుకు వస్తే... అధికారంలోకి వచ్చాక జైల్లో పెడతామని కొందరు బెదిరిస్తున్నారు. ఇలాంటి కామెంట్లు చేయడం వారి రాజకీయ అజ్ఞానానికి పరాకాష్ట. పీపీపీతో అభివృద్ధి జరుగుతుంది. పీపీపీ పద్ధతిన ప్రాజెక్టులు చేపట్టినా... అది ప్రభుత్వ ఆస్తిగానే ఉంటుంది. నిబంధనలు ప్రభుత్వమే చేస్తుంది. ప్రైవేటు వారు నిర్వాహకులు మాత్రమే. సీట్లు పెరుగుతాయి. ఫీజు ఏమాత్రం పెరగదు. 70 శాతం ఎన్టీఆర్ వైద్యసేవ ప్రకారమే పేషెంట్లకు ఉచిత చికిత్స జరుగుతుంది. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు రెండేళ్లలోనే సిద్ధం అవుతాయి. రాజకీయంగా విమర్శలు చేయొచ్చు కానీ, రౌడీయిజం చేస్తామంటే కంట్రోల్ చేస్తాం" అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పీపీఏల రద్దుతో గత ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను నాశనం చేసిందని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. "విద్యుత్ సంస్థల్లో రూ.1,14,352 కోట్ల అప్పులు పేరుకుపోయాయి. రూ.32,166 కోట్ల టారిఫ్ భారాన్ని ప్రజలపై వేశారు. రూ.81 వేల కోట్ల అప్పులు తీసుకువచ్చారు. రూ.1,25,633 కోట్ల మేర భారం డిస్కంలు, ట్రాన్స్‌కోలపై పడింది. కూటమి అధికారంలోకి వచ్చాక రూ.11,320 కోట్ల మేర భారం తగ్గించాం. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ప్రకటించాం. ప్రజలపై భారం మోపబోవటం లేదు. రుణ నిర్వహణ కూడా సమర్ధంగా చేస్తున్నాం. గత పాలకులు 13 శాతం వరకూ వడ్డీలకు అప్పులు తెచ్చారు. ఇప్పుడు ఆ రుణాలను రీషెడ్యూలింగ్ చేస్తున్నాం. గత 18 నెలల్లో ద్రవ్యోల్బణాన్ని తగ్గించగలిగాం. నేరాల రేటునూ నియంత్రించాం. నాటు సారా తయారీని నియంత్రించడానికి మార్పు అనే ప్రాజెక్టును తీసుకువచ్చారు. అది రోల్ మోడల్. సారా తయారీదారులకు కూడా రీహాబిలిటేషన్ కల్పిస్తున్నారు. ఉపాధి చూపుతున్నారు. తిరుమల ప్రసాదంలో మళ్లీ నాణ్యత తీసుకువచ్చాం. అన్న క్యాంటీన్లు, పెన్షన్లులాంటి సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా నడుస్తున్నాయి. 18 నెలల్లో రాష్ట్రం రికవరీ అవుతుందని, రాష్ట్ర పునర్నిర్మాణం సాధ్యమవుతుందని నేను కూడా ఊహించలేదు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాల్లో జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరించాలి. వ్యక్తుల ప్రతిష్టను దిగజార్చేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే సహించవద్దు. వ్యక్తిగతంగా ప్రతిష్టను దిగజార్చేలా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోవద్దు. జనవరి 15నుంచి అన్ని శాఖల ఫైల్స్, ప్రభుత్వ సేవలన్నీ ఆన్ లైన్‌లో ఉండాలి. అప్పుడే ప్రజలు సంతృప్తి చెందుతారు. నిన్నటి వరకూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అత్యుత్తమ ఫలితాలు రాబట్టాం. పరిశ్రమలకు ప్రోత్సాహకం కోసం ఎస్క్రో ఖాతా విధానం తీసుకువచ్చాం. ఇక ఇప్పుడు -స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు విధానాన్ని అమలు చేయబోతున్నాం. ఎవరైనా తప్పు చేయాలంటే భయపడాలి. నేరాల దర్యాప్తులోనూ వేగం పెంచండి. వచ్చే కలెక్టర్లు, ఎస్పీల సమావేశానికి మరింతగా మార్పు రావాలి. ఇప్పటి వరకూ జరిగిన సమావేశాలన్నింటికంటే... 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశం చక్కగా జరిగింది" అని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.



## వివిధ అంశాలపై అర్థవంతమైన చర్చలు

సీఎం చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేసనట్టే.. 5వ కలెక్టర్ల సదస్సు అర్ధవంతంగా సాగింది. స్పీడ్ ఆఫ్ డెవలిరింగ్ గవర్నెన్స్ విధానానికి శ్రీకారం చుడుతున్నట్టు ఈ సదస్సు నుంచే ప్రభుత్వం ప్రకటించింది. "నెంబర్లు నమ్మను... ఆకస్మిక తనిఖీలకు వస్తానని" కలెక్టర్ల కాన్ఫరెన్సులోనే సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రజల సంతృప్తే అధికారుల పనితీరుకు కొలమానమన్న ముఖ్యమంత్రి, ఏప్రిల్ నుంచి సంక్షేమ క్యాలెండర్ అమలు చేయాలని నిర్ణయించారు. కేంద్ర నిధులను ఖర్చు చేయడంతోపాటు... అదనంగా రూ.5 వేల కోట్లు రాబట్టేలా ఫోకస్ చేయాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఉత్తమ పద్ధతులు అవలంభించిన ఆరు జిల్లాల కలెక్టర్లతో తొలిసారిగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇప్పించిన చంద్రబాబు, ఆరు ఉత్తమ పద్ధతులను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ఆదేశించారు. 22ఏ భూముల పరిష్కారానికి టార్గెట్ పెట్టుకుని పని చేయాలని కలెక్టర్లకు సూచించిన చంద్రబాబు.. 22ఏ భూములను అడ్డం పెట్టుకుని వివాదాలు సృష్టించే వాళ్లపై పీడీ యాక్ట్ పెట్టాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఏపీఐఐసీకి చెందిన 82 వేల ఎకరాల భూములకు 22ఏ నుంచి విముక్తి కలిగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. విశాఖ పరిసర ప్రాంతాల్లోని కొంతమంది రాజకీయ నేతలు భూవివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని సీఎం దృష్టికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకురావడంతో.. భూవివాదాల్లో రాజకీయ జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించవద్దని జిలా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, రిజిస్ట్రేషన్ల డాక్యుమెంట్లను ఇకపై కొరియర్ ద్వారానే యాజమానులకు చేర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉగాదినాటికి ఫ్యామిలీ కార్డ్ జారీ, పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తెచ్చే అంశాన్ని కలెక్టర్లతో చర్చించారు. జీరో సూసైడ్స్ లక్ష్యంగా రైతులు, విద్యార్థులు, ఒత్తిడిలో ఉన్న కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇప్పించాలని సూచించిన సీఎం.. ఈనెల 28నుంచి అన్ని పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం అమలు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ పనులు చేస్తూ... ఇతర రాష్ట్రాలనుంచి పెట్రోల్, డిజీల్ సహా ఇతర పరికరాలను కొనుగోలు చేయకుండా చూసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈమేరకు అన్ని ప్రభుత్వ శాఖలు అత్యవసరంగా గైడ్‌లైన్స్ ఇవ్వాలని ఆదేశించిన చంద్రబాబు, శాంతి భద్రతల సమీక్షలో విస్పష్టమైన ఆదేశాలే జారీ చేశారు. నటోరియస్ రౌడీలను రాష్ట్ర బహిష్కరణ చేయాలని పోలీస్ శాఖను ఆదేశిస్తూ.. అసంబద్ధంగా చలానాలు వేసి ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దనీ సూచించారు. సోషల్ మీడియాలో జరిగే ఫేక్ ప్రచారాలు, వ్యక్తిత్వ హననాలపై చర్యలు తీసుకోవాలన్న ముఖ్యమంత్రి, ఈమేరకు మంత్రివర్గ ఉప సంఘంతోపాటు... పోలీసులు, నిపుణులతో కూడిన బృందం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కన్విక్షన్ రేటు పెరగాలి... క్రైమ్ రేటు తగ్గాలని సూచిస్తూ.. తీరప్రాంత భద్రతకు తక్షణం బోట్లు కొనుగోలు చేయాలని ఆదేశించారు. వచ్చే సమావేశం నాటికి జిల్లాలోని టాప్-3 నేరాలను ఏవిధంగా కట్టడి చేశారనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించిన సీఎం, టైమ్స్ సంస్థ ప్రకటించిన "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్" అవార్డుకు కలెక్టర్లు, హెచ్ఓడీలు, మంత్రులనుంచి అభినందనలు అందుకున్నారు.

# జలమే.. జయం!



- నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- మాతాశిశు మరణాల రేటును నియంత్రించాలి
- భవిష్యత్తులో నైపుణ్యాభివృద్ధిదే కీలక భూమిక
- 20 లక్షల ఉద్యోగాల హామీ దిశగా పయనిస్తున్నాం
- జిల్లా కలెక్టర్లకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఒక మీటరు భూగర్భ జలం పెరిగితే.. 745 టీఎంసీ నీరు అదనంగా అందుబాటులోకి వచ్చినట్టేనన్నార. అలాగే, మీటరు భూగర్భజలం పెరిగితే కనీసం రూ.5 వేల కోట్లమేర ఆదా అవుతుందని, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు ఉద్బోధించారు. 5వ జిల్లా కలెక్టర్ల సదస్సు రెండో రోజు స్వర్ణాంధ్ర 2047- పది సూత్రాలపై చర్చ సాగింది. జీరోపావర్టీ, పాపులేషన్ మేనేజ్మెంట్, నైపుణ్యం- ఉపాధి కల్పన, నీటి భద్రత, ఆగ్రిటెక్, లాజిస్టిక్స్, ఇంధన నిర్వహణ, ప్రాడెక్టు పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్ అంశాలపై సదస్సులో లోతుగా చర్చించారు. పీ4 ద్వారా జీరో పావర్టీ లక్ష్యాన్ని సాధించటంతోపాటు ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా ఫ్యామిలీ కార్డు జారీ, ప్రజారోగ్యం తదితర అంశాలపై ప్రజెంటేషన్లు ఇచ్చారు. 38,400 పైచిలుకు మైనర్ ఇరిగేషన్ చెరువులు నింపుతున్నామని ప్రజెంటేషన్‌లో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ వివరించటంతో.. సీఎం చంద్రబాబు దీనిపై స్పందించారు. వర్షాకాలం పూర్తయ్యేసరికి భూగర్భ జలాలు 3 మీటర్లుగా ఉండాలని, వర్షాకాల సీజన్ మొదలునాటికి 8 మీటర్లకంటే లోతుకు వెళ్లకూడదని ముఖ్యమంత్రి సూచించారు. చెరువులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలపై తనకు వచ్చిన ఫీడ్ బ్యాక్‌ను కలెక్టర్లతో పంచుకుంటూ.. "తిరుపతికి వెళ్లే దారిలో చెరువులన్నీ నీటితో నిండుగా కళకళలాడుతున్నాయి. ఆ నీటిని చూసిన ప్రజల్లో నూతనోత్సాహం వస్తోంది. నీటి వనరుల్ని సంరక్షించటంతోపాటు.. చెరువులు నీటితో నిండుగా ఉండేలా చూడాలి" అని సీఎం సూచించారు. పుష్కలంగా నీరున్నందుకు నెల్లూరు జిల్లా కలెక్టర్‌కు కొత్త కష్టాలు వచ్చాయంటూ సీఎం చంద్రబాబు సదస్సులో నవ్వులు పూయించారు. "రాష్ట్రంలోని అన్ని చెరువులూ నింపాలి. అవసరమైతే మొబైల్ లిఫ్టు పంపులు ద్వారా చెరువులు నింపండి. వచ్చే ఏడాదికి రాష్ట్రంలోని నీటి వనరులు, రిజర్వాయర్లు 95శాతం నిండుగా ఉండాలి. అందుకు తగిన చర్యలపై కలెక్టర్లు శ్రద్ధ పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో మాతాశిశు మరణాల రేటు తక్కువగా నమోదయ్యేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. ప్రజారోగ్యం కాపాడేలా పౌల్ట్రీ సహా ఇతర మాంసపు ఉత్పత్తుల్లో గ్రోత్ ప్రమోటర్లను నియంత్రించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉచిత విద్యుత్ పథకానికి 14,500 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అవుతోందని తెలిపిన అధికారులు, దీనికి రూ.15 వేల కోట్ల వ్యయం చేస్తున్నట్టు వెల్లడించారు. ఆక్రమణలతో పాటు కాలుష్యానికి గురైన డ్రెయిన్లను కలెక్టర్లు క్లియర్ చేయించాలని సీఎం సూచించారు. విద్యుత్ బిల్లులు పెంచటం లేదని స్పష్టం చేస్తూ.. ఆక్వా రైతులు మాత్రం బిల్లులు చెల్లించేలా చూడాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు.

డ్రెయిన్లపై ఆక్రమణలు లేకుండా, కాలుష్యం చేరకుండా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. "భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహాలతో ప్రాంతాలు మునిగిపోయే పరిస్థితి తీసుకురావొద్దు. ఈస్ట్ కోస్ట్‌లో ఏపీని లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దేలా చర్యలు చేపడతాం. హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ తయారవుతుంది. అంతర్జాతీయ మార్కెట్లకు కూడా ఉద్యాన ఉత్పత్తులు పంపాలి. ప్రొడక్టు పర్ఫెక్షన్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తులు తయారు కావాలి. ఇంధన కొనుగోలు వ్యయాన్ని గణనీయంగా తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం. స్వచ్ఛాంధ్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్ర వాతావరణం రావాలి. ప్రతీ ఊరిలోనూ నెట్ జీరో కాన్సెప్టు రావాలి. కేంద్రం ఇచ్చే అవార్డులన్నీ ఏపీకి వచ్చేలా కృషి చేయండి. ఈనెల 28న అన్ని పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం ప్రారంభిద్దాం. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ర్యాంకింగ్ కూడా ఇస్తాం. స్కిల్ డెవలప్మెంట్, ఎంప్లాయిమెంట్ అనేది ముఖ్యమైన అంశంగా కలెక్టర్లు గుర్తుంచుకోవాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

అగ్రిటెక్, లాజిస్టిక్స్, ఇంధన నిర్వహణ, ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, డీప్‌టెక్, పాఠశాల, ఉన్నతవిద్య, మానవ వనరులకు నైపుణ్యం, ఉపాధి కల్పనపై ప్రజెంటేషన్‌ల అనంతరం ఆయా ఆంశాలపై జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికార్లు, మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. "భవిష్యత్తులో నైపుణ్యాభివృద్ధిదే కీలక భూమిక. సంప్రదాయ కోర్సులలాగానే స్కిల్ డెవలప్‌మెంట్‌లోనూ డిగ్రీలు కూడా పొందే అవకాశం ఉంటుంది. పరిశ్రమలు, టూరిజం, ఐటీ సహా వేర్వేరు శాఖలు ఎంతమంది యువతకు ఉద్యోగాలు కల్పించాయన్నది కీలకం. యువగళం ద్వారా 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పటి వరకూ 4.5 లక్షలమందికి ఉద్యోగాలు కల్పించగలిగాం. డ్యాష్ బోర్డులో పేర్లతో సహా వివరాలు ఉంచండి. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో ఈ పది సూత్రాల ఆధారంగా ముందుకు వెళ్తున్నాం. కుటుంబ సాధికారిత కల్పించేలా సమీకృత అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలి. జనాభా నిర్వహణ అనేది మరో అజెండాగా కొనసాగాలి. ఫ్యామిలీ కార్డు ద్వారా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందేవారి వివరాలను నమోదు చేసే అవకాశం ఉంటుంది. ఉగాదికి పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తీసుకువస్తాం. రాష్ట్రంలో వర్క్ ఫోర్సు పెరగాల్సి ఉంది. మాతాశిశు మరణాల రేటును జీరోకి తీసుకురావాలి. కేర్ అండ్ గ్రో యాప్ ద్వారా 6 ఏళ్ల లోపున్న పిల్లల్లో లోపాలను గుర్తించే ప్రక్రియ జరుగుతోంది. జీరో సూసైడ్స్ లక్ష్యంగా పని చేయాలి. రైతులు, విద్యార్థులు, కుటుంబాలుకు కౌన్సిలింగ్ ఇవ్వండి. డ్రగ్స్‌లాగే టొబాకో ఫ్రీ అనే అంశంపై చైతన్యం కలిగించాలి" అని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

# భూవివాదాలకు తావివ్వొద్దు

- 22ఏ భూముల పరిష్కారామే హై ప్రయారిటీ
- వివాదాల్లో రాజకీయ నేతల జోక్యాన్ని సహించొద్దు
- గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలవల్లే భూవివాదాలు
- భూవివాదరహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలి
- కలెక్టర్లకు కీలక ఆదేశాలిచ్చిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): భూవివాదరహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దే బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. రెండో రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భూవివాదాలపై కీలక చర్చను సాగిస్తూ.. 22ఏ భూములపై లోతైన సమీక్ష నిర్వహించారు. 22ఏ భూముల వివాదాల పరిష్కారానికి హై ప్రయార్టీ ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు. "వచ్చే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైనే మొదటి అజెండాగా చేపడదాం. విశాఖపట్నంలో కొన్ని భూవివాదాల్లో కొందరి రాజకీయ నాయకుల ప్రమేయం ఉంటోందనే అంశంపై తనకు ఫిర్యాదులు అందినట్టు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. భూవివాదాల్లో పొలిటికల్ నేతల జోక్యాన్ని ఎంతమాత్రమూ సహించొద్దని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. భూవివాదాల్లో రాజకీయ నేతలు జోక్యం చేసుకున్నారనే ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేశారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "పీజీఆర్ఎస్ గ్రీవెన్సులు త్వరితగతిన పరిష్కరించండి. పార్వతీపురం మన్యం జిల్లాలో రెవెన్యూ క్లీనిక్స్ పెట్టారు. అన్ని రిజిస్ట్రేషన్ అండ్ ఆస్తి పత్రాలు డిజిటలైజేషన్ ప్రక్రియ జరుగుతోంది. లింక్ డాక్యుమెంట్లు డేటా వేర్ హౌసింగ్‌లో పెడుతున్నాం. ఉమ్మడి ఏపీలో రెవెన్యూ రికార్డులు నిర్వహణ అత్యుత్తమంగా నిర్వహించాం. 2019-24లో భూ రికార్డులు అస్తవ్యస్తం చేశారు. తమకు దక్కాల్సిన భూములు దక్కకుంటే... వాటిని లిటిగేషనులో పెట్టేందుకు భూములన్నీ 22ఏలో పెట్టి వివాదంలోకి నెట్టారు. గత పాలనలో అస్తవ్యస్త పరిస్థితులవల్ల ప్రజలనుంచి వచ్చే ఫిర్యాదులన్నీ భూ వివాదాలకు సంబంధించే వస్తున్నాయి. భూ సమస్యలను వందశాతం పరిష్కరించి ప్రజలకు సవ్యంగా డాక్యుమెంట్లు ఇవ్వాల్సిన బాధ్యత కలెక్టర్లదే. కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే ఈ భూవివాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అవసరమైతే పీడీ యాక్టు పెట్టి కఠినంగా వ్యవహరించండి. 22 ఏ భూముల విషయంలో సర్వే చేసి సెటిల్ చేయండి. జాయింట్ ఎల్పీఎం భూముల విషయంలో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయండి. భూవివాదాల పరిష్కారం చేసే బాధ్యతను ప్రత్యేకంగా జాయింట్ కలెక్టర్ల అప్పజెప్పండి. రాష్ట్రవ్యాప్తంగా భూవివాదాలు లేని పరిస్థితి రావాలి. ప్రస్తుతం పెండింగులో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేద్దాం. ప్రింటింగ్ చేసిన చోటునుంచే పట్టాదారు పాస్ పుస్తకం నేరుగా రైతుకు వెళ్లేలా చర్యలు తీసుకుందాం. రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్లు కూడా నేరుగా యజమానులకు చేర్చేలా చర్యలు చేపడదాం. హౌసింగ్‌లో పొజిషన్ సర్టిఫికెట్లను కూడా త్వరితగతిన క్లియర్ చేసేయండి. 20-30 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికేషన్ జారీ చేయాలి. విశాఖ, అనకాపల్లి సహా ఐదారు జిల్లాల్లో భూకబ్జాలు లేకుండా చూడండి. భూకబ్జా ఫిర్యాదులపై తక్షణం కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలి. ఎట్టిపరిస్థితుల్లో నిందితుల్ని వదిలిపెట్టొద్దు. కఠినంగా చర్యలు తీసుకోండి. జిల్లాలవారీగా రెవిన్యూ రసీదులపై దృష్టి పెట్టండి. పన్ను ఎగవేతలు, మానిప్యులేషన్ లేకుండా కలెక్టర్లే చూడాలి. ఒక్కరోజు కూడా మనం ఆదాయం కోల్పోవడానికి వీల్లేదు" అని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు.





# రౌడీలకు రాష్ట్ర బహిష్కరణే!



- శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదు
- రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి ముఖ్యం
- నేరాలకు పడే శిక్షలపై విస్తృత ప్రచారం చేపట్టండి
- మహిళా భద్రతా విభాగంతో సెల్ఫ్ డిఫెన్సుపై శిక్షణ
- సున్నిత గ్రామాల్లో నిరంతర తనిఖీలు పెంచాలి..
- ఎస్పీలు, కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- రాష్ట్రంలో శాంతిభద్రతలపై లోతైన సమీక్ష

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతాంశమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధికి కీలకమైన శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని సీఎం చంద్రబాబు నొక్కిచెప్పారు. కలెక్టర్ల సదస్సులో శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీలు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. "రౌడీలనేవారు రాష్ట్రంలో ఉండేందుకు వీల్లేదు. నటోరియస్ రౌడీలను రాష్ట్ర బహిష్కరణ చేద్దాం. రౌడీల విషయంలో కఠినంగా ఉండాల్సిందే. అప్పుడే పరిస్థితి నియంత్రణలోకి వస్తుంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే రాష్ట్ర బహిష్కరణే. జిల్లాల్లో ప్రొఫెషనల్ రౌడీలను గుర్తించి హెచ్చరించండి. లొంగకపోతే పీడీ యాక్టుతో రాష్ట్ర బహిష్కరణ చేయండి. నెల్లూరులో లేడీడాన్స్, గంజాయి వ్యాపారం, అడ్డంవస్తే చంపేయటం లాంటి ఘటనలతో.. శాంతి భద్రతలు ప్రశ్నార్థకమవుతుంది. సినిమాల్లోనే ఈ తరహా వ్యవహారాలుంటాయి. ఈ విషయంలో ఎస్పీ, కలెక్టర్లు కఠినంగా వ్యవహరించాలి. శాంతిభద్రతల విషయంలో రాష్ట్రాన్ని జీరో టాలరెన్సుకు తీసుకురావాలి" అని సీఎం చంద్రబాబు గట్టిగా చెప్పారు. తొలుత శాంతిభద్రతలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో గతంతో పోలిస్తే 5.5 శాతంమేర నేరాల రేటు తగ్గిందని వెల్లడించారు. "మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయి. 16 జిల్లాల్లో నేరాలు బాగా నియంత్రణకు వచ్చాయి.

కొన్ని జిల్లాల్లో వేర్వేరు కారణాలవల్ల క్రైమ్ ట్రెండ్ పెరుగుతోంది" అని డీజీపీ వివరించారు. అన్నమయ్యలాంటి జిల్లాలో మైగ్రేషన్ లేబర్ కారణంగా నేరాలు జరుగుతున్నాయని డీజీపీ అన్నారు. కిడ్నాపింగ్‌లాంటి కేసులు తగ్గుముఖం పట్టాయన్న డీజీపీ.. 56 శాతంమేర డిటెక్షన్ రేట్, 55 శాతంమేర రికవరీ రేటు ఉందన్నారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి జిల్లాలు సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు. డీహెచ్ఎంఎస్ అనే ఆధునిక సాంకేతికత ద్వారా సీసీ కెమెరాల హెల్త్‌ను నమోదు చేస్తున్నామన్న విజయవాడ సీపీ రాజశేఖర బాబు.. నగరంలో నిఘా కోసం 10 వేల సీసీ కెమెరాల డ్యాష్ బోర్డును కమ్యూనిటీ సహకారంతో రూపొందించామని చెప్పారు. ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని రాజశేఖర్ బాబు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. "కొన్ని జిల్లాల్లో క్రైమ్ రేటు ఎక్కువగా ఉంది. మరికొన్నిచోట్ల తక్కువగా ఉంది. రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి ముఖ్యం. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ప్రాపర్టీ సంబంధిత కేసులు ఎక్కువగా ఉండటానికి కారణం ఏమిటో విశ్లేషించండి. పోలీసింగ్ అంటే భయం ఉండాలి. రాష్ట్రంలో 5.5 శాతంమేర నేరాల రేటు తగ్గింది. కానీ జిల్లాల మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉంది. అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో ఎందుకు నేరాలు పెరిగాయో విశ్లేషించండి" అని సీఎం చంద్రబాబు ఎస్పీలు, కలెక్టర్లను ఆదేశించారు.

రాష్ట్రంలో రౌడీల కట్టడి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, మతపరమైన గొడవలువంటి అంశాలపై సదస్సులో చర్చించారు. సమీక్షలు మొక్కుబడి వ్యవహారం కాదని, శాంతి భద్రతల విషయంలో సీరియస్సుగానే ఉంటామని చంద్రబాబు హెచ్చరించారు. "తప్పు చేసిన వాళ్లకి పోలీసంటే భయం ఏర్పడేలా చేయండి. అప్పుడు తప్పులు చేయడానికి వెనుకాడతారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు అదుపులోకి రావాలి. రాష్ట్రంలో రౌడీలుండేందుకు వీల్లేదు. శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు" అని సీఎం తీవ్రస్వరంతో ఆదేశించారు.

"ఆర్థిక నేరాల విషయంలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలి. అన్ని జిల్లాల్లో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేయండి. ఫోరెన్సిక్ రంగంలో ఆల్ ఇండియా ప్రమాణాల ప్రకారం కార్యాచరణ ఉండాలి. తీరప్రాంత భద్రతకు బోట్స్ తక్షణం కొనుగోలు చేయండి. డ్రోన్ల వినియోగం బాగా పెరగాలి. ఆర్టీజీఎస్ విభాగంతో అనుసంధానించాలి. ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టం 15 నిముషాల్లోపుగా బాధితుల్ని చేరేలా బలోపేతం చేయండి. ప్రతీ రహదారి ప్రమాదంపైనా సమీక్షించండి. బ్లాక్ స్పాట్స్ కరెక్షన్ జరగాలి. టాప్ – 3 నేరాలను నియంత్రించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను వచ్చే కాన్ఫరెన్సులో చర్చిద్దాం. సైబర్ నేరాల ద్వారా జరిగే ఆర్థిక నష్టంపై అధ్యయనం చేయండి. సామాజిక మాధ్యమాల్లో జరిగే దుష్ప్రచారంపై మంత్రుల కమిటీ అధ్యయనం చేయాలి. ఫేక్ ఖాతాలు తయారు చేసి వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారిని శిక్షించాలి" అని సీఎం చంద్రబాబు ఎస్పీలు, కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

# దేశానికే మోడల్‌గా కడప స్మార్ట్ కిచెన్

- విద్యార్థులకు పౌష్టికాహారం తాజాగా, రుచిగా అందించటం అభినందనీయం
- అన్ని జిల్లాల కలెక్టర్లు సందర్శించాలి
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు సూచన
- ప్రాజెక్ట్ గురించి వివరించిన కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్
- రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్న మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): కడప జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ ప్రాజెక్టు దేశానికే మోడల్‌గా మారిందని సీఎం చంద్రబాబు అభినందించారు. స్మార్ట్ కిచెన్... స్మార్ట్ హెల్త్... స్మార్ట్ చిల్డ్రన్ అన్నట్టుగా ఈ విధానాన్ని తీర్చిదిద్దాలన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు కడప స్మార్ట్ కిచెన్లను సందర్శించాలని సూచించారు.

అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సు రెండో రోజు గురువారం కడప జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ ఫర్ ఆల్ ద స్కూల్స్ ప్రాజెక్టు గురించి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వివరించారు. విద్యార్థులకు వేడిగా, రుచిగా పౌష్టికాహారం అందించేలా ఈ స్మార్ట్ కిచెన్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రతీ మండలానికీ ఓ స్మార్ట్ కిచెన్ పెట్టి పాఠశాలలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. స్మార్ట్ కిచెన్ కోసం 3 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్, బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేశామని వివరించారు. బేస్ కిచెన్ నుంచి ప్రతీ పాఠశాల 3 కిలోమీటర్ల లోపే ఉండేలా ప్రణాళిక రూపొందించుకున్నామన్నారు. ప్రస్తుతం కడపలో 5 స్మార్ట్ కిచెన్లున్నాయని... జిల్లా వ్యాప్తంగా 33 స్మార్ట్ కిచెన్లు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఈ స్మార్ట్ కిచెన్ విధానం బాగుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ప్రోత్సహించారన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... స్మార్ట్ కిచెన్ ద్వారా తాజా, రుచికరమైన ఆహారం అందించటం, న్యూట్రిషనిస్టుల సహాకారం తీసుకోవటం మంచి ఆలోచన అని ప్రశంసించారు. నాచురల్ ఫార్మింగ్ ను కూడా దీనికి ఇంటిగ్రేషన్ చేయటం చాలా బాగుందన్నారు. స్మార్ట్ కిచెన్ కు సర్టిఫికేషన్ కూడా తీసుకోవటం అభినందనీయం, టీటీడీ తరహాలోనే తనిఖీ వ్యవస్థ ఉండాలి. రైతు బజార్లలోనూ నాచురల్ ఫార్మింగ్ ఉత్పత్తులు రావాలి. సర్టిఫికేషన్ తో పాటు డోర్ డెలివరీ వచ్చేలా ఉండాలి. స్మార్ట్ కిచెన్ల ద్వారా అంగన్ వాడీలు, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకూ ఆహారం అందించాలి. కడపలోని అన్ని స్కూళ్లల్లో చిన్నారులకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు.

### రాష్ట్ర వ్యాప్తంగా అమలు: మంత్రి లోకేష్

స్మార్ట్ కిచెన్ ప్రాజెక్ట్‌పై రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ మాట్లాడుతూ కడపలోని స్మార్ట్ కిచెన్ విధానాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు చూపించామన్నారు. ఆయనకు ఈ స్మార్ట్ కిచెన్ విధానం ఎంతగానో నచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్కూళ్లకు స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్మార్ట్ కిచెన్ల నిర్మాణం కోసం భూములను పరిశీలించాలని మంత్రి లోకేష్ సూచించారు.

# సీఎం చంద్రబాబు విజన్‌కు నిదర్శనం

- బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్" అవార్డుపై ఎమ్మెల్యే ధూళిపాళ్ల అభినందనలు
- తెలుగుదేశం ఫోరం - సింగపూర్ అధ్వర్యంలో అభినందన కార్యక్రమం

సింగపూర్ (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రతిష్టాత్మక "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు లభించిన సందర్భంగా, తెలుగుదేశం ఫోరం – సింగపూర్ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, సీఎం చంద్రబాబుకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ అవార్డు సీఎం చంద్రబాబు దూరదృష్టితో కూడిన పరిపాలనకు, వ్యాపార అనుకూల విధానాలకు స్పష్టమైన నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రవాస ఆంధ్రులు ఎప్పటిలానే సీఎం చంద్రబాబుకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం ఫోరం – సింగపూర్ సభ్యులు కూడా సీఎం చంద్రబాబుకి అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంపై తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సరిగమ గ్రాండ్ రెస్టారెంట్ అండ్ బిస్ట్రో ఆతిథ్య విందును ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది.



# మరిన్ని విజయాలు సాధించాలి

- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడికి మంత్రి లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. మీ నిబద్ధత, పనితనం, మీ దృఢ సంకల్పాన్ని దగ్గరగా చూశాను. మీరు భారతదేశ పౌర విమానయాన రంగాన్ని రూపొందిస్తున్న తీరు మాకు గర్వంగా ఉంది. మీకు మంచి ఆరోగ్యంతో, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.





ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న కూటమి ఎంపీలు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడి జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించిన సీఎం చంద్రబాబు, ఎంపీలు.

# ఢిల్లీలో సీఎం చంద్రబాబు బొబ్బిలి వీణతో సత్కరించిన ఎంపీలు



ఢిల్లీ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో చంద్రబాబును ఎంపీలు ఘనంగా సన్మానించారు. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు ఎంపిక కావడంపై శు భాకంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబును బొబ్బిలి వీణతో తెదేపా ఎంపీలు సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలిపిన సీఎం చంద్రబాబు.. విమానాశ్రయంలోనే రామ్మోహన్నాయుడితో కేక్ కట్ చేయించి తినిపించారు.

## శుక్రవారం బిజీబిజీ..

ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబు బిజీగా ఉండనున్నారు. శుక్రవారం ఆరుగురు కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీ అవుతారు. కేంద్ర హోంశాఖ, ఆర్థిక, జలశక్తి, ఓడరేవులు, పెట్రోలియం, రహదారి రవాణాశాఖ మంత్రులతో భేటీ అవుతారు. ఉదయం 9.45 గంటలకు జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అనంతరం కేంద్రమంత్రి అమిత్ షాతో సమావేశం కానున్నారు. ఉదయం 11.30 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మధ్యాహ్నం 12 గంటలకు ఓడరేవుల మంత్రి శర్బానందతో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 2 గంటలకు క్రెడాయ్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు పెట్రోలియం మంత్రి హరదీప్ పూరిని కలుస్తారు. సాయంత్రం 6.30కు రహదారుల మంత్రి గడ్కరీతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. కేంద్ర భాగస్వామ్యంతో రాష్ట్రంలో చేపట్టిన పలు ప్రాజెక్టులు, అమలు చేస్తోన్న కార్యక్రమాలపై కేంద్ర మంత్రులతో చర్చిస్తారు. తిరిగి శుక్రవారం రాత్రి అమరావతికి చేరుకుని.. శనివారం అనకాపల్లి జిల్లాలో జరిగే 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమానికి హాజరవుతారు.



# నేడు రాజమండ్రిలో మంత్రి లోకేష్ పర్యటన

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమండ్రిలో పర్యటించనున్నారు. ఉదయం 8.45 రాజమండ్రి ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారు. 9.30 - 12.00 మధ్య రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో నూతన భవనాల ప్రారంభోత్సవం, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 - 01.00 మధ్య ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. 2.30 - 03.30 మధ్య చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్‌లో రాజమండ్రి సిటీ నియోజకవర్గ ఉత్తమ కార్యకర్తల సమావేశం, ఆ తరువాత సాయంత్రం 5 గంటల వరకు రాజమండ్రి సిటీ నియోజకవర్గ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొంటారు.

### మోసాలకు, తారుమారుకు వీలులేకుండా..

# క్లౌడ్‌లో భూ రికార్డులు

- క్షేత్రస్థాయి నుంచే వినూత్న ఆలోచనలు రావాలి
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు
- 'అనంత'లో ఏఐ వినియోగంతో రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ బాగుందని కితాబు
- జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రెజెంటేషన్‌కు ప్రశంసలు
- 22ఏ భూముల విషయంలో ఏలూరు, బాపట్ల జిల్లాల విధానం భేష్
- మిగతా ప్రాంతాల్లోనూ అమలు చేయాలి
- 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి అభినందనీయం

అమరావతి (చైతన్యరథం): భూములకు సంబంధించిన అన్ని రికార్డులు స్టోరేజ్ లేదా క్లౌడ్‌లో ఉంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అదేశించారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సు రెండోరోజు గురువారం అనంతపురం జిల్లాలో రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్‌లో ఏఐ వినియోగం ప్రాజెక్టుపై ఆ జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. అనంతపురంలో రెవన్యూ రికార్డులు సరిగ్గా లేకపోవటం, 22 ఏ జాబితా లాంటివి తీవ్రమైన అంశాలుగా ఉండేవన్నారు. వీటిని అధిగమిం చేందుకు సర్వే నెంబర్ లైబ్రరీ తయారు చేశామని వివరించారు. రెవెన్యూ ఆఫీస్ టూల్ తయారు చేసి యూజర్లకు అనువుగా మార్చామని తెలిపారు. అనంతపురం జిల్లాలో గ్రామస్థాయిలో రెవెన్యూ రికార్డుల లైబ్రరీ సిద్దంగా ఉందని వెల్లడించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...భూ రికార్డులకు సంబంధించిన ఆర్కైవ్స్‌ను కూడా మేనేజ్ చేస్తున్నారు.. ఇలాంటి వాటికి చెక్ చెప్పే విధంగా ఈ ప్రాజెక్టు ఉందని అభినందించారు. రికార్డులు ఆన్ లైన్ లైబ్రరీలో ఉంచితే మానిప్యులేషన్‌కు అవకాశం ఉండదు. బెస్ట్ ప్రాక్టీసెస్ గురించి ఆలోచన చేసి ప్రతిపాదనలు కోరాం. 3 మెంబర్ కమిటీ సెలెక్ట్ చేసిన వాటిని కలెక్టర్ల సదస్సులో ప్రదర్శించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ తరహాలోనే వినూత్న ఆలోచనలు చేయాలి. ఈ సదస్సులో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రదర్శించిన ఆరు కాన్సెప్టులూ జిల్లాల్లో గేమ్ ఛేంజర్లుగా మారతాయి. పూర్తిస్థాయిలో ఈ బెస్ట్ ప్రాక్టీసెస్‌ను మరింతగా విస్తృతపరిస్తే ప్రజలకు ఉపయోగం కలుగుతుంది. ప్రజలకు ఏది కావాలో దాని పైనే కలెక్టర్ల సదస్సులో చర్చ జరుగుతోంది. ఇలాంటి చర్చలు, సమావేశాలే కావాల్సింది. వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి మరింత వినూత్నంగా ఆలోచనలు చేసి మరిన్ని బెస్ట్ ప్రాక్టీసెస్‌తో రావాలి. క్షేత్రస్థాయి నుంచే ఇన్నోవేషన్స్ రావాలి. ఇప్పుడు రిజిస్ట్రేషన్ శాఖలోనూ వినూత్న మార్పు వచ్చింది. 10 నిముషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి అవినీతి లేకుండా పంపిస్తున్నారు.. ఇది అభినందనీయం. ఈ తరహాలో పనిచేస్తే దేశం అంతా మన నుంచే నేర్చుకుంటారు. రెవెన్యూ శాఖను, రిజిస్ట్రేషన్ శాఖను అభినంది స్తున్నాను. 22ఏ భూముల విషయంలో ఏలూరు, బాపట్ల, తదితర ప్రాంతాల్లో అమలు చేసిన మోడల్ ను ఇతర ప్రాంతాల్లోనూ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.



# అదీ.. అభివృద్ధి సారథి ఘనత!

- సీఎంకు ప్రతిష్టాత్మక అవార్డుపై డిప్యూటీ సీఎం అభినందన
- సీబీఎన్ ఎంపిక.. అవార్డుకు దక్కిన గౌరవం: జనార్ధన్ రెడ్డి
- తెలుగు జాతికి దక్కిన గౌరవమిది: మంత్రి డోలా
- చంద్రబాబు సంస్కరణలకు తగిన గుర్తింపు: మంత్రి దుర్గేష్
- హృదయపూర్వక అభినందనలు ప్రకటించిన మంత్రులు..



అమరావతి (చైతన్య రథం): అభివృద్ధి సారథికి ఘనమైన గుర్తింపే టైమ్స్ సంస్థ ప్రకటించిన "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్"అవార్డని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. 5వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ఈ అంశం చర్చకు వచ్చినపుడు ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ అభినందనలు తెలుపుతూ.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి సాధిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. "ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో మేం పనిచేస్తాం. అందరూ కలిసి ఏపీ అభివృద్ధికి కృషి చేయాలి" అని పవన్ ఈ సందర్భంగా ప్రభుత్వ సహచరులకు పిలుపునిచ్చారు.

సీఎం చంద్రబాబుకు "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్" అవార్డు రావడం.. విజనరీ లీడర్‌ను గొప్పగా గౌరవించుకోవడమేనని రోడ్లు భవనాల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు. చంద్రబాబుకు దక్కిన గౌరవం.. తెలుగు వారందరికీ గర్వకారణంగా అభివర్ణించారు. ఏపీని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్ది.. దేశానికి ఆదర్శంగా నిలిపిననాయకుడిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారన్నారు. చంద్రబాబు సారథ్యంలో ఏపీ సాధిస్తోన్న గణనీయ ప్రగతికి అవార్డు నిదర్శనమంటూ అభినందనలు తెలిపారు.

సీఎం చంద్రబాబుకు లభించిన ప్రతిష్టాత్మక అవార్డు యావత్ తెలుగుజాతికి దక్కిన గౌరవంగా సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభివర్ణించారు. అవార్డు సాధించిన చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలుపుతూ.. సీబీఎన్ విజన్, పాలనా సంస్కరణలు దేశానికే ఆదర్శమన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి చంద్రబాబు అవిశ్రాంత కృషి సాగిస్తారంటూనే.. అలాంటి నేత దొరకడం రాష్ట్ర ప్రజల అదృష్టంగా అభివర్ణించారు.

ది ఎకనామిక్ టైమ్స్ అందించే అవార్డు సీఎం చంద్రబాబును వరించడంపట్ల పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేస్తూ.. సీబీఎన్ బ్రాండ్‌తో ఏపీకి వెల్లువెత్తుతున్న పెట్టుబడులస్థాయికి అవార్డు నిదర్శనమన్నారు. విజన్ –2047కి అనుగుణంగా స్నేహపూర్వక వ్యాపార అనుకూల విధానాలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, భారీ ఇన్సెంటివ్‌లు తదితర పారిశ్రామిక సంస్కరణలు చంద్రబాబుకే సాధ్యమని చెప్పడానికి ఈ అవార్డు నిలువెత్తు నిదర్శనమన్నారు. రాష్ట్రాభివృద్ధికి సీబీఎన్ నాయకత్వం, పానలకు అధునాతన సాంకేతికతను అనుసంధానిస్తోన్న విధానం.. ఏపీ ఉజ్వల భవిష్యత్‌కు తార్కాణంగా పేర్కొంటూ.. చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఏపీ సాధిస్తోన్న గణనీయ అభివృద్ధి దక్కిన గుర్తింపే –సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు అని న్యాయ, మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అభినందనలు తెలిపారు. వినూత్న విధానాలతో ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడంలో చంద్రబాబు పాత్ర అనితరసాధ్యమన్నారు. వ్యాపారానుకూల విధానాల్లో భాగంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు బదులు ఏపీ అనుసరిస్తోన్న "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" దేశానికే ఆదర్శప్రాయమని, ఆ ఘనత చంద్రబాబుదేనని ఫరూఖ్ వ్యాఖ్యానించారు.

'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు చంద్రబాబుకి రావడంపై గర్వంగా ఉందని దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అభినందనలు తెలిపారు. పెట్టుబడిదారులకు విశ్వసనీయత, పారదర్శకత కల్పించిన గొప్ప నాయకుడిగా చంద్రబాబును అభివర్ణించారు. పాలనలో వేగం, నిర్ణయాల్లో స్పష్టతే చంద్రబాబు ప్రత్యేకతగా పేర్కొంటూ.. ఏపీని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ గౌరవం దక్కడం సముచిత ఎంపికగా మంత్రి ఆనం అభిప్రాయపడ్డారు.

విపత్కర పరిస్థితులను అధిగమిస్తూ రాష్ట్రాభివృద్ధి సాధిస్తూనే.. సంక్షేమం ఏపీని అగ్రపథాన నిలిపేందుకు సీఎం చంద్రబాబు చేస్తోన్న అహర్నిశల కృషికి గుర్తింపే –బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుగా పేర్కొంటూ.. పరిశ్రమలు, వాణిజ్య మంత్రి టీజీ భరత్ అభినందనలు తెలిపారు. సీబీఎన్‌కు దక్కిన గౌరవంపట్ల సంతోషంగానూ, గర్వంగానూ ఉందంటూనే.. సమర్థ విధానాలతో ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆకర్షిస్తోన్న విజనరీ లీడర్ మనకు ఉండటం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధిలో దేశంలోనే టాప్‌లో ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు.

గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో తిరోగమనంలోవున్న రాష్ట్రాన్ని గాడిన పెట్టి పురోగమనంవైపు పరుగు పెట్టిస్తోన్న సీఎం చంద్రబాబు సమర్థతకు దక్కిన గౌరవమే –టైమ్స్ సంస్థ ప్రకటించిన ప్రతిష్టాత్మక అవార్డుగా జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు అభివర్ణించారు. అవార్డు రావడంపట్ల హర్షం ప్రకటిస్తూ.. విజనరీ లీడర్ సాధించిన ఘనత తెలుగుజాతికి గర్వకారణమన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్త, నియోజకవర్గానికో ఇండస్ట్రియల్ హాబ్ లక్ష్యంతో.. 20 లక్షలమంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న తపనతో పాలన సాగిస్తోన్న చంద్రబాబుకు.. సముచిత గౌరవం దక్కిందని నిమ్మల అభినందనలు తెలిపారు.

విజన్ –2047కి అనుగుణంగా స్నేహపూర్వక వ్యాపారానుకూల విధానాలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, భారీ ఇన్సెంటివ్‌లతో పారిశ్రామిక సంస్కరణలను కొత్త పుంతలు తొక్కించిన సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు దక్కడం.. రాష్ట్రం చేసుకున్న అదృష్టంగా హోంమంత్రి అనిత వ్యాఖ్యానించారు. ఏపీపై ఇన్వెస్టర్లలో నమ్మకం పెరుగుతోందనడానికి వెల్లువలా వస్తున్న పెట్టుబడులే నిదర్శనమైతే.. ఆ విశ్వాసానికి బలమైన బాటలు వేసిన దార్శనికుడు చంద్రబాబు నాయకత్వం.. రాష్ట్రానికి గర్వకారణమన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సాధిస్తున్న గణనీయ ప్రగతికి ఈ అవార్డు నిలువెత్తు దర్పణంగా హోంమంత్రి అనిత అభినందనలు తెలిపారు.

సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించడం రాష్ట్రానికే గర్వకారణంగా కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ హర్షం వ్యక్తం చేశారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పరిశ్రమల స్థాపనకు సరళీకృత విధానాలు, పారదర్శక పాలన, వేగవంతమైన అనుమతుల వ్యవస్థవంటి సీఎం చంద్రబాబు తెచ్చిన సంస్కరణలకు లభించిన గుర్తింపుగా అభివర్ణించారు. సీబీఎన్ నాయకత్వంలో ఏపీ మరింత అభివృద్ధి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్న నమ్మకాన్ని మంత్రి సుభాష్ వ్యక్తం చేశారు.





# అన్ని పాఠశాలల్లో 'ముస్తాబు'

- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు సూచన
- మన్యం జిల్లాలో అమలు తీరుపై కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ప్రెజెంటేషన్
- అభినందించిన ముఖ్యమంత్రి

అమరావతి(చైతన్యరథం):'ముస్తాబు' కార్యక్రమాన్ని రాష్ట్రమంతటా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సు రెండో రోజు గురువారం పార్వతీ పురం మన్యం జిల్లాలో అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమం గురించి జిల్లా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో పరిశు భ్రతతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందించటమే లక్ష్యంగా కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. తద్వారా పాఠశాల పరిసరాలు కూడా శుభ్రంగా మారుతున్నాయన్నారు. విద్యార్థుల హాజరు కూడా గణనీయంగా పెరుగుతోందని వివరించారు. రోగాల బారిన పడిన విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని తెలిపారు. ముస్తాబు కార్యక్రమంపై రూపొం దించిన వీడియోను కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. ముస్తాబు కార్యక్రమం తనను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. మన్యం జిల్లాలో విద్యార్థులే ముస్తాబు కార్యక్రమం చాలా బాగుందని చెబుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 79 లక్షల మంది విద్యార్థులకు చేరేలా ముస్తాబు కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఇది అమలు చేస్తే చిన్నారులకు అలవాటుగా మారుతుం ది... అప్పుడు వాళ్ల ఇళ్ల పరిసరాలు కూడా బాగుపడ తాయి. కొత్త ఆలోచనలతోనే ఆదాయం, సంపద సృష్టించే అవకాశం ఉంటుంది. చాలా మంది ఏదైనా పని చేయమంటే డబ్బులేవీ అని అడుగుతున్నారు... కానీ నిధుల్లేకుండానే అద్భుతమైన కార్యక్రమాలు చేయవచ్చు... దీనికి ముస్తాబు కార్యక్రమమే ఉదా హరణ. సింపుల్ ఇన్నోవేషన్ ఐడియాలతో ఎక్కువ ప్రభావం కనిపిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఎపి రాజకీయ యవనికపై చెరగని సంతకం "యువగళం"!

**చారిత్రాత్మక యువగళం పాదయాత్ర పూర్తై నేటికి రెండేళ్లు**

**రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువనేత లోకేష్**

అమరావతి: అయిదేళ్ల అరాచక పాలనపై సమరశంఖం పూరించిన రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర విజయవంతంగా పూర్తై నేటికి రెండేళ్లు అయింది. రాష్ట్రంలో 5కోట్లమంది ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27వతేదీన పాదయాత్రగా ప్రజల్లోకి వెళ్లిన యువనేత నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్నే మార్చేశారు. ఉద్యోగాల్లేక నిరాశ,నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న యువత ఒకవైపు... ఇంటినుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీలేక భయాందోళనలతో మహిళలు మరోవైపు, అడ్డగోలు బాదుడుతో బతుకుభారంగా మారిన జనసామాన్యం ఇంకోవైపు.. ఇలా అడుగడుగునా అభద్రతాభావం, నిరాశ,నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు నేనున్నానంటూ యువనేత నారా లోకేష్ ఆనాడు జనంలోకి వెళ్లారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో97 అసెంబ్లీ నియోజకవర్గాలు,232 మండలాలు/మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణ విజయం సాధించింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి, ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడంలో యువగళం కీలకపాత్ర పోషించింది.

### ప్రతికూల వాతావరణంలోనూ అడుగు ముందుకే!

యువగళం సాగిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారంటే పాదయాత్ర ఎంతటి తీవ్రమైన ప్రభావాన్ని చూపిందో అర్థం చేసుకోవచ్చు. యువగళం యాత్ర జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర మాదిరి శని,ఆదివారాల్లో వీక్లీ ఆఫ్ లతో ఆషామాషీగా సాగలేదు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, తారకరత్న మరణం వంటి అనివార్యమైన పరిస్థితుల్లో మినహా ఎటువంటి విరామంలేకుండా యువగళం పాదయాత్ర సాగింది. రాయలసీమలో 48 డిగ్రీల మండుటెండల్లో సైతం మంత్రి లోకేష్ పాదయాత్రను ఆపలేదు. ఎండ, వాన, తుపానులను సైతం లెక్కచేయకుండా మంత్రి లోకేష్ పాదయాత్రను కొనసాగించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జోరువర్షాన్నిల్లో సైతం యాత్రను కొనసాగించారు. పాదయాత్ర నంద్యాల చేరుకున్న సమయంలో అభిమానుల తాకిడికి చేయినొప్పితో బాధపడుతున్న సమయంలో కొద్దిరోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు చెప్పినా యువనేత లెక్కచేయలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఉక్కుసంకల్పంతో లక్ష్యంగా దిశగా సాగారు యువనేత లోకేష్. యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 70 బహిరంగసభలు, 155ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. లక్షలాది ప్రజలు నేరుగా యువనేతను కలుసుకుని తమ కష్టాలు చెప్పుకున్నారు. కుటుంబసభ్యుడిలా భావించి తమ బాధలు చెప్పుకుంటూ యువనేతకు జనం నీరాజనాలు పట్టారు. 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నర మందికి ప్రజలను యువనేతతో కనెక్ట్ అయ్యారు.

### అరాచక పాలకుల్లో వణుకు పుట్టించిన యువగళం

యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించడంతో అప్పటి ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యువనేత ప్రచారరథం నుంచి నిలబడే స్టూల్ వరకు అన్నీ లాగేసి గొంతునొక్కే ప్రయత్నం చేశారు. యువనేత లోకేష్ ఏ మాత్రం వెన్నుచూపకుండా కోట్లాదిమంది ప్రజల గొంతుకనే తనగళంగా వినిపిస్తూ రెట్టింపు ఉత్సాహంతో ముందుకుసాగారు. కుప్పంలో యువగళం పాదయాత్ర తంబళ్లనియోజకవర్గం చేరేసరికి ప్రతి 20 కిలోమీటర్లకు ఒకటి చొప్పున మొత్తం 25కేసులు బనాయించారు. ఇందులో యువనేత లోకేష్ పై 3కేసులు నమోదు చేశారు. ప్రచార రథం, సౌండ్ సిస్టమ్, మైక్, స్టూల్ తో సహా అన్నింటినీ పోలీసులు సీజ్ చేశారు. ఎంతలా వేధించినా, ఎన్ని తప్పుడు కేసులు బనాయించినా క్రమశిక్షణకు మారుపేరైనా లోకేష్ నేతృత్వంలో యువగళం బృందాలు మొక్కవోని పట్టుదలతో ముందుకు సాగాయి. యువగళాన్ని స్వాగతిస్తూ గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు చించడం, రాళ్లు రువ్వడం వంటి కవ్వింపు చర్యలకు పాల్పడినా పసుపు సైనికులు ఎక్కడా సంయమనం కోల్పోలేదు. భీమవరం, ఉంగుటూరు, గన్నవరం, నూజివీడు నియోజకవర్గాల్లో వైసిపి ముష్కరమూకలు, పోలీసులు కలిసి యువగళం వాలంటీర్లను రెచ్చగొట్టి తిరిగే వారిపైనే తప్పుడు కేసులు పెట్టారు. 40మంది యువగళం వాలంటీర్లను నాన్ బెయిలబుల్ కేసులు



పెట్టి రాజమండ్రి జైలుకు పంపారు. గన్నవరం నియోజకవర్గంలో విదేశాల్లో ఉన్నవారితోసహా 46మంది కీలకనాయకులపై తప్పుడు కేసులు పెట్టడం అప్పటి అధికారపార్టీలో నెలకొన్న భయానికి అద్దంపట్టింది.

### రాయలసీమలో రికార్డు సృష్టించిన యువగళం

యాత్రను అడ్డుకునేందుకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేదే లేదంటూ పట్టువదలని విక్రమార్కుడిలా లోకేష్ ముందుకు సాగిన తీరు టిడిపి కేడర్ లో నూతనోత్సాహాన్ని నింపింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి తూర్పుగోదావరి వరకు యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు అధికారపార్టీ చేయని కుట్రలు లేవు. అయితే ఉక్కు సంకల్పంతో యజ్ఞంలా సాగిన యువగళాన్ని అడ్డుకోవడం వైసిపి ముష్కరమూకల వల్లకాలేదు. చైతన్యానికి మారుపేరైన విజయవాడ వంటి నగరంలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి తెల్లవారుజాము 3.30వరకు ఎదురుచూడటం యువనేత లోకేష్ పై నెలకొన్న అభిమానంతోపాటు అప్పటి అరాచక ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకతకు అద్దం పట్టింది. యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుపార్టీ విజయదుందుభి మోగించడంతో అధికారపార్టీలో ప్రకంపనలు చెలరేగాయి. గతంలో ఏ నాయకుడు చేయని విధంగా రాయలసీమలో సుదీర్ఘ పాదయాత్రతో యువనేత లోకేష్ రికార్డు సృష్టించారు. 124రోజులపాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1587 కి.మీ మేర సీమలో యువగళం పాదయాత్ర కొనసాగింది. అనుక్షణం ప్రజల్లో మమేకమవుతూ యువనేత పాదయాత్ర సాగింది. రాయలసీమలో యువగళానికి లభించిన అపూర్వస్పందన అధికారపార్టీ పెద్దలకు కంటిమీద కునుకులేకుండా చేసింది. పాదయాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉక్కుసంకల్పంతో సాగిన యువగళాన్ని అడ్డుకోవడం వారి తరం కాలేదు.

### ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో జేజేలు

చైతన్యానికి మారుపేరైన ఉభయగోదావరి జిల్లాల్లో 17 నియోజకవర్గాల పరిధిలో 23రోజులపాటు సాగిన యువగళం పాదయాత్ర జనజాతరను తలపించింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 8నియోజకవర్గాలు, 11రోజులు, 225.5 కి.మీలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 9 నియోజకవర్గాలు, 12రోజులు 178.5 కి.మీ.లు కలిపి మొత్తం 404 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర కొనసాగింది. పల్లెలు, పట్టణాలని తేడా లేకుండా అన్నివర్గాల ప్రజలు యువనేతకు ఆత్మీయస్వాగతం పలికారు. రాజోలు, పి.గన్నవరం, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ, పెద్దాపురం, పిఠాపురం, తుని నియోజకవర్గాల మీదుగా యువగళం ముందుకు సాగింది.పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో 79రోజులపాటు సుదీర్ఘ విరామానంతరం రాజోలు నియోజకవర్గం పొదలాడ వద్ద నవంబర్ 27న పునఃప్రారంభమైన యువగళం 2.0లో ప్రజలు గతం కంటే రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇచ్ఛాపురం వరకు చేయాలనుకున్న యువగళం పాదయాత్రను యువనేత లోకేష్ అనివార్య పరిస్థితుల్లో విశాఖ జిల్లా అగనంపూడి వద్దే ముగించాల్సి వచ్చింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో 7రోజులు, 113 కి.మీ.లు మాత్రమే యాత్ర కొనసాగినప్పటికీ ప్రజలు అడుగడుగునా యువనేతకు బ్రహ్మరథం పట్టారు. లక్షలాది ప్రజలు, అభిమానులు, మహిళలు, టిడిపి-జనసేన కార్యకర్తలు యువనేతకు నీరాజనాలు పట్టారు.

### పదునైన ప్రసంగాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు

యువనేత లోకేష్ తాను పాదయాత్ర నిర్వహించే అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో బహిరంగసభలు నిర్వహించి మాటల తూటాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారు. యువగళం పాదయాత్ర సాగిన 97అసెంబ్లీ నియోజకవర్గాల్లో 70 చోట్ల యువనేత లోకేష్ బహిరంగసభల్లో ప్రసంగించారు. రాష్ట్రంలో నాలుగేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనా వైఫల్యాలు, దోపిడీ విధానాలను ఎండగట్టడమేగాక, ప్రతి బహిరంగసభలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని ఆధారాలతో సహా బట్టబయలు చేయడంతో అధికారపార్టీ నేతలకు ముచ్చెమటలు పట్టాయి. సమాధానం చెప్పలేని అధికారపార్టీ ఎమ్మెల్యేలు వ్యక్తిగత దూషణలతో ఎదురుదాడికి దిగారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఆయా నియోజకవర్గాల్లో తాము ఏంచేస్తామని స్పష్టంగా చెబుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరిన తీరు ప్రజలను ఆకట్టుకుంది. యువగళం పాదయాత్ర దారిలో టిడిపి హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల తాలుకూ విజయగాథలు, వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ లోకేష్ విసిరిన సెల్ఫీ ఛాలెంజ్ లు అధికార పార్టీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. వైసీపీ పాలనలో సాగిన విధ్వంసం, అవినీతిని సెల్ఫీలతో వివరిస్తూ ప్రజల్ని చైతన్యవంతం చేశారు. పాదయాత్ర సాగే సమయంలో ఎక్కడ ఎవరి బండారాన్ని బయటపెడతారోనని ఆనాటి అధికారపార్టీ శాసనసభ్యులు భయపడేంతలా యువనేత లోకేష్ యాత్ర సాగింది.

### అభిమానులు, పేదిత ప్రజలకు దగ్గరగా...

యువగళం పాదయాత్ర సందర్భంగా తమను కలిసే అభిమానులను నిరాశపర్చకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. యువనేతతో సెల్ఫీ దిగిన వారి ఫోటోలను స్కానింగ్ చేయించి, ఫేస్ రికగ్నషన్ టెక్నాలజీ ద్వారా వారి ఫోన్లకే చేరేవిధంగా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు ఫోటోలను అప్ లోడ్ చేశారు. సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంతోపాటు దారిపొడవునా తనను కలిసేందుకు వచ్చిన ఏ ఒక్కరినీ నిరాశపర్చకుండా ఓపికగా ఫోటోలు దిగారు. ప్రతిరోజూ తనను కలవడానికి వచ్చే కార్యకర్తలు, అభిమానులతో సెల్ఫీ విత్ లోకేష్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి అనూహ్య ఆదరణ లభించింది. 226రోజుల సుదీర్ఘ పాదయాత్రలో యువనేత లోకేష్ 3.5లక్షల మందికి పైగా అభిమానులతో ఫోటోలు దిగారు. నెల్లూరులో అత్యధికంగా ఒకేరోజు 2,500మంది యువనేతతో సెల్ఫీ దిగారు. పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో యువనేత లోకేష్ ను లక్షలాది ప్రజలు కలుసుకొని తమ సమస్యలను యువనేతకు చెప్పుకున్నారు. ఇందులో కొందరు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కన్నీళ్లు పెట్టుకున్న సమయంలో యువనేత లోకేష్ వారిని ఊరడించి నేనున్నానంటూ అండగా నిలిచారు. సమస్య తీవ్రతను బట్టి ప్రతిజిల్లాలోనూ యువనేత లోకేష్ వ్యక్తిగత నిధులతో సాయమందించారు. సంబంధిత బాధితుల వివరాలు తీసుకొని, వారికి సాయం అందించేవరకు సహాయకుల ద్వారా వాకబుచేస్తూ ఆపన్నుల్లో ధైర్యం నింపారు.

### హామీల అమలుదిశగా ప్రజాప్రభుత్వం అడుగులు

సుదీర్ఘ యువగళం పాదయాత్రలో యువత, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా యువనేత నారా లోకేష్ అనేక హామీలను ఇచ్చారు. ముఖ్యంగా సీమ ప్రజల కోసం కడపలో మిషన్ రాయలసీమపేరుతో డిక్లరేషన్ ను ప్రకటించారు. యువనేత లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను ప్రతిబింబిస్తూ ఎన్ డిఎ కూటమి సూపర్ సిక్స్ పేరుతో మ్యానిఫెస్టో ప్రకటించింది. పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోంది. కొత్తప్రభుత్వం కొలువుదీరిన తొలిరోజునే మెగా డిఎస్సీ ఫైలుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం చేశారు. అధికారంలోకి వచ్చాక యువతకు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని యువనేత లోకేష్ ఇచ్చిన హామీ అమలుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఆరునెలల్లోనే రూ.4.6లక్షల కోట్ల పెట్టుబడులు, 4లక్షలమందికి పైగా ఉద్యోగాలు కల్పించేందుకు ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో ఆర్సెలర్ మిట్టల్ %e% నిప్పాన్ స్టీల్స్, గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్, వీడియోకాన్ వంటి కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిన యువనేత లోకేష్... ఇందుకోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారు. పోలీసు వలయాలు, పరదాల మాటున కాకుండా అనుక్షణం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే వాడే ప్రజానాయకుడని ఆచరాత్మకంగా నిరూపిస్తున్న యువకెరటం నారా లోకేష్ నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

### ఆయన పేదల కోసం పరితపించే సోషల్ రిఫార్మర్ కూడా...!

## రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేసే..

# నిరంతర శ్రామికుడు చంద్రబాబు!



ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
కనిగిరి ఎమ్మెల్యే



(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

ఎకనమిక్ టైమ్స్ సంస్థ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్" అవార్డుకు ఎంపిక చేయడం ఆనందంగా ఉంది. వాస్తవానికి చంద్రబాబు గారు కేవలం బిజినెస్ రిఫార్మర్ మాత్రమే కాదు... సమాజంలో నిరుపేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం పరితమించే సోషల్ రిఫార్మర్, రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై ఆయనకు గల విజన్, దూరదృష్టి నన్ను తెలుగుదేశం పార్టీలోకి రావడానికి ప్రేరేపించాయని అంటున్నారు కనిగిరి శాసనసభ్యుడు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి. ప్రకాశం జిల్లా హనుమంతుడిపాడు మండలం తిమ్మాపురం గ్రామంలో 1973లోనిరుపేద రైతు కుటుంబంలో పుట్టిన ఉగ్రనరసింహారెడ్డి కష్టపడి చదువుకొని డాక్టర్ అయ్యారు. గుంటూరులో అమరావతి హాస్పటల్ ను ప్రారంభించి ఎంతోమందికి వైద్యసేవలు అందించారు. ప్రకాశం జిల్లాలో వెనుకబడిన తమ ప్రాంత అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చానని అంటున్న కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అంతరంగం ఆయన మాటల్లోనే...!

### మా ప్రాంత ప్రజలకోసమే రాజకీయాల్లోకి!

మాది నిరుపేద రైతు కుటుంబం, మా తల్లిదండ్రులు కష్టపడి నన్ను చదివించారు. కాలేజ్ చదివే రోజుల్లోనే స్టూడెంట్ లీడర్ గా విద్యార్థి సమస్యలపై పోరాడాను. వైద్యవిద్య పూర్తయిన తర్వాతపెళ్లి చేసుకుని గుంటూరులో హాస్పటల్ పెట్టాను. 2009 లో కాంగ్రెస్ టికెట్ తో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. 2014లో రాష్ట్ర విభజనతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాను. అనంతరం వైసీపీ వాళ్లు ఆహ్వానించినా ఆ పార్టీలోకి వెళ్లలేదు. ఉగ్ర సేన పేరుతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాను. 2019లో చంద్రబాబు గారు నన్ను పిలిచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. అప్పటినుంచి కనిగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేశాను. చంద్రబాబుగారి ఆశీస్సులతో 2024లో కనిగిరి నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించాను. మా తండ్రి ముక్కు చిన్న నరసారెడ్డి హనుమంతుడిపాడు మండల వైస్ ప్రెసిడెంట్ గా పనిచేశారు. అమ్మ జడ్పిటీసీగా పనిచేసింది. నేను రాజకీయాల్లోకి రావడానికి మా తల్లిదండ్రులు ప్రోత్సహించారు. మా ప్రాంతంలో జ్వరం వచ్చినప్పుడు మాత్రమే తెల్ల అన్నం పెట్టేవాళ్లు. అలాంటి దుర్భర పరిస్థితులు నెలకొన్నమా ప్రాంతానికి ఉపయోగపడే ఆయుధంగా నన్ను తయారుచేయాలని మా తల్లిదండ్రులు ఆకాంక్షించారు. ప్రకాశం జిల్లాలో అత్యంత వెనుకబడిన మా ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చా.



### వైసిపి వాళ్లు మా హాస్పటల్స్ పై కక్షగట్టారు

వైసిపి అరాచకపాలనలో కక్ష సాధింపు చర్యల్లో భాగంగా నన్ను అనేక ఇబ్బందులకు గురిచేశారు. మండల ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ నేతలు విచ్చలవిడిగా దౌర్జన్యం చేశారు. ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నిస్తే కేసులు బనాయించారు. మా ఆస్పత్రులపై కక్ష సాధింపు చర్యలకు దిగారు. ప్రజా బలం ఉన్న నాపై పోలీసులను ఉసిగొల్పి ఇబ్బంది పెట్టారు. అయితే చంద్రబాబు గారు ఇచ్చిన ధైర్యంతో వైసీపీ వేధింపులను సమర్థవంతంగా తిప్పికొట్టాం. రాష్ట్రాభివృద్ధిపై విజన్ ఉన్న నాయకుడు, ప్రజల కోసం నిరంతరం పాటుపడే చంద్రబాబు వద్ద పని చేస్తున్నందుకు గర్వంగా ఉంది. రాష్ట్రంలో ప్రతినియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులను అభివృద్ధి చేస్తున్నారు. మా కనిగిరి నియోజకవర్గం నుంచి సీఎం చంద్రబాబు గారు ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేసి మా నియోజకవర్గానికి గుర్తింపు తీసుకొచ్చారు.

### చంద్రబాబు చొరవతో వెలుగొండ సాకారం

భగవాన్ పోతులూరి వీరబ్రహ్మం గారు కనిగిరి కనకపట్నం అవుతుందని కాలజ్ఞానంలో చెప్పుకొచ్చారు. నేడు సీఎం చంద్రబాబు గారు కనిగిరిని కనకపట్నం చేసే విధంగా మా నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. కనిగిరిని కనకపట్నం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే 5 వేల ఎకరాల్లో మెగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. కనిగిరి నుంచి సింగరాయ కొండ ద్వారా రామయాపట్నం పోర్టుకు రోడ్డును అనుసంధానం చేసేందుకు పనులు జరుగుతున్నాయి. పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తున్న వైసీపీ మూకలు కనిగిరి ఆస్పత్రిని గత 10 ఏళ్లు పట్టించుకోలేదు. నేడు కూటమి పాలనలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలా తీర్చిదిద్దాం. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేస్తున్నట్టు జగన్ రెడ్డి నాటకమాడి మోసం చేశారు. నేడు కూటమి ప్రభుత్వంలో రూ.1000 కోట్లుతో పనులు చేస్తున్నాం. త్వరలో వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరు అందిస్తాం. ఇప్పటికే మంత్రి గారు పలుమార్లు సమీక్షలు నిర్వహించి పనులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే మా ప్రాంత అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు గారు పోలవరం నల్లమల్ల సాగర్ ప్రాజెక్టుకు కృషి చేస్తున్నారు. గోదావరి నీళ్లతో ప్రకాశం, నెల్లూరు జిల్లాలను సస్యశామలం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది.

## లీడర్ వాయిస్

### యువగళం హామీ అమలుకు లోకేష్ కృషి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్ అండదండలతో కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో శరవేగంగా ముందుకు నడిపిస్తున్నా. ఎన్నికల సమయంలో నియోజకవర్గానికి ఐదు హామీలను నెరవేరుస్తానని ప్రచారం చేశా. కనిగిరి నియోజకవర్గానికి రైల్వే లైన్, ఐఐటీని తీసుకొచ్చాం. త్వరలో ఆ పనులు ప్రారంభించబోతున్నాం. వందల కోట్లు ఖర్చు చేసి తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నాం. 2014లో తీసుకొచ్చిన ప్రాజెక్టును గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. యువగళం పాదయాత్రలో యువనాయకుడు నారా లోకేష్ కనిగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు అభివృద్ధి చేసి చూపిస్తున్నారు. రిలయన్స్ బయో గ్యాస్ కంపెనీకి ఇప్పటికే శంకుస్థాపన చేశాం. పనులు కూడా జరుగుతున్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఇప్పటికే 90 శాతం అమలు చేసింది. సూపర్ సిక్స్ హామీలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నాం.

### రూ.1200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలి

నేను శాసనసభ్యుడిగా కనిగిరి నియోజకవర్గంలో రూ.1200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టా. మా ప్రాంతంలో వర్షాభావం ఎక్కువ. కనిగిరిలో సాగునీటి ప్రాజెక్టులు లేవు. ఫ్లోరైడ్ నిర్మూలించేందుకు 2009 లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనపుడు ప్రతి ఊరికి తాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించా. ఆరు మండలాలకు గాను మూడున్నర మండలాలకు వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీరు అందించా. వైసిపి అయిదేళ్ల పాలనలో ఎటువంటి పురోగతి లేదు. నేడు మళ్లీ చంద్రబాబు గారి సారథ్యంలో గత ఏడాది ఏషియన్ ఇండియా బ్యాంక్ ద్వారా కనిగిరి పట్టణానికి రూ.173 కోట్లతో డ్రింకింగ్ వాటర్ సిస్టం తీసుకొచ్చాం. వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి, జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.250 కోట్లు ఖర్చు చేసి మొదటి దశలో కనిగిరి - పిసిపల్లి మధ్య సాగునీరు అందించేందుకు కృషిచేస్తున్నా. ఎన్నికల్లోగా దీనిని పూర్తిచేసేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నా.

### జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతగా స్వీకరిస్తా

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ ఆశీస్సులతో త్వరలో ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టబోతున్నాను. అధినేతలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానీయకుండా పదవిని బాధ్యతగా చేపట్టి పార్టీ బలోపేతానికి కృషిచేస్తాను. 2024 లో యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల్లో టీడీపీకి విజయం దక్కలేదు. 2029 లో మా పార్లమెంట్ లోని మొత్తం ఏడు నియోజకవర్గాల్లో టీడీపీ జెండా ఎగరేస్తాం. డాక్టర్ గా కంటే ఎమ్మెల్యేగానే నాకు సంతృప్తిగా ఉంది. డాక్టర్ గా కేవలం వైద్యం మాత్రం చేయగలను. కానీ ఎమ్మెల్యేగా మా ప్రాంత ప్రజల కోసం దశాబ్దాలుగా నెలకొన్న ఎన్నో సమస్యలను పరిష్కరించగలిగాను. యువతకు ఉద్యోగాలు కల్పించేలా పరిశ్రమలు తెస్తున్నాను. ఉన్నత చదువులు చదివేందుకు కళాశాలల ఏర్పాటు, సరైన రోడ్డు వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. కనిగిరి శాసనసభ్యుడిగా మా ప్రాంత అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాను.





## పీపీపీ విధానం తప్పయితే...

# నన్ను జైలుకు పంపు



- జగన్‌రెడ్డికి మంత్రి సత్యకుమార్ సవాల్
- కేంద్ర ప్రభుత్వ విధానం కూడా పీపీపీనే
- అందుకని ప్రధాని మోదీని కూడా జైలుకు పంపుతారా?
- మీ తాటాకు చప్పుళ్లకు బెదిరేవారెవరూ లేరు
- గవర్నరునూ తప్పుదారి పట్టించే యత్నం
- పీపీపీ విధానంలో ప్రైవేటీకరణకు ఆస్కారమే లేదు

అమరావతి (చైతన్యరథం): మళ్లీ అధికారంలోకి వచ్చి..2 నెలల్లోనే పీపీపీ విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణంలో అక్రమాలకు పాల్పడిన వారినందరినీ జైలుకు పంపిస్తానంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఎన్నికలకు ఇంకా మూడున్నర సంవత్సరాల సమయం ఉండగా..ఆ తరువాత అధికారాన్ని చేపట్టి.. సంబంధిత వ్యక్తులను జైలుకు పంపిస్తానంటూ వ్యాఖ్యలు చేయడం జగన్ రెడ్డి సహజమైన అధికార దుర్వినియోగ ధోరణిని వెల్లడిస్తోందని మంత్రి మండిపడ్డారు. పీపీపీ విధానం తప్పు అయితే..వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న తనను జైలుకు పంపాలని జగన్‌కు మంత్రి సత్యకుమార్ సవాల్ విసిరారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పీపీపీ విధానాన్ని ప్రోత్సహిస్తోందని, అలాగని మోదీని కూడా జైలుకు పంపుతారా? అలాగే.. పార్లమెంటరీ స్థాయీ సంఘం, నీతి ఆయోగ్, ఎన్ఎంసీ, న్యాయస్థానాలు కూడా ఈ విధానాన్ని సమర్థించాయి. అందుకని..అందర్నీ జైలుకు పంపుతారా అని జగన్‌పై సత్యకుమార్ ధ్వజమెత్తారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం సాయంత్రం మంత్రి సత్యకుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

### గవర్నర్‌ను కలిసేందుకూ బల ప్రదర్శనా?

రాజ్యాంగ బద్ధ హోదాలో ఉన్న గవర్నర్‌ను కలిసేందుకు కూడా జగన్ బలప్రదర్శన ద్వారా ప్రజలకు ఆటంకాలు సృష్టిస్తున్నారని మంత్రి దుయ్యబట్టారు. కోటి సంతకాల పేరుతో గవర్నర్‌ను కూడా పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పీపీపీ విధానంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను అభివృద్ధి చేయడం కూటమి ప్రభుత్వ విధానమన్నారు. స్కాంల జగన్ రెడ్డికి అంతా అలాగే కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో విజిటింగ్ పొలిటీషియన్‌గా ఉన్న జగన్ కొత్త డ్రామాలకు తెరదీస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్లపాలనా కాలంలో ఇదే రీతిన వ్యవహరించిన మాజీ ముఖ్యమంత్రి మరల అదేబాటన నడుస్తున్నానని స్పష్టం చేయడాన్ని ప్రజలు గమనించాలని మంత్రి కోరారు. పేద విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య, పేదలకు మెరుగైన వైద్యాన్ని కూటమి ప్రభుత్వం అందించడం జగన్ రెడ్డికి ఏ మాత్రం ఇష్టంలేదని మంత్రి సత్యకుమార్ అన్నారు. పీపీపీ విధానంపై సీబీఐ విచారణకు డిమాండ్ చేసినా, కోర్టును ఆశ్రయించినా స్వాగతిస్తామన్నారు. అలాగే టెండర్ ద్వారా సంస్థల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు. వైకాపా హయాంలో వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ.500 కోట్ల నుంచి రూ.600 కోట్ల వరకు ఖర్చు పెట్టేలా ఉత్తర్వులిచ్చి భారీ అవినీతికి, అక్రమాలకు బీజం వేశారన్నారు. తాజా పరిణామాలతో ఈ అక్రమాలన్నీ బయటికొస్తాన్న ఆందోళనతోనే ప్రజల దృష్టిని ఏమార్చేందుకు కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని మంత్రి సత్యకుమార్ విరుచుకుపడ్డారు.

### జైలుకు పోవడానికి నేను సిద్ధం

మొదటి దశలో పీపీపీ విధానంలో 4 ప్రభుత్వ వైద్య కళాశాలలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ విధివిధానాల మేరకు నలుగురు భాగస్వాములకు త్వరలో కేటాయించనున్నామని... ఈ విధానం అవినీతి, అక్రమాలతో కూడి ఉన్నదైతే తనను జైలుకు పంపడానికి జగన్ రెడ్డి తక్షణమే చర్యలు చేపట్టాలని మంత్రి సత్యకుమార్ సవాల్ విసిరారు. 30 రకాల ఆర్థిక నేరాల కేసులున్న జైలు పక్షి జగన్ మళ్లీ జైలుకు పోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వ పీపీపీ విధానాలు, నియమాల మేరకు భాగస్వామ్యులుగా ఎంపికయ్యే వారిని జైలుకు పంపిస్తాననడం ఎంతవరకూ సబబు అని నిలదీశారు. జగన్ రెడ్డి ధిక్కార స్వరానికి ఇది నిదర్శనమని మంత్రి దుయ్యబట్టారు. ఇప్పటివరకు పీపీపీ భాగసామ్యులు ఎవరూ జైలుపాలైన దాఖలాలు లేవని జగన్ రెడ్డికి మంత్రి గుర్తుచేశారు. ప్రపంచ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు సాధనంగా ఉపయోగపడుతున్న పీపీపీ విధానాన్ని కోర్టులు, ఉన్నతస్థాయి, పార్లమెంటరీ స్థాయీ సంఘం, నీతి ఆయోగ్, ఎన్ఎంసీ, నిపుణులు సమర్థించారని.. వారి కంటే జగన్ ఎక్కువ మేధావా అని ప్రశ్నించారు. వీరిపై కూడా జగన్ కేసులు పెడతారా అని మంత్రి సత్యకుమార్ నిలదీశారు.

### కొనసాగుతున్న జగన్ రెడ్డి విధ్వంసక మనస్తత్వం

అధికారంలో ఉన్న ఐదేళ్లు రాష్ట్రంలో అన్ని రాజ్యాంగ, పాలన, సంక్షేమ, ఆర్థిక వ్యవస్థలను విధ్వంసానికి గురిచేసి రాష్ట్రాన్ని అధఃపాతాళానికి దిగజార్చిన మాజీ ముఖ్యమంత్రి తన వినాశకర వైఖరిని ఏ మాత్రం విడవకుండా ప్రతిపక్షంలో ఉండి కూడా అదే ధోరణిని కొనసాగిస్తున్నారన్నారు. ఆయన ఈ మనస్తత్వం రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు పెను ప్రమాదకరమనే విషయాన్ని ప్రజలు, ముఖ్యంగా యువత గుర్తించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. పీపీపీ విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణకు ఎంపికైన వారిని అధికారంలోనికి వచ్చాక జైలుకు పంపిస్తానంటూ బెదిరించడం కుట్రపూరిత చర్య అని, ఆయా కళాశాలల నిర్మాణాలకు ఎవరూ ముందుకురాకుండా చూడడం జగన్ దురుద్దేశమని, ఆయన కుట్ర నెరవేరదని, పీపీపీ విధానం దివ్యంగా ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టంచేశారు

### అసత్య ప్రచారం

పీపీపీ విధానంలో ముందుకుసాగే ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉన్నచోట ప్రస్తుతం నడుస్తున్న అనుబంధ ప్రభుత్వ ఆసుపత్రులు ఎల్లప్పుడూ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడుస్తాయని మంత్రి స్పష్టం చేశారు. సదరు ఆసుపత్రుల సిబ్బంది జీతాలను ప్రభుత్వం చెల్లించడం తప్పు ఎలా అవుతుందని మంత్రి ప్రశ్నించారు. అవినీతిలో పుట్టిపెరిగిన వారు అదే భ్రాంతితో జీవితాంతం ఉంటారని మంత్రి ఎద్దేవా చేశారు. ఈ విషయంలో జైలు పక్షి జగన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదన్నారు.

### జగన్ మరల జైలుకు పోవడం తథ్యం

నాడు తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని వేలాది కోట్లు దోచుకుని విస్తృత వ్యాపార సామ్రాజ్య అధినేతగా అనతికాలంలోనే ఎదిగి, ఆ పాపఫలంగా పలు సీబీఐ కేసుల్లో 16నెలలపాటు కారాగారవాసాన్ని అనుభవించిన మాజీ ముఖ్యమంత్రి త్వరలో మళ్లీ జైలుకు తథ్యమని.. ఈ తరుణంలో ఆయన ఇతరులను జైలుకు పంపిస్తాననడం జగన్ భయంతో కూడిన మానసిక స్థితిని వెల్లడిస్తోందని మంత్రి అన్నారు. జగన్ ఆలోచన ప్రకారం దేశ వ్యాప్తంగా ఇప్పటివరకు పీపీపీ విధానంలో వేలాది కిలోమీటర్ల జాతీయ రహదారులను, పదుల సంఖ్యలో విమానాశ్రయాలను, నౌకాశ్రయాలను నిర్మించిన వారిని జైలుపాలు చేయాల్సి ఉంటుందన్నారు. ఇది సబబా అని మంత్రి ప్రశ్నించారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు వందలాది డయాగ్నస్టిక్ పరికరాలను ప్రభుత్వాసుపత్రుల్లో పీపీపీ పద్ధతుల్లో నియమించారని, అది తప్పు అని కూటమి ప్రభుత్వం భావించలేదు కనుకనే వారెవ్వరినీ ఇబ్బందులకు గురిచేయలేదని మంత్రి తెలిపారు.

### అరబిందోకు అప్పనంగా కట్టబెట్టలేదా?

రాష్ట్ర వ్యాప్తంగా 108, 104 సేవలను పీపీపీ విధానంలో అరబిందోకు ఎటువంటి పారదర్శకత లేకుండా జగన్ కట్టబెట్టలేదా అని మంత్రి ప్రశ్నించారు. పేదలకు లభిస్తున్న ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్యసేవ) సేవలను పీపీపీ పద్ధతిలో అందుతున్నాయా.. లేవా? ఇవన్నీ తప్పు కానప్పుడు... పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు నిర్మిస్తే తప్పు ఎలా అవుతుందో జగన్ చెప్పాలని మంత్రి సత్యకుమార్ ప్రశ్నించారు.

పీపీపీ విధానంపై దుష్ప్రచారం చేస్తున్న జగన్ రెడ్డికి మంత్రి సత్యకుమార్ యాదవ్ కొన్ని ప్రశ్నలు సంధించి, సమాధానాలు కోరారు.

1. నాలుగు సంవత్సరాల్లో 2,545 ఎంబీబీఎస్ ప్రవేశాలు కల్పిస్తామన్న జగన్ ఎందుకు పూర్తిగా విఫలమయ్యారు
2. చిత్త శుద్ధి ఉంటే జగన్ పాలనలో నాలుగు సంవత్సరాల్లో మొత్తం ఆమోదిత ఖర్చు రూ.8,480 కోట్లలో కేవలం రూ.1,550 కోట్లు మాత్రమే ఖర్చుచేస్తే సకాలంలో కాలేజీలు నడుస్తాయా?
3. అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల పల్లవి ఎత్తుకున్న మీరు ఇతర కళాశాలలను విస్మరించి పులివెందుల కోసం 80% నిధులు ఎందుకు వెచ్చించారు?
4. పులివెందుల కళాశాలకు రూ.391 కోట్లు మీరు వెచ్చించినా ఎందుకు ప్రవేశాలు జరగలేదు?
5. అంత ఖర్చుచేసినా పులివెందుల కళాశాల పరిస్థితి ఆ విధంగా ఉంటే కేవలం రూ.28 కోట్ల నుంచి రూ.48 కోట్లు మాత్రమే ఖర్చుచేసిన మార్కాపురం, మదనపల్లె, ఆదోని కళాశాలల్లో ప్రవేశాలు ఎలా సాధ్యం?
6. మిగిలిన కళాశాలలు పునాదులు, అత్తెసరు నిర్మాణాలతో ఆగిపోలేదా?
7. పార్వతీపురం వైద్య కళాశాల కోసం మీ ప్రభుత్వం భూసేకరణను కూడా ఎందుకు చేయలేదు?
8. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో వార్షిక ఫీజులను రూ.12 లక్షలు (బీ కేటగిరి), రూ.20 లక్షలు (సీ కేటగిరి)గా నిర్ధారించిన మీరు నేడు పీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణ అనడం సబబా?
9. సంవత్సరానికి కేవలం వెయ్యి కోట్ల రూపాయల చొప్పున వెచ్చిస్తే మొత్తం 17 కళాశాలలు విద్యార్థులకు అందుబాటులోనికి వచ్చేవి అంటున్న మీరు మీ పాలన ఐదేళ్లలో ఆ పనిని ఎందుకు చేయలేదు?

# రాష్ట్రమంతటా 'ప్రాజెక్ట్ మార్పు'

- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఆదేశం
- ఏలూరు జిల్లాలో 'ప్రాజెక్టు మార్పు' అమలుపై కలెక్టర్ వెట్రిసెల్వి ప్రెజెంటేషన్
- వినూత్న ఆలోచనతో నాటుసారా తయారీదారుల్లో మార్పు తెచ్చారని ముఖ్యమంత్రి అభినందనలు

అమరావతి (చైతన్యరథం): ప్రాజెక్టు మార్పు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సు రెండో రోజు గురువారం ఏలూరు జిల్లాలో చేపట్టిన 'ప్రాజెక్టు మార్పు' కార్యక్రమం అమలుపై జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ప్రజెంటేషన్ ఇచ్చారు. నాటుసారా తయారీదారుల జీవితాల్లో మార్పు తెచ్చేలా ప్రాజెక్ట్ మార్పు అమలు చేసినట్టు వెల్లడించారు. ప్రాజెక్టు మార్పు ద్వారా 140 నాటుసారా తయారీ గ్రామాల్లో స్పష్టమైన మార్పు కన్పించిందని వివరించారు. నాటుసారా తయారీ కుటుంబాల ఆదాయం పెరిగేలా మైక్రో ఎంట్రప్రెన్యూర్స్‌గా మారుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మార్పు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ప్రాజెక్టు మార్పు అనే ఓ వినూత్న ఆలోచన ద్వారా నాటు సారా తయారీ దారుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని ప్రశంసించారు. కేవలం అరెస్టులు, కేసులతో వారి జీవితాల్లో మార్పు తీసుకురాలేం... ఇలాంటి కార్యక్రమాల ద్వారానే వారిలో మార్పు తీసుకురావచ్చని నిరూపించారు. ఎక్సైజ్ శాఖ కూడా దీనిపై వర్క్ అవుట్ చేయాలి. స్ఫూర్తిని ఇచ్చేలా ఇలాంటి వినూత్న కార్యక్రమాలను అనుసరించండి. కేవలం నిధులతోనే అన్ని ఫలితాలను సాధించలేం. డ్రగ్స్ నియంత్రణపై కూడా దృష్టి పెట్టాలి. డ్రగ్స్ తీసుకునే వ్యక్తులను కూడా మార్చేలా ఉపాధి కల్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## విద్యాశాఖలో వినూత్న పథకాలను

# కలెక్టర్లే సమర్థంగా నడిపించాలి

- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు
- అల్లూరి జిల్లాలో 'నిర్మాణ్' కార్యక్రమంపై కలెక్టర్ దినేష్ కుమార్ ప్రెజెంటేషన్

అమరావతి (చైతన్యరథం): విద్యాశాఖ వినూత్నంగా ప్రారంభించిన మంచి పథకాలను జిల్లా కలెక్టర్లే సమర్థంగా ముందుకు నడిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సు రెండో రోజు గురువారం అల్లూరి జిల్లాలో.. సూపర్ 50 ఇన్స్పిరేషన్ ఇంజిన్ ఆఫ్ నిర్మాణ్.. పేరుతో అమలు చేసిన కార్యక్రమంపై ఆ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పదో తరగతి విద్యార్థులకు మెంటరింగ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా కలెక్టర్ కార్యాచరణ రూపొందించారు. ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు టీచింగ్ ఎట్ రైట్ లెవల్ అనే విధానంతో నిర్మాణ్‌కు రూపకల్పన చేశారు. తెలుగు, ఇంగ్లీష్, లెక్కలు సహా అన్ని సబ్జెక్టుల్లో ఇప్పటి వరకు 90 వేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విద్యాశాఖ లాంఛ్ చేసిన ఈ తరహా బెస్ట్ ప్రాక్టీసెస్‌ను జిల్లా కలెక్టర్లే డ్రైవ్ చేయాలన్నారు. టెక్నాలజీ ద్వారా ఇన్నోవేటివ్ ఐడియాలతో ప్రజలకు ప్రయోజనం కలిగించాలి. విద్యాశాఖలో మంచి ట్రాన్స్‌ఫర్మేషన్ జరగాలి. విద్యార్థులు రాష్ట్రానికి దేశానికి, యావత్ ప్రపంచానికి భవిష్యత్ ఆస్తులు. కుప్పంలో విలువల బడి అనే కాన్సెప్టును కూడా ప్రారంభించారు. విద్యార్థులకు విలువలు నేర్పడంతో పాటు క్రీడలు కూడా నేర్పిస్తున్నారు. నాలెడ్జితో పాటు విద్యార్థులకు విలువలు కూడా చాలా ముఖ్యం. కలెక్టర్లు మరింత మెరుగైన పద్ధతులతో ఈ తరహా కొత్త విధానాలు అమలు చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# ప్రజారోగ్య సవాళ్లపై దృష్టిపెట్టండి



- సంతానోత్పత్తి రేటు తగ్గుదలను పరిష్కరించాలి
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి అంశంపై ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ప్రెజెంటేషన్

అమరావతి (చైతన్యరథం): జనాభా నిర్వహణకు మించిన ప్రజారోగ్య సవాళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార కల్తీ నేడు అతిపెద్ద సమస్యగా మారిందన్నారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తగ్గుదలను పరిష్కరించడంతో పాటు మొత్తం ఆరోగ్య సంరక్షణ విధానాలను మెరుగుపరచాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సు రెండొరోజు గురువారం జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి అంశంపై రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ జనాభా నిర్వహణకు మించిన ప్రజారోగ్య సవాళ్లపై దృష్టి సారించాలన్నారు. ఫ్యాటీ లివర్ అతిపెద్ద ఆరోగ్య సమస్యగా మారిందన్నారు. పౌల్ట్రీలో వ్యాక్సిన్లు, గ్రోత్ ప్రమోటర్ల వాడకం మొత్తం ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తోందన్నారు. మొత్తం ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పక్షులకు ఇచ్చే గ్రోత్ ప్రమోటర్లను తగ్గించడంపై పశుసంవర్ధక శాఖతో కలిసి పనిచేయాలని ఆదేశించారు, కల్తీ లేని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆహారం అవసరాన్ని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు.

అంతకు ముందు సదస్సులో స్వర్ణాంధ్ర 2047-పది సూత్రాల్లో ఒకటైన జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి అంశంపై సౌరభ్ గౌర్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. జనాభా నియంత్రణ నుంచి జనాభా స్థిరత్వం వైపు గణనీయమైన విధాన మార్పును ఈ ప్రజెంటేషన్ సూచించింది. దేశం కంటే వేగంగా ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధుల జనాభా పెరుగుతోందన్నారు ఆంధ్రప్రదేశ్‌లో సగటు వయస్సు 32.5 సంవత్సరాలు ఉంటే జాతీయ సగటు 28.4 సంవత్సరాలుగా ఉంది. రాష్ట్ర మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) 1.5కి తగ్గింది. జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల దారిలోనే ఆంధ్రప్రదేశ్ సాగుతోంది. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు ఒకప్పుడు చాంపియన్‌గా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ప్రస్తుత జనాభా సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన విధాన ప్రాధాన్యతల్లో మార్పు గురించి ప్రత్యేకంగా చెబుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు ఎదుర్కొంటున్న 'పెరుగుతున్న పని చేయని వయస్సు జనాభా' సమస్యనే మనం ఇప్పుడు ఎదుర్కొంటున్నాం. టీఎఫ్ఆర్ తగ్గుదలను అడ్డుకుని, భవిష్యత్ జనాభా పతనాన్ని నివారించడానికి ఫ్రాన్స్, హంగేరీల్లో అమలు చేసిన విధానాల మాదిరిగా "రెండవ బిడ్డ తర్వాత" ప్రోత్సాహక సూత్రాన్ని సూచించారు. రిప్రొడక్టివ్ మెడిసిన్‌లో సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఫెర్టిలిటీ కాలేజీల స్థాపన ప్రణాళికల గురించి వివరించారు. ప్రభుత్వ రంగంలో తొలిసారిగా అమలయ్యే ఈ కార్యక్రమం నిపుణులకు అత్యాధునిక శిక్షణ ఇస్తుంది. ఫెర్టిలిటీ సవాళ్లను ఎదుర్కొంటున్న దంపతులకు రాష్ట్ర మద్దతుతో ఐవీఎఫ్ చికిత్స అందిస్తుంది, స్థిరమైన జనాభా పెరుగుదలకు కీలకమైన అడ్డంకిని పరిష్కరిస్తుంది.

జనాభా నిర్వహణకు ఐదు వ్యూహాత్మక అంశాలతో కూడిన సమగ్ర విధానాన్ని సౌరభ్ గౌర్ వివరించారు

సపోర్టివ్ ఫెర్టిలిటీ ఎకో సిస్టమ్.. సంచార చికిత్స విధానం ద్వారా వ్యాధుల నివారణ, ఆరోగ్య సంరక్షణ.. 6వ తరగతి నుంచి ప్రారంభమయ్యే స్కిల్ పాస్‌పోర్ట్ సిస్టమ్ ద్వారా జీవితకాల నైపుణ్యాలు పెంపొందించడం.. సురక్షిత రవాణా, తప్పనిసరి క్రెచ్‌ల ద్వారా మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.. మండల స్థాయిలో ఎల్డర్లీ క్లబ్‌ల ఏర్పాటు.. అంశాల గురించి తెలిపారు.

ప్రస్తుతం 31శాతం ఉన్న మహిళా శ్రామిక శక్తిని పురుషులతో సమానంగా 59 శాతానికి చేర్చాల్సిన అవసరాన్ని వివరించారు. దీనివల్ల రాష్ట్ర జీఎస్‌డీపీ 15% పెరుగుతుందన్నారు. ప్రసవ సమయంలో మహిళల మరణాల రేటును ప్రస్తుత 30 నుంచి ప్రపంచ ఉత్తమ ప్రమాణాలకు (5 కంటే తక్కువ, నార్వే, పోలాండ్, బెలారస్‌తో సమానం) తగ్గించడం, శిశు మరణాల రేటును 17 నుంచి 2 కంటే తక్కువకు (సింగపూర్, ఐస్‌లాండ్‌తో సమానం) తగ్గించడం అనే ప్రతిష్టాత్మక లక్ష్యాల గురించి వివరించారు. జిల్లా స్కిల్ హబ్‌లు, డిజిటల్ లైబ్రరీలు, ఏరియా హాస్పిటల్స్, మెడికల్ కాలేజీల్లో ప్రత్యేక విభాగాలతో వృద్ధుల సంరక్షణ కేంద్రాల ఏర్పాటు, దివ్యాంగుల కోసం పునరావాస కేంద్రాలు, ఆత్మహత్య నివారణ ఫ్రేమ్‌వర్క్‌తో సహా అనేక సంస్థాగత కార్యక్రమాలను ప్రకటించారు. సమగ్ర పొగాకు నియంత్రణ కార్యక్రమం కూడా ప్రారంభిస్తామని తెలిపారు.

జనాభా స్థిరత్వం కోసం అమలు చేయాల్సిన నిర్దిష్ట చర్యలకు సంబంధించిన ప్రణాళికలపై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. మండల స్థాయిలో మాతా,శిశు మరణాలు, టీఎఫ్ఆర్‌పై కలెక్టర్లు నెలవారీ సమీక్షలు నిర్వహించాలి, అధిక డ్రాపౌట్ రేట్లు, తక్కువ మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం ఉన్న "జనాభా హాట్‌స్పాట్‌లు" గుర్తించాలి. సంజీవని ప్లాట్‌ఫారమ్ కింద 100% లెక్కింపు, ట్రాకింగ్‌ను నిర్ధారించాలి. స్కిల్ పాస్‌పోర్ట్ డేటా ద్వారా యువత ప్లేస్‌మెంట్‌ను పర్యవేక్షించాలి. గర్భిణులు, పిల్లల కోసం పోషకాహార సప్లిమెంట్లు, ప్రసూతి-శిశు హక్కుల 100% సంతృప్తిని నిర్ధారించాలని కలెక్టర్లకు సౌరభ్ గౌర్ సూచించారు.

# 'ఛాంపియన్ ఫార్మర్' భేష్

- నెల్లూరు కలెక్టర్ హిమాన్ను శుక్లాకు సీఎం చంద్రబాబు అభినందనలు
- పథకంపై హిమాన్ను శుక్లా ప్రెజెంటేషన్
- వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు సాధించేలా అమలు చేస్తున్నామని వివరణ

అమరావతి (చైతన్యరథం): మానవ వనరులను సద్వినియోగం చేసుకునేలా ఛాంపియన్ ఫార్మర్ అనే వినూత్న ప్రయోగం బాగుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సు రెండో రోజు గురువారం నెల్లూరు జిల్లాలో చేపట్టిన ఛాంపియన్ రైతు పేరిట అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమంపై అమలుపై జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా ప్రజెంటేషన్ ఇచ్చారు. వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని వివరించిన వివరించారు. ప్రతీ గ్రామంలోనూ ఓ ఛాంపియన్ ఫార్మర్‌ను ఎంపిక చేసి మిగతా వారికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. యాంత్రీకరణ పెంచటం, ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించటం, పంటల విలువ జోడింపు లాంటి ప్రక్రియలు చేపట్టామన్నారు. కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు పండించేలా చూస్తున్నామని వివరించారు. ప్రకృతి సేద్యం, యాంత్రీకరణను ప్రోత్సహించేలా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...ఛాంపియన్ ఫార్మర్ అనే ఇనిషియేటివ్ బాగుందన్నారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షా శుకాకు అభినందనలు తెలిపారు. శాఖలన్నీ ఇంటిగ్రేట్ చేసి రైతులకు ప్రయోజనకరంగా మార్చవచ్చునేది నిరూపించారు. మానవ వనరులను సద్వినియోగం చేసుకునేలా ఛాంపియన్ ఫార్మర్ అనే వినూత్న ప్రయోగం బాగుంది.

అమరావతిలోనే ఉండమని హిమాన్నును కోరాను... కానీ ఓ జిల్లాలో తనదైన ప్రభావం చూపిస్తానంటూ కలెక్టరుగా వెళ్లారు... చక్కగా పని చేస్తున్నారు. రైతు సేవా కేంద్రం, స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ల ద్వారా రైతులకు ప్రయోజనం కల్పించే ఇలాంటి విధానాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు అవగాహన కల్పించాలి. ఛాంపియన్ ఫార్మర్ల ద్వారా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడమో లేదా ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దడమో చేయండి. సీజనల్ పంటలతో పాటు హార్టికల్చర్ పంటలకు ఈ విధానాలను విస్తరించండి.

రైతన్నా మీ కోసం కార్యక్రమం కూడా ఇటీవల రైతుల కోసం పెట్టాం. అంతిమంగా రైతులకు ప్రయోజనం దక్కాలి. వ్యవసాయ యాంత్రీకరణ క్లస్టర్‌తో పాటు రైతులకు అందుబాటులో ఉండేలా చూడండి. రైతులకు వ్యయం తగ్గాలి, అత్యధిక ఆదాయం అందాలని సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

# పప్పుదినుసుల కొనుగోలుకు కేంద్రం ఆమోదం

- రైతులకు గిట్టుబాటు ధర భరోసా
- కందులు, పెసలు, మినుముల కొనుగోలు చేస్తాం
- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం
- రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు కృషికి ఫలితం




అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర రైతులకు మేలు చేసేలా కీలక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం.. పప్పుదినుసుల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పప్పు దినుసుల రైతులకు గిట్టుబాటు ధర లభించనుండగా, వారి ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగుపడ్డాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిరంతర కృషి, కేంద్ర ప్రభుత్వంతో చేసిన సమన్వయ ప్రయత్నాల ఫలితంగా ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి పప్పుదినుసుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఈ మేరకు మంత్రి అచ్చెన్నాయుడుకి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లేఖ రాశారు. ప్రైస్ సపోర్ట్ స్కీమ్ (పీఎస్ఎస్) కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) వద్ద 1,16,690 మెట్రిక్ టన్నుల కందులు, 903 మెట్రిక్ టన్నుల పెసలు, 28,440 మెట్రిక్ టన్నుల మినుములు కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు ఆ లేఖలో తెలిపారు. ఈ నిర్ణయం పూర్తిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేసిన నిరంతర ప్రయత్నాల వల్లే సాధ్యమైందని కేంద్ర మంత్రి ప్రశంసించారు. దీని ద్వారా రాష్ట్రంలోని కందులు, పెసలు, మినుములు పండించే రైతులకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు, తక్కువ ధరలకు పంటలను విక్రయించాల్సిన పరిస్థితి తప్పుతుందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర భరోసా కల్పించేందుకు, అవసరమైనప్పుడు మార్కెట్‌లో జోక్యం చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల ఖరీఫ్ 2025-26 సీజన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతులకు గణనీయమైన మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**త్వరితగతిన కొనుగోలు: మంత్రి అచ్చెన్నాయుడు**

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పప్పు రైతులకు గిట్టుబాటు ధర లభించనుండగా, వారి ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగుపడ్డాయని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పప్పుదినుసుల కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన చేపట్టి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు

# మంత్రిని కలిసిన రోబోటిక్స్ సంస్థ ప్రతినిధి

## రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి



అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ కార్యాలయంలో గురువారం పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని భైరవ్ రోబోటిక్స్ సంస్థ ఎండీ రామకృష్ణ కొమ్మూరి మర్యాదపూర్వ కంగా కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిం చారు. చెన్నైకి చెందిన భైరవ్ రోబోటిక్స్ సంస్థ భారత్‌లో తొలిసాయుధ చతుర్భుజి "శ్వాన (SHVANA)"ను ఆవిష్కరించింది. రోబోటిక్స్, ఆటోమేషన్ రంగంలో తాజా ఆవిష్కరణలు, భవిష్యత్ ప్రణాళికలపై మంత్రికి ఆ సంస్థ ప్రతినిధులు వివరించారు. పరిశ్రమల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల సృష్టిలో రోబోటిక్స్ రంగం కీలక పాత్ర పోషించనుందన్న మంత్రి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేం దుకు ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం తరపున పూర్తి స్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ నేడు దేశంలో పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆవిర్భవించిందన్నారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం చర్యలు

- స్త్రీశక్తి, తల్లికి వందనంతో మేలు
- క్షేత్రస్థాయిలో ప్రతిఇంటికి వెళ్లి వివరించాలి
- మండలి విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు
- మండల స్థాయి క్యాడర్‌కు శిక్షణ ప్రారంభం



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మండల స్థాయి క్యాడర్ 5వ బ్యాచ్ శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ విప్, టీడీపీ మానవ వనరుల విభా గం చైర్మన్ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ శిక్షణ తరగతుల ద్వారా పార్టీ భావజాలం, సిద్ధాంతాలను కూలంకషంగా అర్థం చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ఈ శిక్షణ తరగతులు అత్యంత ఉత్సా హంగా సాగాయి. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తల్లికి వందనం', 'స్త్రీ శక్తి' పథకాలపై ప్రభుత్వ విప్ చిరంజీవిరావు ప్రత్యేకంగా శిక్షణ అందించారు. క్యాడర్‌కు సీడాప్ చైర్మన్ జి.దీపక్‌రెడ్డి, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి వివిధ అంశాలపై శిక్షణ అందించారు. అనంత రం వారికి ప్రభుత్వ విప్ వేపాడ జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవిరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకాన్ని తీసు కువచ్చిందని, దీని ద్వారా కలిగే ప్రయోజనాలను క్షేత్రస్థాయిలోని ప్రతి ఇంటికి వివరించాలని క్యాడర్‌కు సూచించారు. అలాగే, మహిళల ఆర్థిక సాధికారత, భద్రతే లక్ష్యంగా 'స్త్రీ శక్తి' పథకాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. మహిళా సాధికారత ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఈ దిశగా చంద్రబాబు ప్రభు త్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపుని చ్చారు. ఈ శిక్షణలో రాష్ట్రంలోని వివిధ మండలాల నుంచి మండ ల పార్టీ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వీరాభిమానికి నందమూరి కుటుంబం అశ్రునివాళి



తిరుపతి (చైతన్యరథం): నందమూరి తారక రామారావు వీరాభిమాని ఎన్టీఆర్ రాజు అకాల మరణం తెలుగు దేశం పార్టీకి, నందమూరి కుటుంబానికి తీరని లోటని నందమూరి రామకృష్ణ, నందమూరి మోహనకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం తిరుపతిలో ఎన్టీఆర్ రాజు పార్థివ దేహానికి నందమూరి కుటుంబం తరఫున నివాళులు అర్పించారు. రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం ఎన్టీఆర్ రాజు అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నందమూరి వీరాభిమానిగా ఎన్టీఆర్ రాజు ఎనలేని సేవలందించారన్నారు. రెండు సార్లు టీటీడీ బోర్డు మెంబర్‌గా ఎన్టీఆర్ రాజు భక్తులకు విస్తృత సేవలందించారని గుర్తు చేశారు. టీటీడీ అభివృద్ధికి అనేక సూచనలిచ్చినట్లు వారు తెలిపారు. ఆయన మృతి యావత్ నందమూరి అభిమానులకు తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతుడ్ని ప్రార్థించారు.

# దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్‌కు సాధికారత

- నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ఉచిత ఆన్ లైన్ శిక్షణ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్‌కి సాధికారత కల్పించటం, నైపుణ్యం పెంపునకు, ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. 21 సెంచరీ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సహకారంతో దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్‌కి ఆన్‌లైన్ ఎంపవర్‌మెంట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి డా.స్వామి వెలగపూడి సచివాలయంలో గురువారం జూమ్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా. స్వామి మాట్లాడుతూ....రాష్ట్రంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్‌కి నైపుణ్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోటీ పరీక్షలకు అవసరమైన సబ్జెక్టు బోధనతో పాటు డిజిటల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరీర్ గైడెన్స్, మెంటార్ షిప్‌పై శిక్షణ అందిస్తారని తెలిపారు. ఈ శిక్షణ వారిలో నైపుణ్యాన్ని పెంపొందించి ఉపాధి, ఉద్యోగావకాశాలకు బాటలు వేసేందుకు దోహదపడుతుందన్నారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు 7 వరాలు ప్రకటించారన్నారు. దివ్యాంగుల కోసం కలెక్టరేట్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో లిఫ్టులు ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. దివ్యాంగులకు త్వరలో ఉచితంగా త్రీవీలర్స్ పంపణీ చేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు రూ. 6 వేలు పింఛన్ ఇస్తున్నామన్నారు. ట్రాన్స్ జెండర్స్‌కి ఫించన్లతో పాటు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్ సమాజంలో ఎవరికీ తక్కువ కాదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు అందిపుచ్చుకుని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని మంత్రి డా. స్వామి పిలుపునిచ్చారు. ఈ శిక్షణను ఉచితంగా అందిస్తున్న 21 సెంచరీ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులను మంత్రి డా. స్వామి అభినందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, వయవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రెటరీ సూర్య కుమారి, డైరెక్టర్ రవి ప్రకాశ్ రెడ్డి, 21 సెంచరీ సాఫ్ట్వేర్ సొల్యూషన్ డైరెక్టర్ కె. ధరణి, సత్య కుమార్, శివాజీ, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో పీపీపీకి 'జై' కొట్టిన వైసీపీ ఎంపీ..

# గల్లీలో ఫేక్ సంతకాలతో జగన్నాటకం!

- పేదలకు కార్పొరేట్ వైద్యసేవలకు అడ్డుపడుతున్న జగన్
- 50 శాతం ప్రభుత్వ సీట్లు ప్రైవేటీకరించింది ఆయనే
- నేడు ఫేక్ సంతకాలతో గవర్నర్‌ను కలుస్తున్నారు
- పేద పిల్లలకు.. మెడికల్ విద్య వద్దా.. అదే మీ ఉద్దేశమా
- నాడు అనుకూలంగా గురుమూర్తి సంతకం చేయలేదా?
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదికల్లో మీ బాగోతం
- మెడికల్ కాలేజీల అభివృద్ధికి పీపీపీని సమర్థించారు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్




మంగళగిరి(చైతన్యరథం): ఢిల్లీలో పీపీపీకి అనుకూలంగా సంతకాలు పెట్టి.. గల్లీలో ఫేక్ సంతకాల హడావిడి చేయడం జగన్నాటకం కాదా? ప్రజల్ని మోసం చేయడం కాదా జగన్? అని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రశ్నించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సంబంధించి పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో నూతన మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం త్వరితగతిన ముందుకు తీసుకెళుతోందని తెలిపారు. అయితే ఏ మంచి కార్యక్రమం జరిగినా జగన్ నేతృత్వంలోని రాక్షస మూక అడ్డుపడుతూనే ఉంటుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎలాంటి మంచి జరగకూడదు, ప్రజలకు ఏ లబ్ధి చేకూరకూడదు, మన బిడ్డల భవిష్యత్ బాగుండకూడదన్నదే జగన్ ధ్యేయమని ధ్వజమెత్తారు. ప్రజలు బాధపడుతుంటే ఆయన ముసిముసి నవ్వులు నవ్వుతారు..అందుకే ప్రజలే 'సైకో' అనే బిరుదు ఇచ్చారని వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీల విషయంలో దొంగ సంతకాలు పోగేసుకుని ఏదో ఘోరం జరిగిపోతోందని, ప్రజలు పెద్దఎత్తున తిరుగుబాటు చేస్తున్నారంటూ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది మంచి విధానం కాదంటూ.. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని దొంగ సంతకాలు తయారుచేసుకుని గవర్నర్ వద్దకు వెళ్లడం సిగ్గుచేటని విమర్శించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా గవర్నర్‌ను కలవడం ద్వంద్వ వైఖరేనని అన్నారు. ఢిల్లీలో ఒక మాట, గల్లీలో ఇంకో మాట ఇదే జగన్ నాటకం అని ఎద్దేవా చేశారు.

### వైసీపీ ఎంపీ సంతకం చేయలేదా?

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌కు సంబంధించిన 157వ నివేదిక (9-02-2024)ని ప్రస్తావిస్తూ ఆ కమిటీలో చైర్మన్ భువనేశ్వర్ కలితతోపాటు రాజ్యసభ నుంచి 9 మంది, లోక్‌సభ నుంచి పలువురు సభ్యులున్నారని తెలిపారు. లోక్‌సభ నుంచి తిరుపతి వైసీపీ ఎంపీ మద్దెల గురుమూర్తి కూడా సభ్యుడిగా ఉండి సంతకం చేశారని గుర్తు చేశారు. ఆయన జగన్మోహన్‌రెడ్డికి వ్యక్తిగత వైద్యుడు.. ఆయన ఇంట్లో మనిషి అని పేర్కొన్నారు. గురుమూర్తి సభ్యుడిగా ఉన్న ఆ కమిటీ ఇచ్చిన నివేదికలో దేశంలో ఎంబీబీఎస్ సీట్లు చాలా తక్కువగా ఉన్నాయని, నీట్ పరీక్ష రాసే వారి సంఖ్య మాత్రం భారీగా పెరిగిందని.. సీట్ల సంఖ్య పెంచాలని స్పష్టంగా పేర్కొన్నారని చెప్పారు. 2023-24లో సుమారు 1,07,658 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే, నీట్ పరీక్ష హాజరైన వారు 20.38 లక్షల మందికి పైగా ఉన్నారని ప్రస్తావిస్తూ.. లక్ష సీట్లకు 20 లక్షల మంది పోటీ పడుతున్నారని గ్రాఫ్‌లతో వివరించిందన్నారు. పీజీ సీట్లు 68 వేలు అందుబాటులో ఉంటే.. పరీక్ష రాసే వారి సంఖ్య దాదాపు 2,08,898మంది ఉంది.. దాదాపు మూడు రెట్లు అధికంగా ఉంది.. పీజీ సీట్లు పెంచాలని ఆనాడు నివేదికలో కోరారని తెలిపారు.

### ఆధారాలతో బయటపెట్టాం..సమాధానం చెప్పు

ఇదే నివేదికలో మెడికల్ ఎడ్యుకేషన్ రంగంలో ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్‌ను ప్రోత్సహించాలని, వారికి అదనంగా ఇన్సెంటివ్స్ ఇచ్చి ప్రోత్సహించాలని వారు నాడు ప్రతిపాదించారని తెలిపారు. పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్‌నే ఉత్తమ మోడల్‌గా పేర్కొంటూ రికమెండేషన్ 12లో స్పష్టంగా సూచించిన విషయాన్ని గుర్తుచేశారు.జగన్‌కు అత్యంత సన్నిహితుడైన ఆయన వ్యక్తిగత వైద్యుడే ఢిల్లీలో పీపీపీకి అనుకూలంగా సంతకం పెట్టారని గుర్తు చేశారు. అలాంటప్పుడు ఇప్పుడు గవర్నర్ వద్దకు వెళ్లి పీపీపీకి వ్యతిరేకంగా మాట్లాడడం ఏంటి అని ప్రశ్నించారు. పేదవాడికి మెరుగైన వైద్యం దక్కకూడదనేదే జగన్ ఉద్దేశమా? పేద కుటుంబాల పిల్లలు మెడిసిన్ చదవకూడదా? మెడికల్ కాలేజీలు త్వరగా పూర్తి కాకూడదా? అని నిలదీశారు. జగన్‌కు దోచుకోవడమే ఇష్టమని,గతంలో మెడికల్ కాలేజీల నిర్మాణం పేరుతో రూ.8,500 కోట్ల దోపిడీకి స్కెచ్ వేశారని ఆరోపించారు. ఈరోజు ఆ దోపిడీకి అడ్డు పడటంతోనే ఆయనకు కడుపుమంట అని వ్యాఖ్యానించారు. ఈరోజు రాష్ట్రానికి 220 కొత్త మెడికల్ సీట్లు వస్తున్నాయంటే జగన్‌కు కడుపుమంట అని, పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుతాయంటే ఆయనకు బాధగా ఉందని విమర్శించారు. ఆనాడు ఢిల్లీలో పీపీపీకి జై కొట్టి, ఈరోజు గవర్నర్ వద్దకు నకిలీ సంతకాలతో వెళ్లడం సిగ్గుచేటని అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టాం..దీనికి జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### 167, 170 నివేదికల్లో ఏకగ్రీవంగా సిఫార్సు చేశారు


పార్లమెంటు స్టాండింగ్ కమిటీ నివేదిక 167లో, 2025 డిసెంబరు 11లో చాలా స్పష్టంగా పీపీపీ మోడల్‌ను సమర్థించారని గుర్తుచేశారు..దానిద్వారానే మెడికల్ కాలేజీ అభివృద్ధి జరగాలని చెప్పారు. పేజీ 29లో అనుకూలంగా, మరో నివేదిక 170, 2025 డిసెంబరు 11లో స్పష్టం చెప్పారు. నివేదికల్లో కూడా పీపీపీ మోడల్‌నే ఉత్తమ మోడల్‌గా జాతీయ స్థాయిలో 11 రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా సిఫార్సు చేశాయని తెలిపారు. వివిధ పార్టీలకు చెందిన చైర్మన్లు, ఎంపీలు అందరూ కలిసి మెడికల్ కాలేజీల అభివృద్ధికి పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అవసరమని స్పష్టం చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ మెడికల్ కమిషన్, నీతి ఆయోగ్, గౌరవ హైకోర్టు కూడా పీపీపీ విధానాన్ని సమర్థించాయని గుర్తు చేశారు. హైకోర్టుకు వెళ్లినా జగన్ వాదనను కోర్టు తిరస్కరించి పిటిషన్‌ను డిస్మిస్ చేసిందని తెలిపారు. పార్లమెంట్ స్థాయి కమిటీలు, దేశవ్యాప్తంగా అన్ని పార్టీలు పేద ప్రజలకు మెరుగైన వైద్యం, పేద విద్యార్థులకు అధిక సీట్లు కల్పించాలంటూ పీపీపీకి మద్దతు ఇస్తుంటే, ఒక్క జగన్ మాత్రమే దీనికి వ్యతిరేకంగా నిలబడుతున్నారని మండిపడ్డారు.

### పీపీపీకి ప్రత్యేక సెల్.. స్టాండింగ్ కమిటీనే చెప్పింది

కేంద్ర ఆరోగ్యశాఖలో పీపీపీ మోడల్‌లో కాలేజీల అభివృద్ధి చేయడానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారని స్టాండింగ్ కమిటీ చెప్పింది. ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి ఇందుకు అన్ని రాష్ట్రాలతో సమన్వయం చేస్తామని చెప్పింది. ఇందుకు అన్ని రాష్ట్రాలకు లేఖలు రాశారు. పీపీపీ విధానానికి నిధులను కేంద్ర పథకాలను ఉపయోగించుకోవాలని సూచించింది. ప్రతి రాష్ట్రం లో పీపీపీలో వైద్య కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక విభాగాలు తెరవాలని సూచించిందని గుర్తుచేశారు. అయితే రాక్షస ముఠా నాయకుడు జగన్ దీనికి అడ్డు తగులుతున్నాడని ధ్వజమెత్తారు.

### నాడు పీపీపీ మోడల్ అనుసరించలేదా?

108,104 అంబులెన్స్‌లను పీపీపీ విధానంలో నడపలేదా? అరబిందోకు అప్పగించలేదా? నాడు అందులో కుంభకోణాన్ని బయటపెట్టింది మేమే కదా? మరి దీనికి ఏం సమాధానం చెబుతావు. పార్లమెంటు స్టాండింగ్ కమిటీలో పీపీపీకి అనుకూలంగా సంతకం చేసి నేడు దొంగ నాటకాలు ఎందుకు? నీ ఐదేళ్ల పాలనలో ఎన్ని మెడికల్ కాలేజీలను పూర్తి చేశావు.. కనీసం 16 శాతం కూడా పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. మీ పార్టీ ఎంపీ పీపీపీ మోడల్‌కు అనుకూలంగా సంతకం చేశాడా.. లేదా? జవాబు చెప్పాలని ప్రశ్నించారు. పబ్లిక్ డొమైనా వాస్తవాలు ఉంటే చంద్రబాబు చేస్తున్న మహా యజ్ఞానికి ఒక రాక్షసుడిలా జగన్‌రెడ్డి ఏ విధంగా అడ్డుపడుతున్నాడో ప్రజలు గమనించాలని సూచించారు. మీ బండారాన్ని బయటపెట్టాం..జగన్‌రెడ్డి , పేటీఎం డాగ్‌లు దీనికి జవాబు చెప్పాలని హితవుపలికారు. పేదవాడికి మంచి జరిగే కార్యక్రమాలు, పేద పిల్లలకు మెడికల్ విద్యను అందుబాటులోకి తెచ్చే యజ్ఞం ఆగదని స్పష్టం చేశారు.



REPORT NO. 157

PARLIAMENT OF INDIA
RAJYA SABHA

DEPARTMENT-RELATED PARLIAMENTARY STANDING COMMITTEE ON HEALTH AND FAMILY WELFARE


ONE HUNDRED FIFTY SEVENTH REPORT

ON

QUALITY OF MEDICAL EDUCATION IN INDIA

(Presented to the Rajya Sabha on 9th February, 2024)
(Laid on the Table of Lok Sabha on 9th February, 2024)

Rajya Sabha Secretariat, New Delhi
February, 2024/Magha, 1945 (Saka)




expanding this initiative, the Government can create more opportunities for aspiring medical students.

2.5 The Committeefurther recommends that it is essential to make optimal use of the existing infrastructure. Ensuring that all available resources and facilities are utilized efficiently can help accommodate a larger number of students without compromising the quality of education. Additionally, streamlining the admission process by implementing a standardized national entrance examination can improve fairness and transparency in seat allocation.

2.6 Encouraging private investment in medical education is another avenue to explore. Providing incentives and regulatory support to private institutions willing to establish medical colleges can not only increase seat availability but also introduce healthy competition and innovation in medical education. The Committeealso recommends the Ministry leverage technology for distance learning and organise virtual classrooms that can be a supplementary solution to address the shortage of seats, allowing a more significant number of students to access medical education without overburdening physical infrastructure.

**Imbalance in Distribution of Medical Colleges**

2.7 The States with larger populations should have more medical colleges as it aligns with the principle of ensuring that healthcare and medical education resources are proportionate to the population's needs. States with higher populations often face increased healthcare demands, and having more medical colleges can help address these needs, providing access to medical care and educational opportunities for a more significant number of residents. Other factors, such as the distribution of healthcare facilities, the prevalence of diseases, and the socio-economic conditions of the population, must also be considered to ensure equitable healthcare access and medical education opportunities for all citizens. (*Refer* Tables A & B at Annexure)



**COMPOSITION OF THE COMMITTEE**
**(2023-24)**

1. **Shri Bhubaneswar Kalita - Chairman**

**RAJYA SABHA**


2. Dr. Anil Agrawal
3. Shri Sanjeev Arora
4. Dr. L. Hanumanthaiah
5. Shri Shambhu Sharan Patel
6. Shri Imran Pratapgarhi
7. Shri B. Parthasaradhi Reddy
8. Shri S. Selvaganabathy
9. Dr. Santanu Sen
10. Shri A. D. Singh

**LOK SABHA**

11. Shrimati Mangal Suresh Angadi
12. Ms. Bhavana Gawali (Patil)
13. Shri MaddilaGurumoorthy
14. Ms. Ramya Haridas
15. Shri K. Navas Kani
16. Dr. Amol Ramsing Kolhe
17. Shri C. Lalrosanga
18. Dr. Sanghmitra Maurya
19. Shri Arjunlal Meena
20. Shrimati Pratima Mondal
21. Dr. Pritam Gopinath Rao Munde
22. Dr. Lorho S. Pfoze
23. Adv. Adoor Prakash
24. Shri Haji Fazlur Rehman
25. Dr. Rajdeep Roy
26. Dr. DNV Senthilkumar S.
27. Dr. Jadon Chandra Sen
28. Shri Anurag Sharma
29. Dr. Mahesh Sharma
30. Dr. Sujay Radhakrishna Vikhepatil
31. Dr. Krishna Pal Singh Yadav

**SECRETARIAT**

| | | |
|---|---|---|
| 1. | Shri Sumant Narain | Joint Secretary |
| 2. | Shri Shashi Bhushan | Director |
| 3. | Dr. Saket Kumar | Deputy Secretary |
| 4. | Smt. Noyaline Vinitha F.C. | Joint Director |
| 5. | Shri Saurav Trivedi | Secretariat Assistant |



- Promote interdisciplinary education to foster collaboration between healthcare professionals, including doctors, nurses, and allied health professionals.

8. **Research and Innovation**:
   - Encourage medical students to engage in research and innovation from an early stage. This can help generate new knowledge and foster critical thinking.

9. **Regulatory Reform**:
   - Streamline and strengthen regulatory bodies to ensure strict adherence to quality standards in medical education.

10. **Use of Technology**:
    - Leverage technology for teaching and learning. Virtual reality, online resources, and telemedicine can enhance educational experience.
    - Design diagnostic protocols to be followed by doctors when treating patients virtually.

11. **Continuous Assessment and Feedback**:
    - Establish mechanisms for constant feedback from students, faculty, and healthcare facilities to identify improvement areas and make necessary adjustments.

12. **Public-Private Partnerships**:
    - Collaborate with private institutions to expand access to quality medical education. Public-private partnerships can help in sharing resources and expertise.

13. **Financial Support**:
    - Offer scholarships and financial incentives to attract the best and brightest students to pursue a medical career. This can help address the shortage of qualified medical professionals.

14. **Accreditation**:

39

# 10 లక్షల బంగారు కుటుంబాలే లక్ష్యం

**మార్చి నాటికి మార్గదర్శులను గుర్తించాలి**

**కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్‌కుమార్**

అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో స్వర్ణ ఆంధ్ర 2047 - పది సూత్రాలు"పై సమగ్ర చర్చలో భాగంగా నోడల్ సెక్రటరీ, రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్‌కుమార్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. పది సూత్రాలలో పీ4, నైపుణ్యాభివృద్ధి/ఉపాధి, జనాభా నిర్వహణ / మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ-టెక్నాలజీ, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, ఇంధన వ్యయ తగ్గింపు, ఉత్పత్తి పరిపూర్ణత, స్వచ్ఛ ఆంధ్ర, డీప్‌టెక్ వంటి అంశాలు ఉన్నాయి. ఈ పది సూత్రా ల అమలు ద్వారా 2047 నాటికి 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ, 55 లక్షల తలసరి ఆదాయం, జీరో పావర్టీ, 100% అక్షరాస్యత, 85 సంవత్సరాల ఆయుర్దాయం కలిగిన స్వర్ణ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ఉగాది నాడు ప్రారంభించబడిన పీ4 పథకం కింద బంగారు కుంటుంబాలు, మార్గదర్శిలను గుర్తించేందుకు మార్చి, జూలైలో ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహించి 21 లక్షల కుటుంబాలను షార్టు లిస్టు చేసి అందులో 10 లక్షల బంగారు కుటుంబాలకు లక్ష మంది మార్గదర్శులను గుర్తించడం జరిగింది. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎఫ్‌బీఎంఎస్)లో 1.02 కోట్ల కుటుంబాల వివరాలు నమోదు కాగా, 1.40 లక్షల కుటుంబాలకు ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. డిసెంబర్ 2025 నాటికి 72% డేటా శాచురేషన్ సాధించగా, మార్చి 2026 నాటికి 90% లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. వచ్చే ఏడాది జనవరి నుంచి మార్చి మధ్య కాలంలో దాదాపు 10 లక్షల బంగారు కుటుంబాలు టైఅప్ అయ్యే విధంగా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ లక్ష్య సాధనలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు కీలక భూమిక పోషించాలని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. .

# జోగి సోదరులకు కోర్టులో చుక్కెదురు

**- నకిలీ మద్యం కేసులో బెయిల్ పిటిషన్లు డిస్మిస్**

విజయవాడ (చైతన్యరథం): నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్‌కు ఊరట లభించలేదు. అద్దేపల్లి బ్రదర్స్, జోగి బ్రదర్స్ బెయిల్ పిటిషన్లను ఎక్సైజ్ కోర్టు గురువారం తోసిపుచ్చింది. ఈ కేసులో మరో ఏడుగురు నిందితులకు మాత్రం కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

నకిలీ మద్యం కేసులో అరెస్టయిన వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి శ్రీరాములు, అద్దేపల్లి జనార్దన్ రావు (ఏ 1)తోపాటు ఆయన సోదరుడు అద్దేపల్లి జగన్మోహన్ రావు (ఏ 2), ఈ కేసులో ప్రమేయం ఉన్న నిందితులు నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. బెయిల్ కోసం వీరు ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై గురువారం విచారణ జరిపిన కోర్టు ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఈ నలుగురికి తప్పించి.. మిగిలిన ఏడుగురికి బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జగన్ ప్రభుత్వ హయాంలో ఈ నకిలీ మద్యం కేసులో అద్దేపల్లి బ్రదర్స్‌కు జోగి బ్రదర్స్ అండగా ఉండి ప్రోత్సహించినట్లు కోర్టుకు ప్రభుత్వం తరపు న్యాయవాది ఇప్పటికే ఆధారాలను అందజేశారు.

ఈ నేపథ్యంలో ఎక్సైజ్ కోర్టు ఈ నలుగురి బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నలుగురికి గురువారంతో రిమాండ్ ముగియనుంది. దాంతో వర్చువల్‌గా న్యాయమూర్తి ముందు పోలీసులు వీరిని హాజరుపరిచారు. డిసెంబర్ 31వ తేదీ వరకు వారి రిమాండ్‌ను పొడిగిస్తూ.. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు.

# రైతుల ఆదాయం పెంపే లక్ష్యం

**- అగ్రిటెక్‌తో కార్యాచరణ ప్రణాళిక**

**- స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్**

అమరావతి(చైతన్యరథం): పది సూత్రాలు" ఒకటైన ఫార్మర్-అగ్రిటెక్ అంశంపై వ్యవసాయ శాఖ ఎక్స్ అఫిషియో స్పెషల్ సీఎస్ బి.రాజశేఖర్ ప్రజంటేషన్ ఇచ్చారు. వ్యవసాయ రంగాన్ని సాంకేతికతతో అను సంధానించి రైతుల ఆదాయం పెంచడం, వ్యయాన్ని తగ్గించడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చ డమే లక్ష్యంగా అగ్రిటెక్ వ్యూహరచనను రాష్ట్రంలో అమలు చేయ డం జరుగుతుందన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా, ఏఐ, ఐవోటీ, డ్రోన్లు, ఆటోమేషన్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉప యోగించి రైతులు ఖర్చు తగ్గించి సమర్థవంతమైన పంట నిర్వహణ సాధించేందుకు ప్రోత్సహించబడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 872 కిసాన్ డ్రోన్లు, 108 నామో డ్రోన్లు, 147 ప్రైవేట్ డ్రోన్లు వ్యవసాయ అవసరాల కోసం వినియోగంలో ఉన్నాయ న్నారు. దీనివల్ల తక్కువ ఖర్చుతో ఉత్పాదకత పెరగడంతో పాటు, వ్యవసాయ పనుల్లో ఆధునీకీకరణకు కూడా పెద్ద ఊతం లభిస్తుం దన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల రైతులను 2026 మార్చి నాటికి అగ్రిటెక్ ప్లాట్‌ఫామ్‌కు అనుసంధానం చేయడం, ఏఐ ఆధారిత పంట సూచనలు అందించడం, రైతులకు డ్రోన్ సేవలు, ఐవోటీ పరికరాలు, రియల్‌టైమ్ మానిటరింగ్, అదనంగా చాంపియన్ ఫార్మర్ ఇనిషియేటివ్ కింద ప్రతి జిల్లాలో ఆదర్శ రైతు లను తీర్చిదిద్దడం లక్ష్యంగా ఉంది. ఇప్పటివరకు 0.5 లక్ష మంది రైతులు అగ్రిటెక్ యాప్‌లో నమోదు చేసుకున్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఏఐ ఆధారిత సలహా వ్యవస్థలు ప్రారంభమయ్యాయి. పంటల ఆరోగ్యం, నేల తేమ, మరియు వాతావరణ పరిస్థితుల ఆధారంగా పంటల కోసం తక్షణ సూచనలు ఇవ్వడం మొదలైంది. అలాగే Champion Farmer Initiative ద్వారా 1,000 మంది రైతులు ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు అనుసరించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు మార్కెట్ మార్పు లు, వాతావరణ ప్రభావాలు, ఎరువుల వినియోగాన్ని సమర్థంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. ఈ కార్యక్రమాలు ఏపీ వ్యవసాయ రంగాన్ని సాంకేతికత ఆధారిత, లాభదాయక, స్థిరమైన అగ్రి-ఎకానమీగా తీర్చిదిద్దే దిశగా దృఢమైన అడుగులు వేయిస్తుందని తెలిపారు.

# స్థలం ఇప్పిస్తామంటూ హెూంగార్డు మోసం





**- వైసీపీ నేత బంధువునంటూ బెదిరింపులు**

**- నకిలీ రిజిస్ట్రేషన్లతో వీఆర్వో భూ కబ్జా**

**- ప్రజావినతుల్లో బాధితులు ఫిర్యాదు**

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో ఏపీ నాటక రంగ కార్పొరేషన్ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అర్జీలు స్వీకరించా రు. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన షేక్ అల్లాబక్షు తన సమస్యను వివరిస్తూ మార్కాపురం పట్టణానికి చెందిన హెూంగార్డు శ్రీనివాసరెడ్డి తనకు స్థలం ఇప్పిస్తాను అని చెప్పి రూ.20 వేలు తీసుకున్నాడు. స్థలం ఇప్పించకుండా మాయమాటలు చెబుతూ తిరు గుతున్నాడు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి తమ బంధువు అని చెప్పి బెదిరింపులకు పాల్పడుతున్నాడు. డబ్బులు ఇవ్వమని అడిగితే నేను నీకు రూ.20 లక్షలు ఇచ్చాను. కోర్టులో కేసు వేస్తాను అని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### వీఆర్వో భూకబ్జా..విక్రయం

శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం తెప్పలవాలస గ్రామానికి చెందిన సత్యనారాయణమూర్తి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో రైతు భరోసా కేంద్రం కోసం స్థలం ఇవ్వమని వీఆర్వో మల్లేశ్వరరావు అడుగుగా ఇవ్వమని చెప్పాను. స్థలం ఇవ్వనందుకు కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు. తన భూమిపై నకిలీ రిజిస్ట్రేషన్లు చేయించి 15-04-2023న రామసామి అనే రౌడీకి అక్రమంగా విక్రయించాడు. అనంతరం సదరు వ్యక్తులు తమ ఇంటి తాళాలు పగలగొట్టి, సామాన్లు ధ్వంసం చేసి కొబ్బరి చెట్లు, బావిని నాశనం చేశారు. ఈ ఘటనలపై జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదులు ఇచ్చినా ఇప్పటివరకు న్యాయం జరగలేదు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేవు. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### హౌస్ హెూల్డింగ్ మ్యాప్‌లో తప్పులు

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గుండుబోయినపాలెం గ్రామానికి చెందిన నరేంద్ర గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన రేషన్ కార్డులో తన మామయ్య చింతాడు జేజీబాబు, అత్త చింతాడు నాగపద్మాలతి పేర్లు అక్రమంగా చేర్చబడ్డాయి. సదరు మామయ్య ప్రభుత్వ ఉద్యోగి కావడంతో అర్హులైన తన కుటుంబ సభ్యులకు రావాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిచి పోయాయి. అన్నదమ్ముల రేషన్ కార్డులు వేర్వేరుగా ఉన్నప్పటికీ హౌస్ హెూల్డింగ్ మ్యాప్‌లో అందరినీ ఒకటిగా చూపించడం వల్ల ఈ సమస్య తలెత్తింది. రేషన్ కార్డు నుంచి చింతాడు జేజీబాబు, చింతాడు నాగపద్మాలతి పేర్లను వెంటనే తొలగించి అర్హులైన తమ కు ప్రభుత్వ పథకాలు అందేలా న్యాయం చేయాలని కోరారు.

### ఇతరుల పేరుపైకి భూమి

బాపట్ల జిల్లా యద్దనపూడికి చెందిన నాగేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ పేరుపై ఉన్న భూమిని ఆన్‌లైన్ రికార్డుల్లో ఇతరుల పేర్లపై చూపిస్తున్నందున గత రెండు విడతలుగా తమకు అన్నదాత సుఖీభవ రావడం లేదు. ఈ విషయమై ఆధార్ సీడింగ్ కార్యాలయాన్ని సంప్రదించగా సరైన సమాధానం ఇవ్వడం లేదు. తహసీల్దార్ కార్యాలయం చుట్టు తిరిగి న న్యాయం జరగడం లేదు. సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# పేదల ఆరోగ్య ప్రదాత సీఎం చంద్రబాబు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే అదితి గజపతిరాజు




విజయనగరం, (చైతన్యరథం): నియోజకవర్గానికి చెందిన 13 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాబడిన రూ. 9,62,293/-ల విలువగల చెక్కులను ఈరోజు శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు చేతుల మీదుగా పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ఆర్థికసహాయం అందించిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుకు ధన్యవాదాలు తెలిపారు. జొన్నవలస లంక హరిణికి రూ. 25,560లు, తాళ్లపూడి సురేష్‌కు రూ. 62,038/- బుడ్డేపు పైడిరాజుకు రూ. 50,000, వల్లిపెల్లి అప్పలనాయుడుకు రూ. 90,277/- బడుకొండ హారికకు రూ. 1,28,663లు, దాములూరు దివ్యవాణికి రూ. 59,995, కరణం సూర్యనారాయణ, రూ. 1,49,298, కనకందత్ శబరీష్ బాబుకు 60,000లు, తనికెళ్ళ కళ్యాణికి రూ. 1,20,583లు, వేచలపు నాగ భూషణాదికి రూ. 24,446లు, ఎర్నాగుల సూర్యసంతోష్‌కు రూ. 32,255లు, కోరాడ రోహిత్ కుమార్‌కు రూ. 74,348, జీర్ల పైడిరాజుకు రూ. 84,830ల చెక్కులు అందజేశారు.



కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు జయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు హృదయపూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడి జన్మదిన వేడుకలు

పాలకొండ, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి ఆధ్వర్యంలో పాలకొండ లో మండల కన్వీనర్ గండి రామినాయుడు కేంద్ర పౌర విమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు చేశారు. అనంతరం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు మజ్జి జయశంకర్, గండి రవితేజ, నీటి సంఘం అధ్యక్షులు చెబోదుల. లక్ష్మీనారాయణ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్న ఎన్టీఆర్ వీరాభిమాని" ఎన్టీఆర్ రాజు" పాడేమోసిన ఎన్టీఆర్ కుమారులు

## ఎన్టీఆర్ రాజు కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామన్న నందమూరి రామకృష్ణ, మోహనకృష్ణ

తిరుపతి, (చైతన్యరథం): ఎన్టీఆర్ కుటుంబానికి వెన్నంటి ఉన్న వారిని ఎప్పటికీ మరువరు అని నందమూరి కుటుంబ అసభ్యులు మరోసారి నిరూపించారు. ఎన్టీఆర్ అభిమాని "ఎన్టీఆర్ రాజు" అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాజు లాంటి వ్యక్తి దూరం కావడం తీరని లోటు అన్నారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా 1962 సంవత్సరంలో అసోసియేషన్ను స్థాపించారు. అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాల్లో ఉన్న ఎన్టీఆర్ అభిమానులను సంఘటితం చేశారు. జిల్లాల వారీగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ కమిటీలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. వ్యవస్థాపక ఎన్టీఆర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్న శ్రీపతి రాజేశ్వర రావుతో కలిసి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి అన్నగారి పేరుతో సేవా కార్యక్రమాలను ఎన్టీఆర్ రాజు ఆ రోజుల్లోనే ప్రారంభించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగు సినీ రంగంలో రాముడిగా రావణుడిగా భీముడిగా, భీష్ముడిగా, కలియుగ వైకుంఠ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పాత్రల్లో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న అన్నను ఎన్టీఆర్ రాజు అంతకు మించి ఆరాధించారు. అప్పటి నుంచి ఆ కుటుంబానికి ఎన్టీఆర్ కుటుంబంతో విడదీయలేని ఆత్మీయ సంబంధం ఏర్పడింది. రాజును భుజం తట్టి యోగక్షేమాలు తెలుసుకున్నటువంటి ఘటనలు



కోకొల్లలు. అన్నగారి ఆశయాలు నెరవేర్చే ప్రయాణంలో అనేకానేక ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్‌గా ఎన్టీఆర్ రాజు కొనసాగారు. 1983 శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో అన్నగారు ఆయనకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించినప్పటికీ, జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం కోసం తాను పనిచేస్తానని ఎమ్మెల్యే సీటును సున్నితంగా తిరస్కరించారు. అంతటి గొప్ప మహోన్నత మనస్తత్వం కలిగినటువంటి ఎన్టీఆర్ రాజును అన్నగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యునిగా తిరుమల నుంచి మొట్టమొదటి వ్యక్తిగా ఆయనను రెండు దఫాలు కొనసాగించారు. అన్నగారు ఆత్మీయంగా ఇచ్చినటువంటి అవకాశాన్ని ఎన్టీఆర్ రాజు టీటీడీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశారు. గతంలో ఎన్నడూ లేనన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆయన హయంలో రూపొందించారు. తిరుమలలో ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన పథకం అన్నగారు ప్రారంభించడంలో రాజు సలహాలు సూచనలు ఎంతో కీలకం. ఎన్టీఆర్ మరణం తర్వాత కూడా 1996 నుండి రాజు తెలుగుదేశం పార్టీ క్రియాశీల నాయకునిగా పనిచేస్తూ చంద్రబాబుకు వెన్నంటి ఉన్నారు. అన్నగారు ఉన్నప్పుడు ఏ విధంగా అయితే ఎన్టీఆర్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కొనసాగించారో.. అదేవిధంగా తర్వాత కూడా ఎన్టీఆర్ కుటుంబంతో అంతే సన్నిహిత సంబంధాలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ మనవడు చైతన్య కృష్ణ ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్, సుగుణమ్మ, బొజ్జల బృందమ్మ, పులివర్తి సుధా రెడ్డి, ఎమ్మెల్యే మురళి, చైర్మన్ రవి నాయుడు, చూడ చైర్మన్ కటారి అనురాధ, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ ఎమ్మెల్సీ గౌరవాణి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి చైర్మన్ గీరవాణి చంద్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ కుటుంబం ఆయన్ని తమ కుటుంబ సభ్యుడిగా భావించిందన్నారు. అనంతర కాలంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అఖిలభారత అధ్యక్షులుగా ఆయన పని చేశారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంలోనూ ఆయన ఎన్టీఆర్ సినీ, రాజకీయ సంఘటనలను నేటి తరానికి తెలియజేసేందుకు ఎంతో శ్రమించారు. అటువంటి వ్యక్తి మరణం కుటుంబాన్ని కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం చిత్తూరులో ఎన్టీఆర్ రాజు స్వగ్రామంలో జరిగిన అంతిమయాత్రలో పాల్గొని పార్థివ దేహానికి నివాళి అర్పించారు. పాడె మోసి రుణం తీర్చుకున్నారన్నారు. రాజు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# కోటి సంతకాల పేరుతో జగన్ హై డ్రామాలు

అమరావతి డిసెంబర్ 18, కోటి సంతకాల పేరుతో జగన్ హైడ్రామాలు ఆడుతున్నాడని, మెడికల్ కాలేజీల విషయంలో తమ ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు చేయడంతో దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోటి సంతకాల హడావుడి జగన్ ఆడుతున్న నాటకమని ప్రజల్ని మోసం చేయటమే కదా? అని విమర్శించారు పేదలకు వైద్య విద్యను ప్రభుత్వం దగ్గర చేస్తుందని పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలపై వాస్తవాలు పేదలు తెలుసుకొని వైసిపి నాయకులు విమర్శించడం సిగ్గుచేటు అన్నారు పీపీపీ మెడికల్ కాలేజీ లపై జరుగుతున్న అసత్య ప్రచారం సిగ్గుచేటు అన్నారు సంక్షేమమే చంద్రబాబుగారి ధ్యేయమని చంద్రబాబునాయుడు ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో (పీపీపీ) మెడికల్ కాలేజీలను నిర్మించి, పేద విద్యార్థులకూ వైద్య విద్యలో అవకాశాలు పెంచే దిశలో చర్యలు చేపట్టారని ఆయన తెలిపారు పీపీపీ విధానంలో అదనంగా 220 సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు పెరుగుతాయని ఇందులో 110 మెడికల్ సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటాలో పెరుగుతాయని రెండేళ్లలోనే కాలేజీ నిర్మాణాలు పూర్తి అయి 1750 సీట్లు మన విద్యార్థులు పొందుతారని ఆయన తెలిపారు జగన్ చేసిన పద్ధతిలో అయితే కాలేజీల నిర్మాణాలు పూర్తవడానికి 15 ఏళ్లు పడుతుందని. పీపీపీ ఆసుపత్రులలో ఆధునిక వైద్య పరికరాలతో మెరుగైన వైద్యం పేదలకు దక్కుతుందని పేదలకు మంచి వైద్యం కల్పించడమే చంద్రబాబుగారి సంకల్పమని ఆయన తెలిపారు జగన్ ది మొసలి కన్నీరు మాత్రమే పీపీపీ విధానంలో ప్రభుత్వమే వైద్య కళాశాలలు, ఆసుపత్రుల యాజమాన్యాన్ని కొనసాగిస్తుందని, ప్రైవేట్ భాగస్వామి కేవలం మౌలిక సదుపాయాలు, నిర్వహణలో సహాయం కల్పిస్తుందని ముఖ్యంగా, 50 శాతం సీట్లు ప్రభుత్వ కోటాలోనే ఉంటాయని, దీని ద్వారా ప్రజలకు వైద్య విద్య అందుబాటులో ఉంటుందని పీపీపీ విధానంలో సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన తెలిపారు ప్రైవేట్ రంగ నిపుణుల సహకారంతో వేగవంతమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిని సాధిస్తుందని పీపీపీ ఆసుపత్రుల్లో 70 శాతం పడకలు ఎన్టీఆర్ వైద్య సేవ, ఆయుష్మాన్ భారత్ పథకాల లబ్దిదారుల కోసం కేటాయించబడతాయని. దీని ద్వారా మెరుగైన ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూ ఎస్ విద్యార్థులకు రిజర్వేషన్ విధానాలు యథాతథంగా కొనసాగుతాయని. కన్వీనర్ కోటా ద్వారా జరిగే ప్రవేశాలు కూడా ప్రభుత్వ కళాశాలల్లో మాదిరిగానే జరుగుతాయని ఆయన తెలిపారు కన్వీనర్ కోటా సీట్లకు ఫీజును ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ పరిమితం చేసిందని. ప్రైవేట్ భాగస్వాములు ఈ ఫీజు నిర్మాణాన్ని మార్చలేరని ఆయన తెలిపారు. విద్యానాణిత పెరుగుతుందని ఆయన తెలిపారు అని పీపీపీ వైద్య కళాశాలు డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి అనుబంధంగా ఉంటాయని, ఎన్ ఎం సీ పాఠ్య క్రమం మరియు ప్రమాణాలకు అనుసరిస్తాయని ఆయన తెలిపారు ఇతర రాష్ట్రాలకు పోలిస్తే కూటమి ప్రగొట్టవుతారాన్ని హైబ్రిడ్ విధానంలో స్థానిక అవసరాలకు అనుగుణంగా రూపొందించిందని ఆయన తెలిపారు.

# డిజిటల్ ఇండియాపై దృష్టి సారించాలి

## విద్యార్థులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపు



గుడివాడ, (చైతన్యరథం): ఎవరి కర్తవ్యాన్ని వారు నిర్వర్తిస్తే మన దేశం మరింత ముందుకు వెళ్తుందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఇప్పటికే గణనీయమైన అభివ ృద్ధిని సాధించిందని చెప్పారు. కృష్ణా జిల్లా గుడివాడలోని ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. "ప్రపంచంలో అత్యంత వేగంగా అభివ ృద్ధి చెందుతున్న దేశం భారత్ అని ఐఎంఎఫ్ నివేదిక ఇచ్చింది. అమెరికాలోని ప్రముఖ వైద్యుల్లో సగం మంది భారతీయులే. ఇంట గెలిచాం.. కాబట్టే రచ్చ గెలుస్తున్నాం. సవాళ్లను గుర్తించి ముందుకెళ్లాలి. సంపద, సంక్షేమం అందరికీ అందాలి. 18 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు.. వారిని ఆదుకోవాలి. ఆర్థికంగా, సామాజికంగా, దౌత్యపరంగా దేశం నూతన శకాన్ని ఆవిష్కరిస్తోంది. 9 ఏళ్ల క్రితం 15 శాతానికే పరిమితైన డిజిటల్ వినియోగం.. నేడు 'డిజిటల్ ఇండియా' కార్యక్రమంతో 48 శాతానికి చేరింది. విద్యార్థులు దీనిపై మరింత దృష్టి పెట్టాలి" అని వెంకయ్యనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయుడు చుక్కా బాపయ్య

నిజాంపట్నం, (చైతన్యరథం): విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న ఎంపీయూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుక్కా బాపయ్యకు ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం లభించింది. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఆధ్వర్యంలో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నాట్స్ చైర్మన్ పెన్నమనేని ప్రశాంత్ బాపయ్యను సన్మానించి.. జ్ఞాపిక, మెరిట్ సర్టిఫికెట్ ఇచ్చారు. 24 సంవత్సరాలుగా విద్యార్థుల ఉన్నతికి ఆయన చేసిన సేవలను పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపోర్టులో విదేశీ అధికారులు

విశాఖపట్టణం, (చైతన్యరథం): అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ గురువారం విశాఖపట్నం పోర్టును సందర్శించారు. పోర్టు అథారిటీ డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే, ఐఆర్ ఎస్, పోర్టు విభాగాధిపతులు, సీనియర్ అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పోర్టులో కల్పిస్తున్న ఆధునిక మౌలిక వసతులు, సముద్ర వాణిజ్యంలో విశాఖ పోర్టు పోషిస్తున్న కీలక పాత్ర వంటి అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సరకు నిర్వహణ సామర్థ్యం, పోర్టులో కొనసాగుతున్న ఆధునికీకరణ, యాంత్రీకరణ పనులు, పోర్టు కార్యనిర్వహణ సామర్థ్యాలను మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే స్టోరేజ్ సదుపాయాల అభివ ృద్ధి వంటి అంశాలను ఆమెకు పోర్టు అథారిటీ అధికారులు వివరించారు. పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహించి, కర్బన ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతో చేపట్టిన సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు వంటి గ్రీన్ పోర్టు కార్యక్రమాలను వివరించారు. పోర్టు ప్రాంగణంలో పారిశ్రామిక అవసరాల కోసం వినియోగిస్తున్న నీటి శుద్ధి కేంద్రం (ఎస్ టీపీ), నీటి పునర్వినియోగ వ్యవస్థ అంశాలను కాన్సుల్ జనరలు వివరించారు.





కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకలు ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో కూటమి ఎంపీల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందరరేగా ఎంపీలు కేంద్రమంత్రికి బర్త్ విషెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు శ్రీకృష?దేవరాయలు, వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, సీఎం రమేశ్, మాగుంట శ్రీనివాసులురెడ్డి, బైరెడ్డి శబరి, శ్రీభరత్, కేశినేని చిన్ని, హరీశ్, అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

# పీపీపీ విధానంపై జగన్‌రెడ్డి అబద్ధపు ప్రచారాలు

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్



విజయవాడ, (చైతన్యరథం): జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ వ్యాపార అనుకూల విధానాలు అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు "బిజినెస్ రెఫార్మర్స్ ఆఫ్ ది ఇయర్" అవార్డు ఇస్తున్నట్లు ఎకనామిక్స్ టైమ్స్ ప్రకటించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పని రాక్షసుడని, ముఖ్యమంత్రిగా ఉండగా రాష్ట్రం అభివృద్ధి చెందాలని, పెట్టుబడులు రావాలి అని, సంక్షేమ పథకాలు అమలు చేయాలనే తపనతో పనిచేస్తారని అన్నారు. అటువంటి నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. జగన్ రెడ్డి పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటు వారికి కూటమి ప్రభుత్వం తాకట్టు పెడుతుందని నిరాధారణ ఆరోపణలు చేస్తూ, కోటి సంతకాల కార్యక్రమం చేసి, వాటిని ఈరోజు గవర్నర్‌ను కలిసి అందజేసే కార్యక్రమం చేపట్టారని, దురదృష్టం ఏమిటంటే జగన్ రెడ్డికి పీపీపీ విధానం అంటే తెలియకపోవడం విచారకరమన్నారు. ప్రస్తుతం హైవే రోడ్డులు వేయడం కూడా దేశవ్యాప్తంగా పిపిపి విధానంలో జరుగుతున్న సంగతి జగన్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలని హితవుపలికారు. పీపీపీ విధానంతో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేయడం మన దేశంలో సుమారు ఆరు రాష్ట్రాల్లో జరుగుతుందన్నారు. అవి కూడా తెలియకుండా మెడికల్ కాలేజీలపై బురదజల్లే ప్రయత్నం జగన్ రెడ్డి చేస్తున్నాడని విమర్శించారు. పీపీపీ అంటే ప్రైవేటు, పబ్లిక్, ప్రభుత్వం భాగస్వామ్యంలో జరిగే అభివృద్ధి కార్యక్రమం అని, ఇది పూర్తిగా ప్రభుత్వం ఆధీనంలోనే జరుగుతుందని వివరించారు. మెడికల్ కాలేజీల్లో పేద వర్గాల వారికి ఉచిత వైద్యం అందించే విధానం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎలా జరుగుతుందో అదే విధంగా ఉచితంగా అమలు జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు మెడికల్ సీట్లు పొందే విధానం ప్రభుత్వ నిర్ణయించిన (మెరిట్ ప్రాతిపదిన) విధానంగానే అమలు జరుగుతుందన్నారు. ప్రైవేటు భాగస్వామ్యంలో కళాశాలలు, ఆసుపత్రులు త్వరగా అభివృద్ధి చెందుతాయని, ఈ పీపీపీ విధానానికి చంద్రబాబు నాయుడు అంగీకారం తెలిపారని అన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 17 మెడికల్ కళాశాలలకు శంకుస్థాపన చేసి, ఒక్క కళాశాల కూడా పూర్తి చేయకుండా, పునాదుల్లో ఆగిపోయిన విషయం ప్రజలు గమనించారన్నారు. కళాశాలల అభివృద్ధి కోసం పెట్టవలసిన సొమ్మును అనవసర కార్యక్రమాలకు వెచ్చించి దుర్వినియోగం చేశాడన్నారు. ఇటువంటి అసమర్ధ నాయకుడిని భారత దేశంలోనే ఎక్కడా చూడలేదన్నారు. ఇది గమనించిన ప్రజలు 175 సీట్లలో కేవలం 11 సీట్లకు పడేసి చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను కూడా ప్రజల్లో చెడు అభిప్రాయం కలగ చేయడానికి జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడన్నారు. ప్రభుత్వానికి సంబంధం లేని భవానీపురంలో జరిగిన చిన్న సంఘటనలకు కూడా విపరీతంగా స్పందిస్తూ, జగన్ రెడ్డి తన ఉనికిని చాటుకుంటానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడు అన్నారు. ఇటువంటి గుంట నక్క పనులను ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ నమ్మరని,నీ విధ్వంస పాలన పట్ల మళ్లీ నీకు ఓటు వేయడానికి ప్రజలు భయపడుతున్నారన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహకరించమని, లేకుంటే 11 సీట్లు నుండి ఒక సీటుకి పడిపోయే ప్రమాదం ఉందని లుక్కా హెచ్చరించారు.

# ‘డిసెంబర్ 21’ పోలియో డేను విజయవంతం చేద్దాం

## ప్రచార పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర కుమార్ రాజా



గుడివాడ, (చైతన్యరథం): ఈనెల 21వ తేదీన జరిగే పోలియో డేను అందరం కలిసి విజయవంతం చేద్దామని గుడివాడ పామర్రు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాలు ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అవగాహన లేమితో చేసే చిన్న పొరపాట్లు పసి పిల్లల జీవితానికి శాపం కాకూడదని ఎమ్మెల్యేలు అన్నారు. గుడివాడ టీడీపీ కార్యాలయం ప్రజా వేదికలో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో పోలియో డే ప్రచార పోస్టర్లను ఎమ్మెల్యేలు రాము, కుమార్ రాజా ఆవిష్కరించారు. పోలియో డే విజయ వంతానికి చేస్తున్న ఏర్పాట్లను వైద్య అధికారులు ఎమ్మెల్యేలకు వివరించారు.అనంతరం ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాలు మీడియాతో మాట్లాడారు.

గుడివాడ, పామర్రు నియోజకవర్గాల ప్రజలందరూ పోలియో డే సందర్భంగా ఈనెల 21వ తేదీన తమ సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పోలియో బూత్ లలో ఐదేళ్ల లోపు చిన్నారులు అందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని విజ్ఞప్తి చేశారు.

# విజయవాడ రైల్వే మౌలికవసతుల అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

## కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో ఎంపీ కేశినేని శివనాథ్, ఎంపీ పురందేశ్వరి భేటీ





ఢిల్లీ, (చైతన్యరథం): విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదల లక్ష్యంగా ఎంపీ కేశినేని శివనాథ్ అడుగులు వేస్తున్నారు. పార్లమెంట్ హౌస్‌లో గురువారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఆయన కార్యాలయంలో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ భేటీ అయ్యారు. ఎన్టీఆర్ జిల్లాలో రోడ్డు, రైలు సమన్వయంతో కూడిన సమగ్ర రవాణా ప్రణాళికను అమలు చేయాల్సిన అవసరం గురించి వివరించారు. జిల్లాలో పెరుగుతున్నరైల్వే రవాణా రద్దీ సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు ప్రణాళికపై, కొండపల్లి, విజయవాడ రైల్వే ట్రాక్ వెంట నీటి నిల్వ సమస్యల పరిష్కారం పై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో కూలంకుషంగా చర్చించారు. ఈ సందర్భంగా విజయవాడ రైల్వే స్టేషన్‌పై ఉన్న అధిక రద్దీని తగ్గించేందుకు గొల్లపూడి లోని బల్బ్ లైన్ల పరిధిలో శాటిలైట్ / హాల్ట్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఈ ప్రాంతం రైల్వే అవసరాల కోసం భూసేకరణకు అనుకూలంగా ఉందని, ప్రధాన రహదారులు, విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం, అలాగే రాయిఅయి అమరావతి న్యూ రైల్వే లైన్‌కు సమీపంలో ఉండటం వల్ల ఇది భవిష్యత్ రాజధాని అభివృద్ధికి కీలక కేంద్రంగా మారే అవకాశముందని వివరించారు. శాటిలైట్ రైల్వే స్టేషన్ ఏర్పాటుతో అమరావతి న్యూ రైల్వే లైన్, అవుటర్ రింగ్ రోడ్లు వంటి అభివృద్ధి మౌలిక వసతులకు మెరుగైన అనుసంధానం కలగడమే కాకుండా, ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్‌పై ఉన్న రద్దీ గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యం, ప్రయాణికుల అవసరాలు, సరుకు రవాణా లాజిస్టిక్స్‌ను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలతో కలిసి సంయుక్త తనిఖీ నిర్వహించి, ఫీజిబిలిటీ రిపోర్ట్‌తో పాటు వివరమైన ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని ఎంపీ కోరారు. కొండపల్లి పరిశ్రమ ప్రాంతానికి కీలకమైన రైలు మార్గం– ఆధునిక డ్రైనేజ్ వ్యవస్థ అవసరంఅదేవిధంగా, కొండపల్లి రైల్వే స్టేషన్ నుంచి విజయవాడలోని కృష్ణా మిల్క్ యూనియన్ వరకు ఉన్న రైల్వే ట్రాక్ వెంట మురుగు నీరు, వర్షపు నీరు నిల్వ అవుతున్న సమస్యలను కూడా ఎంపీ కేశినేని శివనాథ్ కేంద్ర రైల్వే మంత్రికి వివరించారు. ఈ మార్గంలో నీటి నిల్వ కారణంగా రైల్వే భద్రత, నిర్వహణ సామర్థ్యం దెబ్బతింటోందని, మౌలిక వసతులు పదేపదే నష్టపోతున్నాయని తెలిపారు.వర్షా కాలంలోనే కాకుండా సాధారణ వర్షపాతం సమయంలో కూడా శాస్త్రీయంగా రూపొందించిన డ్రైనేజ్ నెట్‌వర్క్, క్రాస్ డ్రైనేజ్ నిర్మాణాలు, కాలువల అనుసంధానం లేకపోవడం వల్ల ట్రాక్ వెంట నీరు నిల్వ ఉంటోందని తెలిపారు. దీని కారణంగా కొన్ని ప్రాంతాల్లో ఎంబాంక్‌మెంట్ బలహీనపడటం, రైళ్లు నిదానంగా నడవాల్సిన పరిస్థితి ఏర్పడి రైలు రాకపోకల్లో ఆలస్యం జరుగుతోందన్నారు. ఈ నీటి నిల్వల వల్ల స్థానిక నివాసితులు, పరిశ్రమలు, ముఖ్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కొండపల్లి పరిశ్రమ ప్రాంతం నుంచి భారీ స్థాయిలో సరుకు రవాణా జరిగే ఈ రైలు మార్గానికి చాలా కీలకమని పేర్కొంటూ, సమగ్ర నీటి నిర్వహణ, ఆధునిక డ్రైనేజ్ వ్యవస్థను అత్యవసరంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.. సంబంధిత జోనల్, డివిజనల్ రైల్వే అధికారులతో కలిసి సాంకేతిక పరిశీలన చేపట్టి, డ్రైనేజ్ కాలువలు, కల్వర్టులు, అవుట్‌ఫ్లో వ్యవస్థల నెట్‌వర్క్ రూపొందించాలని, అవసరమైన చోట్ల మున్సిపల్ , నీటిపారుదల శాఖలతో సమన్వయం చేసుకోవాలని కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ ని కోరారు. ఈ పనుల అమలుకు తగిన బడ్జెట్ కేటాయింపులు కూడా తక్షణమే చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రతిపాదనలు అమలులోకి వస్తే విజయవాడ నగరంలో రైల్వే రవాణా మరింత సవ్యంగా మారడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, రైల్వే భద్రత, పరిశ్రమలు , స్థానిక ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఎంపీ కేశినేని శివనాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదలనపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో బిజెపి మైలవర్గం నియోజకవర్గ ఇన్చార్జ్ నూతలపాటి బాలకోటేశ్వరరావు, జనసేన మైలవరం ఇన్చార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ)లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో మెరిసిన పెనమలూరు బాలుడు

## అభినందించిన పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్

జాతీయస్థాయి, (చైతన్యరథం): బాడ్మింటన్ క్రీడలో కాంస్య పతకాన్ని పొందిన కానూరు నివాసి పదమూడేళ్ల చిన్నారి సుహాస్ కందేపి కృషి అభినందనీయమని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. పెనమలూరు నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ కానూరు గ్రామ నివాసి కందెపి ప్రవీణ్ తనయుడు సుహాస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదువుకుంటూ, జేబీఎస్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందాడు. అండర్ 13 విభాగంలో యునక్స్ సన్ రైస్ 37వ సబ్ జూనియర్ బాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2025లో పాల్గొని కాంస్య పతకాన్నిగెలుపొందాడని, బాలుడి కృషి అభినందనీయమని, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సుహాస్ పెనమలూరు నియోజకవర్గం కానూరు నివాసి కావడం సంతోషంగా ఉందన్నారు. అద్భుతమైన క్రీడా ప్రదర్శన ద్వారా జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ అదేవిధంగా కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం గుర్తింపు వచ్చేలా కష్టపడ్డారని, సుహాస్ ఆసక్తిని ప్రోత్సహించిన వారి తల్లితండ్రులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అభినందించారు.

# రక్తికట్టని కోటి సంతకాల వైసీపీ హై డ్రామా



## పల్నాడు టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి

పల్నాడు, (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ గారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ జగన్ ఒంటెత్తు పోకడలపై సొంతపార్టీ నేతలే తలలు బాదుకుంటున్నారన్నారు. “ రాజకీయ ఉనికి కోసం వైసీపీ కోటిసంతకాల సేకరణ పేరుతో డ్రామాలు ఆడుతోందన్నారు. జగన్, వైసీపీ నేతలు గొప్పగా చెప్పుకుంటున్న కోటి సంతకాలు ముమ్మాటికీ ఒట్టి సంతకాలే అని అన్నారు. వాటిలో ప్రజలు స్వచ్ఛందంగా పెట్టినవి ఎన్నో.. వైసీపీ శ్రేణులు సృష్టించినవి ఎన్నో త్వరలోనే బయటపడుతుందన్నారు. సంతకాల ప్రతులు ఎప్పుడు తమకు చేరుతాయా అని వీధివ్యాపారులు ఇప్పటికే ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రపంచం మెచ్చిన డెవలప్ మెంట్ మోడల్ ‘పీపీపీ’ గురించి సామాన్యులకు అర్థమైనా.. జగన్‌కు, వైసీపీనేతలకు దాని విశిష్టత, విస్తృత ప్రయోజనాలు తెలియకపోవడం నిజంగా సిగ్గుచేటన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానాన్ని తప్పుపట్టడం తమ అజ్ఞానమో, అవకాశవాద రాజకీయమో వైసీపీనేతలే చెప్పాలని ప్రశ్నించారు. పీపీపీవిధానాన్ని గుడ్డిగా తప్పుపడుతున్న జగన్, వైసీపీనేతలు తమ హాయాంలో చేపట్టిన మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో ప్రైవేట్ భాగస్వమ్యం, ప్రభుత్వేతర వ్యక్తుల ప్రమేయం లేదని చెప్పగలరా అని అన్నారు. పీపీపీని సమర్థిస్తూ, పార్లమెంట్ స్థాయీ సంఘం చేసిన సిఫార్సులపై సొంతపార్టీ ఎంపీలతో నిరసన చేయించే దైర్యం జగన్‌కు ఉందా అని సవాలు విసిరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు

పెనమలూరు, (చైతన్యరథం): నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో పోరంకి జిల్లా పరిషత్ స్కూల్‌లో అదనపు తరగతులకు గదుల నూతన నిర్మాణం కోసం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ 41 లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, విద్యాశాఖమంత్రి లోకేష్ బాబు ఆలోచనల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంపొందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులసంఖ్య పెంచేలా కృషి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధిలో రాజీలేకుండా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# కోవూరులో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి సహకరించండి

## మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని కోరిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



కోవూరు, (చైతన్యరథం: నియోజకవర్గంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా ఉన్న అంశాలపై కోవూరు శాసనసభ్యుడు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అమరావతి సచివాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఇందుకూరుపేటలోని ఎం.కె.ఆర్ హైస్కూల్ ఆవరణలో ఉన్న 5.70 ఎకరాల భూమిలో రూ.400 లక్షల అంచనా వ్యయంతో సమగ్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఈ క్రీడా సముదాయం ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఆధునిక క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వచ్చి, క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా గతంలో మంజూరైనప్పటికీ ఇప్పటివరకు పూర్తి కాకుండా నిలిచిపోయిన విడవలూరులోని ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం, కొడవలూరులోని ఏపీటిడబ్ల్యుఆర్ఐఈఎస్ పాఠశాలలో స్టేడియం, ఆట మైదానాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. పనుల ఆలస్యం వల్ల విద్యార్థులు, యువ క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.

# అన్న క్యాంటీన్లకు పెరుగుతున్న ఆదరణ




అనంతపురం, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రారంభమైన అన్న క్యాంటీన్లు నిత్యం వేలాది మంది కడుపులు నింపుతున్నాయి. ఇప్పటిదాకా ఉమ్మడి జిల్లాలో 23.61 లక్షలు మంది అల్పాహారం చేయగా.. 40 లక్షల మందికి పైగా భోజనం చేయడం విశేషం. రూ.5 అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం కడుపు నిండా పెడుతుండటంతో రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. ఈనేపథ్యంలో మరికొన్ని ప్రాంతాల్లో అన్నక్యాంటీన్ల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. కొత్త వాటిని అందుబాటులోకి తెస్తున్నారు. మరో నాలుగు నియోజకవర్గాల్లో క్యాంటీన్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. స్థలాన్ని సేకరించి నిర్మాణాలు ప్రారంభించారు. రాప్తాడులో వంద శాతం నిర్మాణం పూర్తికాగా త్వరలో ప్రారంభించబోతున్నారు. శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం, ఉరవకొండ, పెనుకొండలో 80 శాతం పనులు పూర్తి అయ్యాయి. వాటిని కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# కర్నూలు జిల్లాలో అశోకుడి శిలాశాసనాలు



కర్నూలు, (చైతన్యరథం): జిల్లాలోని తుగ్గలి మండలం జొన్నగిరి సమీపంలోని నల్లఏనుగుకొండపై మౌర్య సామ్రాజ్య చక్రవర్తి అశోకుడు కాలంనాటి శిలాశాసనాలను పురావస్తు శాఖ అధికారులు గుర్తించారు. క్రీస్తుపూర్వం 3వ శతాబ్దంలో వీటిని ప్రాకృత భాషలో బ్రాహ్మిలిపిలో 9 బండరాళ్లపై వీటిని చెక్కించాడు. వీటిలో ఓ శాశనంలో తల్లిదండ్రులను, పెద్దలను ప్రేమించాలని, ఇతర ప్రాణుల పట్ల దయకలిగి ఉండాలని, సత్యాన్నే పలకాలని, దేశప్రజలందరికీ సూచిస్తూ ఉన్నాయి. ఎంతో ప్రాముఖ్యత. కలిగిన ఈ శాసనాల గురించి చరిత్ర పుస్తకాల్లోనూ వివిధ తరగతుల పాఠ్యాంశాల్లోనూ వీటి ప్రస్తావన ఉంది. ఇటీవలే ఇక్కడకు చేరుకునేందుకు సిమెంటు రోడ్డు వేశారు. అంతే కాకుండా చుట్టూ రక్షణగా ఇనుపకంచెను ఏర్పాటు చేస్తున్నారు.




# ఆనాటి లోకేశుని విజయోత్సవ గీతం

## రాజకీయాలను కీలక మలుపుతిప్పిన యువగళం

### శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

తిరుపతి, (చైతన్యరథం): దుర్మార్గుల చేతిలో నలిగిపోతున్న రాష్ట్రాన్ని కాపాడేందుకు యువనేత మంత్రి లోకేష్ చేపట్టిన యువగళం రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించిందని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. వైనాట్ 175 అన్న వాళ్లకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా జగన్మోహన్ రెడ్డికి 11సీట్లే వచ్చాయంటే దానికి కీలక కారణం యువగళం అని చెప్పక తప్పదన్నారు. అడుగడుగునా ఆటంకం...పోలీసుల నిర్బంధం...దాడులు, దౌర్జన్యాలతో అడుగులు ఆపాలని చేసిన వైసీపీ కుట్రలను కాళ్లకింద తొక్కుకుంటూ యువగళం సాగిన తీరు నేటికీ రాష్ట్ర ప్రజలు మరచిపోలేదన్నారు. 3,132కిలోమీటర్లను కేవలం 226రోజుల్లోనే పాదయాత్ర పూర్తిచేసి నేటికి రెండేళ్లు అయ్యాయంటే నమ్మశక్యంగా లేదు...యువగళం....ప్రజాగళమైంది.....దుర్మార్గుల పాలిట నిప్పుకణమయిందన్నారు. యువనేత మంత్రి లోకేష్ అడుగులో అడుగు కలిపి...రాష్ట్రవ్యాప్తంగా సాగిన పాదయాత్రలో కీలక ఘట్టాలు నేటికీ కళ్లముందు కదులుతున్నట్లే ఉందని ఆయన కంట చమర్చారు.

# గురుకులంలో వసతుల కల్పనకు కృషి

## స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే ధర్మరాజు

భీమడోలు, (చైతన్యరథం): ఏలూరు జిల్లాలోని భీమడోలు మండలం పొలసానిపల్లి అంబేద్కర్ గురుకులాన్ని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు గురువారం సందర్శించారు. ఇటీవల మరమ్మతులకు గురైన గురుకులంలోని తరగతి గదుల పునర్నిర్మాణానికి డిస్ట్రిక్ట్ మైనింగ్ ఫండ్ (డీఎంఎఫ్) నుంచి మంజూరైన రూ.కోటి నిధులతో నిర్మించనున్న భవన నిర్మాణాలకు సంబంధించి స్థల పరిశీలన, ఇతర అంశాలపై ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేగా ఏపీ ఈడబ్ల్యూఐడీసీ డీఈ కోటేశ్వరరావు, అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఇటీవల వీరవాసరంలో నిర్వహించిన స్టేట్, నేషనల్ గేమ్స్కు ఎంపికైన విద్యార్థినులను ఎమ్మెల్యే అభినందించి వారికి మెడల్స్ అందించారు.





# చంద్రబాబుకి అవార్డు రాష్ట్ర ప్రజలకు గర్వకారణం : యార్లగడ్డ

గన్నవరం, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎకనామిక్ టైమ్స్ ప్రతిష్ఠాత్మకమైన బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు ప్రకటించడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ అస్తవ్యస్త పాలనలో అన్ని రంగాలలో వెనుకబడిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తూ ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రపంచ స్థాయి నాయకుడని కొనియాడారు. పారిశ్రామిక అభివృద్ధిలో అట్టడుగు చేరిన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు తన పాలనా దక్షతతో పారిశ్రామికంగా పరుగులు పెట్టిస్తున్నారని ప్రశంసించారు. తన 18 నెలల పాలనలో రాష్ట్రానికి రూ. 10.70 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి అటు పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు ఇటు నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదును అభివృద్ధి చేసిన చంద్రబాబునాయుడు ఇప్పుడు మన రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలబెడతారనటం అతిశయోక్తి కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్రాన్ని ఐటి రంగంలో అగ్ర పధాన నిలబెట్టేందుకు కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ లకు రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేశారు.

# జయహో సీఎం సీబీఎన్ సార్

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు మడకశిర టీడీపీ నేతల శుభాకాంక్షలు



మడకశిర, (చైతన్యరథం): సీఎం చంద్రబాబుకు దేశంలో ప్రముఖ దినపత్రిక ది ఎకనామిక్ టైమ్స్ అందించే అవార్డు ఈసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వరించిన సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ మడకశిర ప్రాంత ప్రజల తరఫున శుభాకాంక్షలు, తెలియజేశారు. గతంలో హైదరాబాద్ టెక్నికల్ హబ్‌గా తీర్చిదిద్దడం, ఇతర రాజకీయ నాయకులకు భిన్నంగా తానే పెట్టుబడులు వేటకు వెళ్లి పరిశ్రమలను సాధించుకు వస్తూ "సీఈఓ చీఫ్ మినిస్టర్ "పిలువబడటం, కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా క్యాబినెట్ సమావేశాలలో వాటిని ఆమోదించడం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని ది ఎకనామిక్ టైమ్స్ చంద్రబాబు గారికి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రకటించడం, ప్రకటించిన అవార్డును మార్చి నెలలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామ చేతుల మీదుగా ఈ అవార్డును ముఖ్యమంత్రి అందుకోవడం హర్షించదగ్గ విషయం, ఈ అవార్డును దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఆర్థిక నిపుణులు న్యాయవేత్తలతో కూడిన అత్యున్నత స్థాయి జూరీ ఎంపిక చేసిందన్నారు, ఆంధ్ర రాష్ట్రంలో వ్యాపారవేత్తలకు సరళీకృతమైన విధానం తీసుకువచ్చి పెట్టుబడులు వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పార్కులను ఏర్పాటు చేసి పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దే విధంగా ముఖ్యమంత్రి రూపు దిద్దుతున్నారు, గతంలో టీడీపీ ప్రభుత్వంలో పెనుగొండ కియా పరిశ్రమ ఏర్పాటు చేయడం అక్కడున్న వాతావరణాన్ని చూస్తే ఏపీలో కాకుండా ఫారిన్‌లో ఉన్నంత అనుభూతి వస్తుందన్నారు, కియా పరిశ్రమ వల్ల ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేలల్లో ఉద్యోగ అవకాశాలు మడకశిర నియోజకవర్గం నుంచి వందల బస్సుల్లో కియా పరిశ్రమకు ఉద్యోగాలకు పోతున్నారని దీనివల్ల నిరుద్యోగ సమస్య తీరుతుంది అన్నారు, అందులో భాగంగానే మడకశిర ప్రాంతంలో సోలార్ హబ్, డిఫెన్స్ పరిశ్రమ, వంటి ఇతర పరిశ్రమలు రావడం వల్ల విద్యావంతులైన నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వలసలను అరికట్టవచ్చు అన్నారు, జగన్మోహన్ రెడ్డి పాలనలో కేవలం దోచుకున్నారే తప్ప రాష్ట్ర అభివృద్ధి చేసింది శూన్యం, రాష్ట్రంలో ఉన్న పారిశ్రామికవేత్తలను హింసించి ఇతర రాష్ట్రాలకు పంపించడం జరిగింది, అలాకాకుండా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ యువ నాయకులు ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ నిరంతర ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి కి బిజినెస్ ది రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ వచ్చినట్టు ఉందన్నారు. ఇంకో 20 సంవత్సరాలు చంద్రబాబు ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్ర రూపురేఖలు మారుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగరాజు, దేవాలయ కమిటీ మెంబర్ నరసే గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం

### ప్రజాదర్బార్‌లో కడప ఎమ్మెల్యే మాధవి

కడప, (చైతన్యరథం): కడప ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 'ప్రజా దర్బార్'. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గురువారం కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 'ప్రజా దర్బార్' నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకొని, వారి నుంచి అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ మొబైల్ ఫోన్ల పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్

ధర్మవరం, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించారు. ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడంతో పాటు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృ వందన యోజన, తదితర యాప్‌ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలానే ఆలోచనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలకు, సూపర్వైజర్లకు 5జి మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ధర్మవరం రూరల్ మండలంలోని 230 మంది అంగన్వాడి కార్యకర్తలు, 8మంది సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆర్టీసీ సేవలపై ఆరా

### సర్వేచేయించిన అధికారులు



ఏలూరు, (చైతన్యరథం): ఆర్టీసీ సేవలపై ప్రభుత్వం ప్రయాణికుల స్పందనను సర్వే ద్వారా తెలుసుకుంది. డ్రైవర్, కండక్టర్ల ప్రవర్తన ఎలా ఉంది? బస్సు ప్రయాణం సురక్షితమేనా అని ఐవీఆర్ఎస్ కాల్స్ చేసి వివరాలు సేకరించింది. బస్టాండ్ ప్రాంగణాలకు వచ్చే ప్రయాణికులకు స్థానికంగా వేచి ఉండటానికి సౌకర్యాలు ఉన్నాయా? మరుగుదొడ్లు, తాగునీరు ఉందా? బస్సులో సీట్లు ఎలా ఉన్నాయి... అని మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకుంది. ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం డిపోల పరిధిలో ఈ సర్వే జరిగింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్లో ప్రయాణాలు చేసేవారికి ఫోన్లు చేసి వారి స్పందన తెలుసుకుంది. ప్రయాణికులకు ఐవీఆర్ఎస్ కాల్స్ సిబ్బంది ప్రవర్తన, ప్రయాణం సురక్షితమేనా ప్రశ్నలకు 70 శాతానికి పైగా సానుకూలంగా ఉన్నారు. మౌలిక వసతులపై 40 శాతానికి పైగా అసంతృప్తి వ్యక్తమవడం.. దీనిపై మరింత దృష్టి సారించాల్సిన.. అవసరాన్ని చెబుతోంది. జిల్లా కేంద్రంలోని ఏలూరు ప్రధాన బస్టాండ్లోనే మరుగుదొడ్లకు తాళాలు వేసి ఉన్నాయి. మూత్రశాలలు నిర్మించి నీటి కనెక్షన్ ఇవ్వకపోవటంతో వినియోగంలోకి రాకుండానే నిరుపయోగంగా మారాయి. పందులు తిరుగుతున్నాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.. కొన్నిచోట్ల ఫ్యాన్లు తిరగటం లేదు.

## ప్రజాస్వామ్య పాలనకు టీడీపీ పట్టం

### ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాలతో 34వ డివిజన్‌లో ప్రజాదర్బార్

### సమస్యలు పరిష్కారం కోసం భారీగా తరలివచ్చిన ప్రజలు



విజయవాడ, (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలన కు ప్రజాదర్బార్ నిదర్శనం..ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకూడదనే ఉద్దేశ్యంతో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న అన్నారు. పశ్చిమ నియోజకవర్గం 34వ డివిజన్ లో కేదారేశ్వరపేట మసీద్ సెంటర్ 4వ లైన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు గురువారం ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్‌కు అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు తరలిరావటం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం డివిజన్ అధ్యక్షుడు అడ్డూరి కొండలరావు అధ్యక్షతన జరిగింది. టీడీపీ నాయకులు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి ఆర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు కొన్ని అర్జీలను అక్కడిక్కడే పరిష్కరించారు. ఈ ప్రజా దర్బార్ లో రేషన్ కార్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డ్, టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలాలు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యలు, సీనియర్ సిటిజన్ సమస్యలపై ప్రజలు ఎక్కువగా ఆర్జీలు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు ప్రతి వారం పశ్చిమ నియోజకవర్గంలో ఒక్కో డివిజన్ లో ప్రజాదర్బార్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ప్రజా దర్బార్ లో వచ్చిన ఆర్జీలకు వారం, పదిహేను రోజులలోపు పరిష్కారం చూపించే దిశగా ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయ సిబ్బంది ప్రభుత్వాధికారులతో కలిసి చర్యలు తీసుకుంటారని తెలిపారు. అధిక సంఖ్యలో వచ్చిన ఆర్జీలను పి.జి.ఆర్.ఎస్ ఆన్ లైన్ ద్వారా వివిధ శాఖలకు పంపించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్యదర్శి ఆకుల తన్వి, టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టేటి హనుమంతురావు, 34వ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వెంకటేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, ఉమ్మడి కృష్ణాజిల్లాల గ్రంధాలయ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళితరత్న), గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, రాష్ట్ర నగరాల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, టిడిపి డివిజన్ నాయకులు భూషణ్, నాయక్, ఐ.టి.డి.పి నియోజకవర్గ నాయకులు చైతన్య, స్రవంతి, భోగవల్లి రమేష్, టిడిపి నియోజకవర్గ నాయకులు డి.ప్రభుదాసు లతో పాటు ప్రభుత్వ శాఖల నుంచి సివిల్ సప్లయ్స్ ఎ.ఎస్.వో, టిడ్కో జె.వో, సచివాలయ సిబ్బంది, పోలీస్ విభాగ సిబ్బంది, హెల్త్, ఎలక్ట్రిక్, కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## రిపబ్లిక్ డే అతిథులు వీళ్లే..

### భారత్ ఎవరెవరిని ఆహ్వానించిందంటే..

వచ్చే ఏడాది జనవరి 26వ తేదీన జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలకు యూరోపియన్ యూనియన్ నేతలు రాబోతున్నట్టు సమాచారం. ప్రతి సంవత్సరం జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏదో ఓ దేశాధినేతని భారత్ ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది. తొలిసారిగా బహుళ-దేశాల కూటమికి చెందిన నాయకులు భారత్ రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్యఅతిథులుగా హాజరుకాబోతున్నట్టు తెలుస్తోంది. యూరోపియన్ యూనియన్‌తో భారత్ అతిపెద్ద వాణిజ్య ఒప్పందం ఖరారయ్యే దశలో ఉంది. అలాగే భారత్-ఈయూ మధ్య వ్యూహాత్మక భాగస్వామం ఉంది. ఈ నేపథ్యంలో 2026 జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలకు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాను ఆహ్వానించినట్టు వార్తలు వస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరిలో న్యూఢిల్లీలో భారత్-ఈయూ సమ్మిట్ జరగనుంది. దాదాపు అదే సమయంలో ఈ నాయకులు భారత్‌కు రాబోతున్నట్టు సమాచారం. భారత్-ఈయూల మధ్య చాలా కాలంగా ఉచిత వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరిలో ఈ చర్చల్లోనూ పురోగతి సాధించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా అధిక సుంకాల నేపథ్యంలో యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందం గురించి భారత్ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. వచ్చే నెలలో భారత్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ పూర్తవుతుందని ఈయూ ట్రేడ్ కమిషనర్ మరోస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## కర్నాటక తీరంలో చైనా జీపీఎస్ ట్రాకర్‌తో పక్షి

### అప్రమత్తమైన అధికారులు



చైనా జీపీఎస్ ట్రాకర్ అమర్చిన సీగల్ అనే సముద్రపు పక్షి కర్నాటక తీరంలో కనిపించడం కలకలానికి దారి తీసింది. ఉత్తర కన్నడ జిల్లాలోని రవీంద్రనాథ్ ఠాగూర్ బీచ్ వద్ద కోస్టల్ మెరీన్ పోలీస్ సెల్ బృందం ఈ పక్షిని గుర్తించింది. పక్షి గాయపడటంతో సిబ్బంది దాన్ని అటవీ శాఖకు అప్పగించారు. సీగల్ పక్షి ఒంటికి ఓ జీపీఎస్ ట్రాకర్ చుట్టి ఉందని అధికారులు తెలిపారు. ఈ జీపీఎస్‌లో ఒక ఎలక్ట్రానిక్ యూనిట్, సోలార్ ప్యానల్ ఉన్నట్టు చెప్పారు. ఈ పక్షిని చూసిన వారు ట్రాకర్‌కున్న ఐడీ ద్వారా తమను సంప్రదించాలన్న సూచన కూడా ఉందని చెప్పారు. చైనా అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కు సంబంధించిన ఈ మెయిల్ ఐడీ కనిపించిందని అధికారులు చెప్పారు. ఈ విషయంపై క్లారిటీ కోసం అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ పరిణామాన్ని అన్ని కోణాల్లో విశ్లేషిస్తున్నామని ఉత్తర కన్నడ ఎస్పీ ఎమ్ఎన్ దీపన్ తెలిపారు. పక్షుల వలసలను అధ్యయనం చేసే ప్రాజెక్టులో ఈ పక్షి భాగమా అనే కోణాన్ని కూడా పరిశీలిస్తున్నట్టు తెలిపారు. అనేక నావికా స్థావరాలకు నెలవైన తీరంలో చైనా జీపీఎస్ ట్రాకర్ ఉన్న పక్షి కనిపించడంతో ఈ పరిణామానికి ప్రాధాన్యం ఏర్పడింది. తీర ప్రాంతాల్లో ఎక్కువగా కనిపించే ఈ పక్షులు సంతానోత్పత్తి సమయంలో ఇతర ప్రాంతాలకు వలస పోతుంటాయి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఇవి ఉత్తారన ఉన్న చల్లని ప్రాంతాల నుంచి భూమధ్య రేఖకు సమీపంలో వేడి ఎక్కువగా ఉండే ప్రాంతాలకు వలస వస్తుంటాయి. ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకుని అలవాటు పడిపోయే శక్తి వీటికుందని పరిశోధకులు చెబుతున్నారు.

### కష్టకాలం ముగిసింది: ఇండిగో సీఈఓ

కష్టకాలం నుంచి ఇండిగో ఎయిర్‌లైన్స్ బయటపడిందని సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఉద్యోగులతో అన్నారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశాన్ని పంపించారు. సంస్థ తన నెట్‌వర్క్‌ను పునరుద్ధరించగలిగిందని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సుమారు 2,200 ఫ్లైట్‌లను నిర్వహిస్తోందని అన్నారు. ఉద్యోగుల సమిష్టి కృషి, క్రమశిక్షణకు ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు. 19 ఏళ్లుగా దిగ్విజయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థ ట్రాక్ రికార్డును ఇటీవలి ఒకే ఒక సంక్షోభం కారణంగా నిర్వచించలేమని అన్నారు.

# వీబీ రామ్‌జీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



న్యూఢిల్లీ: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. బిల్లుపై సుధీరంగా చర్చించారని చెప్పారు. దీంతో మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారాయన. MGNREGA అవినీతి సాధనం తప్ప మరొకటి కాదని, అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు. అనంతరం సభను వాయిదా వేశారు. కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ.. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించివేశారని.. ఇది ఖండించాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. 'మీకు వ్యతి రేకించే హక్కు ఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తన సరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారు చేయడం, స్పీకర్‌పై విసరడం సరికాదు. దేశంలోనే అతి పురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించ డం గర్హనీయం. బిల్లుకు పెట్టిన పేరును విపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. కానీ, రాముడి పేరు ఆ మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన పేరు. ఆయన తుదిశ్వాస విడిచే సమయంలోనూ 'హే రామ్' అనే అన్నారు.' అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం



భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ.. మరుసటి రోజే మరో అరుదైన ఘనతను దక్కించుకున్నారు. ఒమన్ దేశం కూడా తన అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం. ప్రధాని మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్‌లో పర్యటిస్తున్నారు. భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్.. మోదీకి 'ఆర్డ ర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు. 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్, విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం. భారత్ – ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మోదీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు.

# అణు ఇంధన రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం

**- బిల్లుకు పార్లమెంట్ ఆమోదం**

అణు ఇంధన రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని అనుమతించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా– శాంతి పేరుతో రూపొందించిన ఈ బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలపగా.. గురువారం రాజ్యసభలో మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. ఈ బిల్లుపై చర్చకు మంత్రి జితేంద్రసింగ్ సమాధానమిస్తూ.. ఇతర పునరుత్పాదక ఇంధన వనరులతో పోలిస్తే అణుశక్తి ద్వారా నిరంతరాయ విద్యుత్ సరఫరాకు ఆస్కారం ఉంటుందని చెప్పారు. భద్రత విషయంలో ఆందోళన అక్కర్లేదన్నారు. రేడియేషన్ వల్ల ప్రజలకు హాని జరిగినట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టంచేశారు.



2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుదుత్పత్తిని సాధించాల్సి ఉందని గుర్తుచేశారు. ప్రైవేటు భాగస్వాముల్ని అనుమతించడం వల్ల పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతాయని అధికారపక్షం చెబుతోంది. రాజ్యసభలో ఈ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రైవేటు భాగస్వామ్యాన్ని విపక్ష ఎంపీలు తప్పుబట్టారు. దేశ సార్వభౌమత్వం, భద్రతపై దీనివల్ల ప్రభావం పడుతుందని తృణమూల్ ఎంపీ సాగరిక ఘోష్ అరోపించారు. ఈ బిల్లు చాలా ప్రమాదకరమని డీఎంకే ఎంపీ విల్సన్ విమర్శించారు. ప్రైవేటుకు లాభాలు కట్టబెట్టడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు. ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశారు. పునరుత్పాదక ఇంధనం ఉండగా.. న్యూక్లియర్ పవర్పై అంత ఆసక్తి దేనికని ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ ప్రశ్నించారు. ఇదే భాజపా గతంలో భారత్-అమెరికా అణు ఒప్పందాన్ని వ్యతిరేకించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. చైనా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాల్లో అణు ఇంధన రంగం ప్రభుత్వం చేతిలోనే ఉందని, అమెరికాలో మాత్రమే 80 శాతం మేర ప్రైవేటు భాగస్వామ్యం ఉందని పేర్కొన్నారు. అమెరికా మోడల్ మనలాంటి దేశాలకు ఏమాత్రం సరికాదన్నారు. ఈ బిల్లును జేపీసీకి పంపించాలని బీజేడీ ఎంపీ డిమాండ్ చేశారు.

# తాగడానికి నీళ్లే లేవు..బాటిళ్లకు నాణ్యతా?

ఢిల్లీ: మంచినీళ్ల బాటిళ్లకు అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలను పాటించడం లేదంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో ప్రజలకు కనీస తాగునీరే అందడం లేదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. ఇది కేవలం 'లగ్జరీ వ్యాజ్యమే' అంటూ పిటిషన్‌ను తిరస్కరించింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ నాణ్యతా ప్రమాణాలను మెరుగుపర్చేలా ఆదేశాలు జారీ చేయాలంటూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయా మాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. "ఇది అర్బన్-రిచ్ మనస్తత్వంతో వేసిన పిటిషనే. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ చాలామందికి తాగు నీటి



సరఫరా సరిగా లేదు. వారు శుద్ధి చేయని జలాలపై ఆధారపడుతున్నారు. ముందు వారి సంగతి ఆలోచిద్దాం. నీళ్ల బాటిళ్ల నాణ్యత గురించి తర్వాత చూద్దాం" అని ధర్మాసనం తెలిపింది. "అమెరికా, జపాన్, ఈయూ మార్గదర్శకాలను మన దేశంలో

### పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

ప్రవేశపెట్టగలమా? అనే విషయాన్ని మీరు ఆలోచించుకోవాలి. భారత్‌లోని వాస్తవిక పరిస్థితులను తెలుసుకోవాలి. గాంధీజీ దేశానికి వచ్చినప్పుడు.. ఆయన చాలా మారుమూల ప్రాంతాల్లో పర్యటించారు. మీరు కూడా అలా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను సందర్శించండి. అక్కడి ప్రజలు తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో చూడండి. అప్పుడు మీకు మన దేశం అంటే ఏంటో అర్థమవుతుంది" అని పిటిషనర్‌కు సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది.

# బోండీ బీచ్‌లో మారణహోమం ఘటన: దర్యాప్తులో భారత బృందం!



సిడ్నీ మారణహోమానికి కారణమైన ఉగ్రవాది సాజిద్ అక్రమ్ (50) హైదరాబాదీగా తేలిన నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉగ్రదాడి దర్యాప్తులో ఆస్ట్రేలియా అధికారులకు సాయం చేసేందుకు ఓ బృందాన్ని అక్కడికి పంపించాలని నిర్ణయించుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఉగ్రదాడి నిందితుల్లో ఒకరైన సాజిద్ భారత పాస్‌పోర్టును కలిగి ఉండటంతోపాటు.. నాలుగేళ్ల క్రితం అతడు ఇక్కడికి వచ్చినట్టు తెలంగాణ డీజీపీ కార్యాలయం పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దర్యాప్తులో భాగం కావాలని భారత్ భావిస్తోందని అధికారవర్గాలు తెలిపాయి. ఈ దర్యాప్తు బృందంలో రాష్ట్ర పోలీసు విభాగాలు, కేంద్ర నిఘా సంస్థలకు చెందిన అధికారులుంటారని వెల్లడించాయి. యూదులను లక్ష్యంగా చేసుకొని హింసకు పాల్పడిన వ్యక్తి నేపథ్యం, చేసిన ప్రయాణాల గురించి తెలుసుకునేందుకు ఆస్ట్రేలియా అధికారులతో కలిసి పని చేయనున్నట్టు తెలిపాయి. నాలుగేళ్ల క్రితం నిందితుడు తన తల్లిని కలిసేందుకు చేసిన భారత పర్యటనపైనా దృష్టి సారించనున్నట్టు సదరు వర్గాలు పేర్కొన్నాయి. భారత్‌కు వచ్చిన ఉద్దేశం, వెళ్లిన ప్రదేశాలు, కలిసిన వ్యక్తుల గురించి దర్యాప్తు బృందం తెలుసుకోనుందట. నిందితుడికి ఉగ్రవాద సంస్థలతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయనే దానిపైనా దృష్టి సారించినట్టు సమాచారం. భారత్‌తో అతడికున్న పరిచయాలు, స్లీపర్ సెల్స్ ఎవరినైనా నియమించాడా? అనే కోణంలోనూ విచారణ జరపనున్నట్టు తెలుస్తోంది. అక్రమ్‌కు సంబంధించిన ఆన్‌లైన్ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలపై భారత దర్యాప్తు ఏజెన్సీలు ఇప్పటికే దృష్టిపెట్టాయి. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ దర్యాప్తులో పాల్గొనడం అవసరమని అధికార వర్గాలు తెలిపాయి.

సిడ్నీలోని బోండీ బీచ్‌లో ఆదివారం యూదులు హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు నవీద్ అక్రమ్ విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డారు. ఈ సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని ఎదురుకాల్పులు జరిపారు. కాల్పుల్లో సాజిద్ హతమవగా.. నవీద్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐసిస్)తో సంబంధాలున్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో 15మంది ప్రాణాలు కోల్పోయారు.

# భారత్-ఒమన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

భారత్-ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. ప్రధాని మోదీ సమక్షంలో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, ఒమన్ మంత్రి కియాస్ బిన్ మొహమ్మద్‌లు సంతకాలు చేశారు. దీన్ని ఇరుదేశాల అధినేతలు స్వాగతిస్తూ.. రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఈమేరకు భారత విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఒమన్‌లోవున్న ప్రధాని మోదీ ఆదేశ ప్రధాని సుల్తాన్ హైతం బిన్ తారిక్‌తో చర్చలు జరిపారు. వాణిజ్యం,



పెట్టుబడులు, రక్షణ, భద్రత, ఇంధనం, వ్యవసాయం, సాంకేతికత, ప్రజా సంబంధాలు తదితర అంశాలపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్టు భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఇరు దేశాల దౌత్య సంబంధాలు 70 ఏళ్లు పూర్తి చేసుకోవడం ఓ మైలురాయిగా అభివర్ణించినట్టు చెప్పారు.

### అత్యున్నత పురస్కారం..

సుల్తాన్ హైతమ్ ఆహ్వానం మేరకు ఒమన్‌లో పర్యటించిన మోదీకి అక్కడ ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు కృషి చేసినందుకు మోదీకి అక్కడి ప్రత్యేక పౌర పురస్కారమైన 'ఆర్డర్ ఆఫ్ ఒమన్'తో సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్ సత్కరించారు. ఇక ఒమన్‌లో మోదీ పర్యటించడం ఇది రెండోసారి. ఇరు దేశాల దౌత్య సంబంధాలకు ఏడు దశాబ్దాలు పూర్తైన నేపథ్యంలో తాజా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# బంగ్లా సంక్షోభం.. భారత్‌కు ముప్పు

**మాజీ ప్రధాని హసీనా కుమారుడి సంచలన వ్యాఖ్యలు**

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజిబ్ వాజేద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాలో రాజకీయ సంక్షోభం భారత్‌కు పెద్ద ముప్పుగా పేర్కొన్నారు. ఆ దేశంలో ఇప్పటికే ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నెలకొన్నట్టు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆరోపించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బంగ్లాలో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. దీనిపై స్పందిస్తూ.. ప్రజాస్వామ్యాలను అణగదొక్కేలా ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఇస్లామిక్ పార్టీలకు అధికారం కట్టబెట్టాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ మార్పు భారత భద్రతపై ప్రత్యక్షమైన ప్రభావం చూపనుందన్నారు. 'బంగ్లాలో ఇప్పటికే ఉగ్రవాద శిక్షణ శిబిరాలు పుట్టుకొచ్చాయి.

ఉగ్రసంస్థ అల్బదాకు చెందిన వ్యక్తులు అక్కడ చురుకుగా పనిచేస్తున్నారు. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తయ్యిబా కమాండర్లు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతున్నారు. ఇవన్నీ భారత్‌కు ముప్పే. ఇది వాస్తవం' అని సాజిబ్ వ్యాఖ్యానించారు.

జమాతే ఇస్లామీవంటి ఇతర ఇస్లామిక్ పార్టీలకు తాత్కాలిక ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ఆరోపించారు. అలాంటి శక్తుల ప్రభావంతో బంగ్లాలో అస్థిరత నెలకొంటుందన్నారు. ఇది సరిహద్దు దేశమైన భారత్‌కు కూడా ముప్పేనని హెచ్చరించారు. దేశంలోని సగంమంది ఓటర్లను తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేస్తోందని ఆరోపించారు. గతంలో ఇస్లామిక్ సంస్థలపై అవామీ లీగ్ పాలనలో విధించిన ఆంక్షలను యూనస్ ప్రభుత్వం సడలించిందన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉన్న పాక్‌వంటి దేశాలతో అంటకాగుతుందని ఆరోపించారు. తమ అవామీ లీగ్ అధికారంలో ఉన్నప్పుడు భారత తూర్పు సరిహద్దులను ఉగ్రవాదులనుంచి సురక్షితంగా ఉంచిన విషయాన్ని గుర్తుచేశారు. ఇక, బంగ్లాలో ప్రజాస్వామ్యం తిరిగి రావాలని, ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

### రెండు వీసా కేంద్రాలు మూసేసిన భారత్

బంగ్లాదేశ్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని ముట్టడించేందుకు ఆందోళనలు జరిగిన నేపథ్యంలో.. భారత్ కీలక చర్యలు తీసుకుంది. అక్కడి రెండు వీసా కేంద్రాలను తాత్కాలికంగా మూసివేసింది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఢాకాలోని వీసా కేంద్రాన్ని ఇటీవల మూసివేయగా.. నేడు దాన్ని తిరిగి తెరిచినట్టు సమాచారం. "భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాజాహి, ఖుల్నాలలోని భారత వీసా కేంద్రాలను మూసివేస్తున్నాం. గురువారం షెడ్యూల్ అయిన అపాయింట్మెంట్లకు మరో తేదీలో అవకాశం కల్పిస్తాం" అని బంగ్లాదేశ్‌లోని ఇండియన్ వీసా అప్లికేషన్ సెంటర్ అధికారిక ప్రకటనలో పేర్కొంది. బంగ్లాదేశ్‌లో మొత్తం ఐదు భారత వీసా కేంద్రాలున్నాయి. ఢాకా, రాజాహి, ఖుల్నాలతోపాటు చత్తోగ్రామ్, సిలెత్ నగరాల్లో ఈ కేంద్రాలు కొనసాగుతున్నాయి.




## ఐ-94 ప్రకారమే.. అమెరికాలో ఉండాలి

**వీసా గడువుపై 'ఎక్స్'లో ఎంబసీ పోస్టు**

సాధారణంగా అమెరికా వీసాపై గడువు తేదీని పేర్కొంటారు. అప్పటివరకు అగ్రరాజ్యంలో చట్టబద్ధంగా ఉండొచ్చని చాలా మంది అనుకుంటారు. అయితే, అది వాస్తవం కాదని వెల్లడించింది భారత్‌లోని అమెరికా ఎంబసీ. అమెరికాలో ఎంతకాలం ఉండొచ్చనే దానిపై మరోసారి స్పష్టతనిస్తూ.. తాజాగా తమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. "అంతర్జాతీయ పర్యాటకులు అమెరికాలో ఎంతకాలం ఉండొచ్చనేది వారి వీసా గడువు తేదీపై ఆధారపడి ఉండదు. మీరు అగ్రరాజ్యంలోకి రాగానే.. కస్టమ్స్ అండ్ బార్డర్ ప్రొటెక్షన్ అధికారి దాన్ని నిర్ణయిస్తారు. మీరు ఎంతకాలం ఉండొచ్చనేది తెలుసుకోవాలంటే.. మీ 'ఐ-94' పత్రంపై ఉండే 'అడ్మిట్ అంటిల్ డేట్ వివరాలను చెక్ చేసుకోవాలి" అని ఎంబసీ తమ పోస్టులో రాసుకొచ్చింది. కాగా.. రెండు నెలల క్రితం కూడా అమెరికా దౌత్యకార్యాలయం ఇదే విధమైన సూచనలు చేసింది. వలసదారులు, విదేశీ పర్యాటకులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన ఆంక్షలు అమలు చేస్తోన్న నేపథ్యంలో ఎంబసీ ముందుజాగ్రత్తగా హెచ్చరికలు చేస్తోంది. గతంలోనూ వీసా గడువు తేదీ దాటిన తర్వాత అగ్రరాజ్యంలో ఉంటే బహిష్కరణ ముప్పు తప్పదని హెచ్చరించిన సంగతి తెలిసిందే. అమెరికా వెళ్లే చాలామంది పర్యాటకులకు ఐ-94 పత్రం తప్పనిసరి. అమెరికాలోకి ప్రవేశించగానే కస్టమ్స్ అధికారులు ఈ ఫారమ్‌పై పర్యాటకుల గడువు తేదీని నమోదు చేస్తారు. అప్పటివరకు మాత్రమే అగ్రరాజ్యంలో చట్టబద్ధంగా ఉండే అవకాశం ఉంటుంది. ఈ తేదీ.. వీసాలపై ఉండే గడువు తేదీతో సరిపోలాల్సిన అవసరం లేదు. చాలా సందర్భాల్లో వీసా గడువు తీరే తేదీకన్నా ముందే ఐ-94 ఫారమ్‌లో చివరి తేదీ ఉంటుంది.

## 'టారిఫ్' అన్న పదం ఇష్టం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తన పదవీ కాలంలో మెరుగుపడిన ఆర్థిక వ్యవస్థ, సరిహద్దు భద్రత, వలస విధానాలు, దేశాలపై టారిఫ్‌లు తదితర అంశాలను ప్రస్తావించారు. భారత్-పాక్ సహా పలు యుద్ధాలు ఆపానంటూ మరోసారి చాటింపు వేసుకున్నారు. ఈ సందర్భంగా అమెరికాకు చెందిన ప్రతి సైనికుడికి ట్రంప్ 1,776 డాలర్ల బహుమతి ప్రకటించారు. "10 నెలల్లో ఎనిమిది యుద్ధాలు ఆపా. ఇరాన్ అణుముప్పును అడ్డుకున్నా. గాజా యుద్ధం ఆపి.. పశ్చిమాసియాలో తొలిసారి శాంతిని నెలకొల్పా" అని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టారిఫ్ గురించి స్పందిస్తూ..



అమెరికాలో 18 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించగలిగామని తెలిపారు. సుంకాల కారణంగానే ఇదంతా సాధ్యమైందన్నారు. 'టారిఫ్' అనే పదం తనకు చాలా ఇష్టమని, అనేక దశాబ్దాలపాటు ఇతర దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా దీన్ని వినియోగించాయన్నారు. ఇకపై అది కుదరదన్నారు. అమెరికాలో తయారుచేసే వాటికి సుంకాలు ఉండవనే కారణంతో అనేక కంపెనీలు దేశానికి తిరిగి వస్తున్నాయన్నారు. ఇక, క్రిస్మస్ సందర్భంగా ప్రతి అమెరికన్ సైనికుడికి 1,776 డాలర్ల నగదు బహుమతి ఇవ్వనున్నట్టు ట్రంప్ ప్రకటించారు. సాయుధ దళాల సేవ, త్యాగాలకు గుర్తుగా.. దీనికి 'వారియర్ డివిడెండ్'గా పేర్కొన్నారు. 1.45 మిలియన్లకు పైగా ఉన్న సైనిక సిబ్బందికి క్రిస్మస్‌కు ముందే దీన్ని అందించనున్నట్టు తెలిపారు.



# సిరీస్ కొట్టేస్తారా!

## సౌతాఫ్రికాతో నేడు ఐదో టీ 20 - భారత్ జట్టులో శాంసన్‌కి అవకాశం

టీ 20 సిరీస్ విజేతను నిర్ణయించే మ్యాచ్ కోసం టీమిండియా సిద్ధమవుతోంది. అహ్మదాబాద్ వేదికగా శుక్రవారం దక్షిణాఫ్రికాతో ఐదో టీ20లో భారత్ తలపడనుంది. లక్నోలో జరగాల్సిన నాలుగో టీ20.. పొగమంచు కారణంగా రద్దు కావడంతో చివరిదైన ఐదో టీ20 టీమిండియాకు కీలకంగా మారింది. ప్రస్తుతం సిరీస్‌లో 2-1 ఆధిక్యతతో ఉన్న భారత్.. ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను 3-1 తేడాతో సొంతం చేసుకోవాలని పట్టుదలతో ఉంది. మరోవైపు సఫారీలు కూడా ఈ మ్యాచ్ లో ఆతిథ్య జట్టును ఓడించి సిరీస్‌నుసమం చేయాలని భావిస్తున్నారు. అయితే ఈ నిర్ణయాత్మక పోరులో టీమిండియా కొన్ని కీలక మార్పులతో బరిలోకి దిగే అవకాశం ఉంది.

భారత వైస్ కెప్టెన్ శుభమన్ గిల్ గాయం కారణంగా ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. నాలుగో టీ20కు ముందు ప్రాక్టీస్ చేస్తుండగా గిల్ పాదానికి గాయమైంది. దీంతో చివరి రెండు టీ20లకు అతడు దూరంగా ఉండనున్నట్లు బీసీసీఐ ఇంతకుముందే తెలిపింది. గిల్ గైర్హాజరీతో స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తిరిగి తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అభిషేక్ శర్మతో కలిసి భారత ఇన్నింగ్స్‌ను సంజూ ప్రారంభించనున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు బెంచ్‌కే పరిమితమైన శాంసన్.. 2026 టీ20 వరల్డ్ కప్ నేపథ్యంలో తన ఫామును నిరూపించుకోవడానికి ఇది మంచి అవకాశం.

మరోవైపు ఈ కీలక మ్యాచ్‌కు స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బూమ్రా అందుబాటులో ఉండవచ్చు. వ్యక్తిగత కారణాల వల్ల మూడో మ్యాచ్‌కు దూరమైన అతను.. నాలుగో మ్యాచ్ సందర్భంగా జట్టుతో కలిసి కనిపించాడు. కాబట్టి ఇప్పుడు ఐదో టీ20లో అతడు ఆడే సూచనలు కన్పిస్తున్నాయి.

### ముంచు ముప్పు ఉండదు

ఇలాఉంటే భారత్, సౌతాఫ్రికా మధ్య లఖ్నవూలో జరగాల్సిన నాలుగో టీ20 పొగమంచు కారణంగా రద్దయిన విషయం తెలిసిందే. సాధారణంగా శీతాకాలంలో ఉత్తర భారతదేశంలో నగరాల్లో గాలి నాణ్యత తక్కువగా ఉంటుంది. వాయు కాలుష్యానికి పొగమంచుతో తోడవడంతో సాయంత్రం గాలి నాణ్యత మరింత పడిపోయి ఆకాశం మసకగా మారుతుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఐదో టీ20కి ఆతిథ్యమివ్వనున్న అహ్మదాబాద్ కూడా ఉత్తర భారతంలోనే ఉండటంతో ఈ మ్యాచ్‌పై కూడా పొగమంచు ప్రభావం ఉంటుందా అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అయితే, ఐదో టీ20 మ్యాచ్‌కు వాతావరణపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం లేదు. మ్యాచ్ జరిగే రోజున అహ్మదాబాద్‌లో పొగమంచు అధికంగా ఉండబోదని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆకాశం చాలా నిర్మలంగా ఉంటుందని, ఉష్ణోగ్రతలు 15-30 మధ్య నమోదయ్యే ఛాన్స్ ఉందని వెదర్ రిపోర్ట్ చెబుతోంది.



### ఇకపై వేదికల ఎంపికపై

## జాగ్రత్తలు తీసుకుంటాం

**- బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా**

టీమిండియా, దక్షిణాఫ్రికాల మధ్య బుధవారం లక్నోలో జరగాల్సిన నాలుగో టీ20 మ్యాచ్ పొగమంచు కారణంగా ఒక్క బంతి కూడా పడకుండా రద్దయిన విషయం తెలిసిందే. దీంతో అభిమానులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వేదికల ఎంపిక విషయంలో వాతావరణ పరిస్థితులను బీసీసీఐ పరిగణనలోకి తీసుకోలేదని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. ఇకపై మ్యాచ్‌లు జరిగే వేదికల ఎంపిక విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. లక్నోలో టీ20 మ్యాచ్ రద్దు కావడం అందరినీ నిరాశకు గురి చేసింది. మ్యాచ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. చివరి నిమిషం వరకు మ్యాచ్‌ను జరిపించేందుకు ప్రయత్నించాం. కానీ పొగమంచు వల్ల రద్దు చేయాల్సి వచ్చింది. డిసెంబర్ 15 నుంచి జనవరి 15 వరకు పొగమంచు చాలా పెద్ద సమస్య. ఇకపై భవిష్యత్తులో మ్యాచ్‌ల షెడ్యూళ్ల విషయంలో ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటామని రాజీవ్ శుక్లా అన్నారు.

### మా డబ్బులు మాకివ్వండి

మ్యాచ్ రద్దు కావటంతో ప్రేక్షకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. చాలా కష్టపడి మ్యాచ్ టిక్కెట్లు కొనుగోలు చేశామని, ఆ నగదు వెనక్కి ఇప్పించాలని డిమాండ్ చేశారు. బీసీసీఐ రిఫండ్ పాలసీ ప్రకారం.. ఒక్క బంతి కూడా పడకుండా మ్యాచ్ రద్దయితే దానికి సంబంధించిన టికెట్ డబ్బులు తిరిగి ఇచ్చే అవకాశముంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందించారు. ఈ మ్యాచ్ నిర్వహణకు ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (యూపీసీఏ) బాధ్యత వహిస్తుందని తెలిపారు. ఈ మ్యాచ్ టికెట్ల విక్రయాన్ని రాష్ట్ర అసోసియేషన్ చూసుకుంది. బీసీసీఐ మ్యాచ్ నిర్వహణ హక్కులను మాత్రమే వారికి ఇచ్చింది. మిగతా విషయాలన్నీ యూపీసీఏ పరిధిలోనే ఉంటాయని గురువారం దేవజిత్ సైకియా తెలిపారు. తద్వారా ప్రేక్షకులకు టికెట్ డబ్బులు తిరిగి ఇచ్చే విషయంలో యూపీసీఏదే పూర్తి బాధ్యత అని చెప్పకనే చెప్పారు.

# లాథమ్, కాన్వే రికార్డు భాగస్వామ్యం

న్యూజిలాండ్ స్టార్లు ప్లేయర్లు టామ్ లాథమ్, డెవాన్ కాన్వే 95 ఏళ్ల రికార్డును బ్రేక్ చేశాడు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ చరిత్రలో తొలి వికెట్‌కు అత్యుత్తమ భాగస్వామ్యం నెలకొల్పిన ఓపెనింగ్ జోడీగా నిలిచారు. వెస్టిండీస్‌తో గురువారం ప్రారంభమైన మూడో టెస్టు సందర్భంగా ఈ ఘనత సాధించారు. న్యూజిలాండ్ జట్టు స్వదేశంలో విండీస్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడుతోంది. అసాధారణ పోరాటంతో వెస్టిండీస్ తొలి టెస్టు డ్రా చేసుకోగా.. రెండో టెస్టులో న్యూజిలాండ్ 9 వికెట్ల తేడాతో గెలిచింది. ఇరుజట్ల మధ్య గురువారం ఓవల్ వేదికగా మూడో టెస్టు ప్రారంభమైంది. తొలి వికెట్‌కు లాథమ్, కాన్వే కలిసి 520 బంతుల్లో ఏకంగా 323 పరుగులు జతచేశారు. ప్రపంచ చాంపియన్ షిప్ (డబ్ల్యూటీసీ) చరిత్రలో ఇదే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం కావడం విశేషం. 2019లో సౌతాఫ్రికాతో టెస్టులో టీమిండియా ఓపెనర్లు రోహిత్ శర్మ, మయాంక్ అగర్వాల్ తొలి వికెట్‌కు 317 పరుగులు జోడించారు. తాజాగా లాథమ్-కాన్వే ఈ రికార్డును సవరించారు. అంతేకాదు.. సొంతగడ్డపై టెస్టుల్లో అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం సాధించిన జోడీగానూ లాథమ్, కాన్వే చరిత్రకెక్కారు.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆతిథ్య కివీస్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో ఓపెనర్లు న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లాథమ్, డెవాన్ కాన్వే సెంచరీలతో చెలరేగారు. లాథమ్ 246 బంతుల్లో 137 పరుగులు చేశాడు. ఇందులో 15 ఫోర్లు, ఒక సిక్సర్ ఉన్నాయి. చివరికి 86.4 ఓవర్లో 323 పరుగుల వద్ద రోచ్ బౌలింగ్‌లో రోస్టన్ చేజ్‌కు క్యాచ్ ఇచ్చి లాథమ్ అవుటయ్యాడు. మరోవైపు.. తొలిరోజు ఆట ముగిసే సరికి కాన్వే 279 బంతుల్లో 178 పరుగులతో క్రీజులో ఉన్నాడు. కాన్వే ఫామ్ చూస్తే..రెండో రోజు అతడు డబుల్ సెంచరీ చేసే అవకాశం ఉంది. అతడికి తోడుగా నైట్ వాచ్‌మన్ జేకబ్ డఫీ 9 పరుగులతో క్రీజులో ఉన్నాడు. మొత్తంగా తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 90 ఓవర్లలో వికెట్ నష్టానికి 334 పరుగులు సాధించింది.



# కష్టాల్లో ఇంగ్లాండ్

**- యాషెస్ సిరీస్ మూడో టెస్ట్**



యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లోనూ ఇంగ్లాండ్ బ్యాటర్ల వైఫల్యం కొనసాగింది. ఈ సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి రెండు టెస్ట్‌ల్లోనూ ఇంగ్లాండ్ పరాజయం పాలయిన విషయం తెలిసిందే. మూడో టెస్ట్ రెండోరోజు గురువారం ఆట ముగిసేసరికి ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ స్కోరుకన్నా ఇంకా 158 పరుగులు వెనుకబడి ఉంది.

326/8 ఓవర్నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆట ప్రారంభించిన ఆస్ట్రేలియా 91.2 ఓవర్లలో 371 పరుగుల స్కోర్ చేసి ఆలౌటైంది. మిచెల్ స్టార్క్ (54: 75 బంతుల్లో, 9 ఫోర్లు) హాఫ్ సెంచరీ చేసి ఔటయ్యాడు. మొదటిరోజు అలెక్స్ కేరీ సెంచరీ (106, 143 బంతుల్లో, 8 ఫోర్లు, 1 సిక్స్), ఉస్మాన్ ఖవాజా హాఫ్ సెంచరీ (82, 126 బంతుల్లో, 10 ఫోర్లు) సాధించిన విషయం తెలిసిందే. ఇంగ్లాండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 5, బ్రైడన్ కార్స్, విల్ జాక్స్ చెరో రెండు వికెట్లు, జోష్ టంగ్ 1 వికెట్ తీసుకున్నారు.

అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ రెండోరోజు ఆట ముగిసే సమయానికి 68 ఓవర్లకు 8 వికెట్లు నష్టపోయి 213 పరుగులు చేసింది. జాక్ క్రాలీ (9), ఓలీపోప్ (3), జో రూట్ (19), జేమీ స్మిత్ (22), బెన్ డకెట్ (29), విల్ జాక్స్ (6) విఫలయ్యారు. హ్యారీ బ్రూక్ (45) రాణించాడు. ప్రస్తుతం క్రీజులో బెన్‌స్టోక్స్ (45: 151 బంతుల్లో, 3 ఫోర్లు), జోఫ్రా ఆర్చర్ (30: 48 బంతుల్లో, 4 ఫోర్లు) ఉన్నారు. ఇంగ్లాండ్ ఇప్పటికీ మరో 158 పరుగులు వెనకబడి ఉంది. ఆస్ట్రేలియా బౌలర్లలో పాట్ కమిన్స్ 3, నాథన్ లైయన్, స్కాట్ బోలాండ్ చెరో రెండు, కామెరూన్ గ్రీన్ ఓ వికెట్ తీసుకున్నారు.

### డీఆర్ఎస్ వివాదం..



కాగా ఈ మ్యాచ్లో డీఆర్ఎస్ వివాదం చోటు చేసుకుంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో అలెక్స్ క్యారీ బ్యాటింగ్ చేస్తుండగా బంతి స్పష్టంగా బ్యాట్‌కు తాకినప్పటికీ.. స్నికోమీటర్ సాంకేతిక లోపం వల్ల స్పైక్ రాలేదు. ఇంగ్లండ్ రివ్యూ తీసుకున్నప్పటికీ స్నికోమీటర్లో స్పైక్ చూపించకపోవడంతో థర్డ్ అంపైర్ నాటౌట్‌గా ప్రకటించారు. అయితే ఈ విషయంపై ఐసీసీ స్పందించింది. సాంకేతిక తప్పిదాన్ని అంగీకరిస్తూ.. ఇంగ్లండ్ కోల్పోయిన రివ్యూను తిరిగి ఇచ్చింది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామని ఐసీసీ తెలిపింది. అయితే క్యారీ క్యాచ్ ఇచ్చే సమయానికి 72 పరుగులతో ఉన్నాడు. ఆ తర్వాత అతడు శతకం పూర్తి చేయడంతో, అంపైర్ నిర్ణయం ఇంగ్లాండ్‌కు భారీ నష్టంగా మారింది. ఈ ఘటనపై ఇంగ్లాండ్ క్యాంప్ నుంచి వెంటనే తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. సోషల్ మీడియాలో కూడా ఆసీస్ మరోసారి చీటింగ్ చేసిందంటూ కామెంట్స్ కూడా ఎక్కువయ్యాయి.

### లియోన్ అరుదైన ఘనత

ఆస్ట్రేలియా స్పిన్ దిగ్గజం నాథన్ లియోన్ అరుదైన ఘనత సాధించాడు. టెస్టు క్రికెట్లో అత్యధిక వికెట్లు తీసిన రెండో ఆస్ట్రేలియా బౌలర్‌గా లియోన్ నిలిచాడు. యాషెస్ సిరీస్లో భాగంగా అడిలైడ్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో లియోన్ ఈ ఫీట్ సాధించాడు. అతడు ఇప్పటివరకు 141 మ్యాచ్‌ల్లో 564 వికెట్లు పడగొట్టాడు. ఇంతకుముందు ఈ రికార్డు లెజెండరీ ఫాస్ట్ బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్(563) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌లో మెక్‌గ్రాత్‌ను లియోన్ అధిగమించాడు. అగ్రస్థానంలో దివంగత స్పిన్నర్ షేన్ వార్న్ (708) ఉన్నాడు. ఇక ఓవరాల్‌గా టెస్టుల్లో అత్యధిక వికెట్లు సాధించిన జాబితాలో లియోన్ ఆరో స్థానానికి చేరాడు.

ఈ జాబితాలో ముత్తయ్య మురళీధరన్ (800) టాప్ ప్లేస్‌లో ఉండగా.. షేన్ వార్న్ 708, జేమ్స్ అండర్సన్ 704, అనిల్ కుంబ్లే 619, స్టువర్ట్ బ్రాడ్ 604 తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ దిగ్గజ బౌలర్లు అందరూ రిటైర్డ్ కాగా.. లయన్ ఒక్కడే టెస్టుల్లో కొనసాగుతున్నాడు.

# స్క్రీన్‌మీదకు అజిత్ రేసింగ్ లైఫ్



ప్రముఖ నటుడు అజిత్ ఓ ప్రొఫెషనల్ రేసర్ కూడా. ఆయన రేసింగ్ బృందానికి అంతర్జాతీయంగా మంచి క్రేజ్ ఉంది. అసలు అజిత్‌కు మోటార్ రేసింగ్‌పై ఎప్పుడు ఆసక్తి కలిగింది? యాక్టర్‌గా బిజీగా ఉన్నప్పటికీ.. రేసింగ్‌లో అంత యాక్టివ్‌గా ఎలా ఉండగలుగుతున్నారు? ఇలాంటి ఆసక్తికర అంశాలతో ఓ ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. అజిత్ రేసింగ్ కెరీర్‌ను స్క్రీన్‌పైకి తీసుకురానున్నట్టు దర్శకుడు ఎఎల్ విజయ్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అజిత్ రేసింగ్ ప్రపంచంలో తాను ఓ భాగం కానుండటం ఆనందంగా ఉందన్నారు. అయితే, అది సినిమానా? డాక్యుమెంటరీనా? అనే దానిపై స్పష్టత ఇవ్వలేదు.

ఈ ఏడాది 'విదాముయార్చి' (తెలుగులో పట్టుదల), 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలతో ప్రేక్షకులను అలరించారు అజిత్. తదుపరి సినిమాని ఇంకా ప్రకటించలేదు. రేసింగులో అజిత్ టీమ్.. దుబాయ్‌లో జరిగిన 24 హెచ్‌లో మూడో స్థానం, ఇటలీలో నిర్వహించిన 12 హెచ్‌లో మూడో స్థానం, బెల్జియంలో నిర్వహించిన స్పా- ఫ్రాన్‌కోర్‌ఛాంప్స్ సర్క్యూట్‌లో రెండోస్థానంలో నిలిచింది.

# సరదా సరదాగా సాగిందట..




మరో 25 రోజుల్లో 'మన శంకరవరప్రసాద్ గారు" సినిమా బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ విషయాన్ని గుర్తుచేస్తూ చిత్ర బృందం మేకింగ్ వీడియోను గురువారం విడుదల చేసింది. చాలా సరదాగా సినిమా షూటింగ్ జరిగినట్టు వీడియో చూస్తే అర్థమవుతోంది. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేయనున్న సంగతి తెలిసిందే. నయనతార, కేథరిన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2026 జనవరి 12న మూవీ రిలీజ్ కానుంది.

## ఓటీటీకి 'రాజు వెడ్స్ రాంబయి'

రీసెంట్‌గా విడుదలై సూపర్ హిట్ అనిపించుకున్న తెలుగు చిత్రాల్లో –రాజు వెడ్స్ రాంబాయి ఒకటి. నిజమైన సంఘటన ఆధారంగా దర్శకుడు సాయిలు కంపటి తెరకెక్కించిన సినిమా భారీ విజయం సొంతం చేసుకుంది. అయితే ఫైనల్‌గా సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్‌కి వచ్చేసింది. ఈ సినిమా హక్కులు ఈటీవీ విన్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అందులో నేటినుంచి ఈ సినిమా అందుబాటులోకి వచ్చేసింది. సో అప్పుడు ఎవరైనా మిస్ అయ్యి ఉంటే ఈ సినిమాని ఇప్పుడు చూడొచ్చు. ఇక ఈ సినిమాకి సురేష్ బొబ్బిలి ఒక బ్లాక్ బస్టర్ సంగీతం అందించగా స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ అన్నయ్య చైతు జొన్నలగడ్డ విలన్ రోల్‌లో నటించారు. ఇక ఈ సినిమాకి వేణు ఉడుగుల, రాహుల్ మోపిదేవిలు నిర్మాణం వహించారు.


# అవతార్‌పై సుకుమార్ రివ్యూ



సినీ దర్శకుల్లో జేమ్స్ కామెరూన్‌ను 'అవతార్'తో పోల్చాడు దర్శకుడు సుకుమార్. ఈ సినిమాతో యావత్ సినీ ప్రపంచాన్ని దర్శకుడు జేమ్స్ కామెరూన్ సంభ్రమాశ్చర్యాలకు గురిచేశారు. ఇప్పుడు దీని మూడో భాగం ప్రేక్షకులను మైమరపించేందుకు సిద్ధమైంది. డిసెంబర్ 19న 'అవతార్: ఫైర్ అండ్ యాష్' విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా కొంతమంది సినీ ప్రముఖులకు 'అవతార్ 3'ని చూపించారు. వారిలోవున్న సుకుమార్.. సినిమా చూసి మరో ప్రపంచానికి వెళ్లినట్లు తెలిపారు. "ఈ స్టోరీని ఇలా చెప్పడం కష్టమైన విషయం. కుటుంబమంతా కలిసి చూసే చిత్రమిది. 3.17 గంటలు నాకు క్షణాల్లా అయిపోయాయి. పండోర ప్రపంచానికి వెళ్లిపోయాను. నా చుట్టూ ఎవరు ఉన్నారు అనేది కూడా తెలియలేదు. కచ్చితంగా ఇది బ్లాక్‌బస్టర్ అవుతుంది. తెలుగు సినిమాల్లో ఉన్నన్ని ఎమోషన్స్ ఉన్నాయి. ఆ విజువల్స్, పాత్రలు నా మైండ్‌నుంచి వెళ్లలేదు. కొన్ని సన్నివేశాల్లో భావోద్వేగంతో కళ్లలో నీళ్లు వచ్చాయి. సినిమా అంటే ఇదీ అనిపించింది. జేమ్స్ కామెరూన్ సినిమాలను మనం థియేటర్‌లో చూస్తేనే ఎంజాయ్ చేయగలం" అని సుకుమార్ అన్నారు. ఇంత గొప్ప చిత్రాన్ని అందించినందుకు జేమ్స్ కామెరూన్‌కు సుకుమార్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రపంచ చిత్ర పరిశ్రమలో 'అవతార్' ఓ సంచలనం. పండోర అనే కల్పిత గ్రహాన్ని సృష్టించి అందులోని ప్రకృతి అందాలను కళ్లు చెదిరే విజువల్ ఎఫెక్ట్స్ అందరినీ కట్టిపడేశారు దర్శకుడు. ఆ తర్వాత 'అవతార్: ది వే ఆఫ్ వాటర్'తో మంచి ట్రీట్ ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 160 భాషల్లో విడుదలైన ఆ సీక్వెల్ బాక్సాఫీసు కలెక్షన్లను కొల్లగొట్టింది. ఆ ఫ్రాంచైజీలో మూడో భాగాన్ని పంచభూతాల్లో ఒకటైన అగ్నికి సంబంధించిన కాన్సెప్ట్‌తో రూపొందించారు.

# పేరెంట్స్ ఇచ్చిన ట్యాగ్ చాలు



'డాక్టర్ని కాదు డెకాయిట్'ని అంటూ అలరించేందుకు సిద్ధమవుతున్నారు నటుడు అడివి శేష్. ఆయన ప్రధాన పాత్రలో షానీల్ డియో దర్శకత్వంలో రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్'. వచ్చే ఏడాది మార్చి 19న విడుదల కానున్న సినిమాకు టీజర్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. అడివి శేష్ మాట్లాడుతూ.. తనకు ఇష్టమైన హీరోయిన్ మృణాల్ ఠాకూర్ అని.. 'డెకాయిట్'కు ఆమె ప్రత్యేక ఆకర్షణ అన్నారు. టీజర్‌లో నాగార్జున పాట పెట్టాలనేది నిర్మాత సుప్రియ ఐడియాగా వివరించారు.

సినిమాలు చేయడానికి ఎందుకు ఇంత గ్యాప్ తీసుకుంటున్నారన్న ప్రశ్నకు –చిన్న టీజర్‌కే ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాను. అలాంటిది సినిమాకైతే..? అందుకే గ్యాప్ వచ్చినా.. ప్రేక్షకులకు మంచి సినిమా అందించే ప్రయత్నం చేస్తానన్నారు. 'గూఢచారి 2' గురించి మాట్లాడుతూ.. 'డెకాయిట్ వచ్చే ఏడాది ఉగాదికి వస్తుంది కనుక.. 'గూఢచారి–2' ఆపై వచ్చే ఏడాదిలోనే మరో పండగకు విడుదల కావొచ్చు అన్నారు. వరుసగా సినిమాలు చేస్తున్నా పేరు ముందు ట్యాగ్ ఎందుకు పెట్టుకోవడం లేదన్న ప్రశ్నకు.. –చిన్నప్పుడే అమ్మానాన్నా ఇచ్చిన ట్యాగ్ 'అడివి శేష్'. ఇది చాలు, కొత్త ట్యాగులు నాకు సరిపడవన్నారు. మార్చిలో పెద్ద సినిమాలతోపాటు 'డెకాయిట్' రావడం సేఫేనా? అంటే.. గతంలోనూ నా సినిమాల సమయంలో మరికొన్ని విడుదలయ్యాయి. అగ్ర హీరోల సినిమాల మధ్యలోనే 'మేజర్' విడుదలై సూపర్ హిట్‌గా నిలిచిందన్నారు. తెలుగు, హిందీ సినిమాలు చేయడం సంతోషంగా ఉందంటూనే.. కొన్ని రోజులు హైదరాబాద్.. మరికొన్ని రోజులు ముంబయిలో అంటూ సమాధానమిచ్చారు అడవి శేష్.

# క్లైమాక్స్ సీన్‌కు కష్టపడ్డాం

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్, రష్మిక జోడీగా వచ్చి చిత్రం 'ఛావా'. భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమాలో క్లైమాక్స్ హైలైట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఆ సన్నివేశం గురించి విక్కీ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ఆ సన్నివేశాల షూటింగ్ ప్రారంభించినతర్వాత మూడో రోజు నేను గాయపడ్డాను. దీంతో నెలన్నర విరామం తీసుకోవాల్సి వచ్చింది. ఆ సీన్ కోసం వేసిన సెట్‌ను కూడా తీసేశాం. 2 నెలల తర్వాత మళ్లీ సెట్ వేశాం. 12రోజులపాటు దాన్ని రూపొందించాం. అలాంటి సన్నివేశాలు తెరకెక్కించడం అనుకున్నంతసులభం కాదు. ప్రతిఒక్కరూ వందశాతం కష్టపడ్డారు. శంభాజీ మహరాజ్ గురించి ప్రపంచానికి చెప్పాలని అంత శ్రమపడి దాన్ని రూపొందించాం" అన్నారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో పాల్గొన్న రుక్మిణి వసంత్ తాను ఇటీవల నటించిన 'కాంతార చాప్టర్ 1' గురించి మాట్లాడారు. కెరీర్ ప్రారంభంలోనే అంత గొప్ప పాత్ర పోషించే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. "కాంతారలో నా పాత్ర ప్రమాదకరమైన ప్రయోగం. నన్ను విలన్‌గా అంగీకరించారు కాబట్టి సరిపోయింది. లేదంటే ఎంతోమంది ట్రోల్ చేసేవారు. అవి నా కెరీర్‌పై ప్రభావం చూపేవి. నేను అందులో విలన్‌గా కనిపిస్తానని ఎవరూ ఊహించలేదు. ఆ సినిమా విడుదలై ఆదరణ దక్కేవరకూ ఎంతో భయపడ్డాను" అన్నారు.





## నిధిమీద పడిన జనం.. వీడియో వైరల్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రమే 'ది రాజా సాబ్'.దర్శకుడు మారుతీ తెరకెక్కిస్తున్న సినిమాలో మొత్తం ముగ్గురు హీరోయిన్లున్నారు. మరి వీరిలో యంగ్ అండ్ గ్లామ రస్ బ్యూటీ నిధి అగర్వాల్ కూడా ఒకరు. అయితే నిధి అగర్వాల్‌కి సంబంధించి ఓ షాకింగ్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నిన్న రాజా సాబ్ రెండో సాంగ్‌ని లాంచ్ చేసిన సంగతి తెలి సిందే. అయితే ఈ ఈవెంట్‌లో నిధి అగర్వాల్‌కి దారుణమైన అనుభవం ఎదురైంది. ఆమెని ముందుకు వెళ్ల నివ్వకుండా ఊపిరి ఆడని పరిస్థితిని అక్కడ జనం కలిగించారు. మీద మీదకి పడిపోతూ ఆమెకి అసౌకర్య వాతావరణం క్రియేట్ చేయడంతో ఈ షాకింగ్ విజువల్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారా యి. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్నారు.